# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 12 Issue 3 మార్చి 2022



**ఆయననుబట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా,
ఆయన చిత్తానుసారముగా మన మేది అడిగినను
ఆయన మన మనవి ఆలకించుననునదియే.**

(1 యోహాను 5:14)



## భారభరిత ప్రార్థన

దేవునిచే ఇవ్వబడిన విలక్షణమైన ఆత్మవరం- ప్రార్థనా భారం. ఈ ఆత్మీయ చింత, క్రీస్తు జీవితంలో అంతర్గత భాగమై , దేవుని హృదయం నుండి పుట్టినది. పరిశుద్ధాత్మ దేవుడు ఎవరి మధ్యవర్తిత్వాన్నియైతే పరిశుద్ధాత్ముడు వినియోగించుకోవడానికి ఇష్టపడతారో అది వారికి అందచేయబడుతుంది. భారం అనేది ఆత్మచేత ఇవ్వబడినదై ఉండాలి అనేది ప్రభువు వద్ద నుండి వచ్చిన ఆజ్ఞ. దేవుడు ఏవిధంగా పని చేస్తారు, ఎలా రక్షిస్తారు, ఎలా ఆశీర్వదిస్తారు, ఎలా కాపాడుతారు, ఎలా స్పందిస్తారు. ఎలా ఉద్యమాన్ని పంపుతారో లేక ప్రార్థనలకు తప్పనిసరి సమాధానాలను ఎలా ఇస్తారో తెలియచేసే వేలాది ఉదాహరణలను మనం క్రైస్తవ జీవిత గాథలలోను, చరిత్రలలోనూ చూడగలం. ప్రార్థనా భార పిలుపుతో- ఎవరైతే విశ్వాసంతో ప్రార్థన చేస్తారో వారికి సమాధానాలు తప్పనిసరిగా ఇవ్వబడతాయి అని యేసు నిక్కచ్చిగా తెలియజేస్తున్నారు.

ప్రార్థన భారం బహు వ్యక్తిగతమైనది. ఆ పవిత్ర, రహస్య, విశ్వసనీయ కార్యాన్ని మనం ప్రభువు వద్ద నుండి పొందాము. మనం ఆ భారాన్ని క్రీస్తు పక్షంగా మోయాలి లేక ప్రభునితో భాగస్వాములుగా ఉంటూ, ఆ మధ్యవర్తిత్వాన్ని అత్యంత పారదర్శకంగా పాటించాలి. మనం పరిశుద్ధాత్మ దేవుని ప్రాధాన్యతకు చూపవలసిన సూచన ఇదే.

ఈ భారం మరీముఖ్యంగా దైవ పరిచర్యకు సంబంధించినదై ఉండాలి. ఈ భారం నుండే ఆత్మకార్యాలు మొదల వుతాయి. భారం లేకుండా పూర్తి చేయడానికి ప్రయత్నం చేసే పనులన్నీ అప్రభావికం అవుతాయి. మన భారాలన్నీ సుస్పష్టంగా వ్యక్తీకరించబడేవిగా ఉండాలని దేవుడు కోరుకుంటున్నారు. దేవుడు మనకు సరికొత్త భారాన్ని ఇవ్వడానికి వీలుగా, మన మాటలు - చేతల ద్వారా మన ప్రస్తుత భారాన్ని తొలగించుకోవాలి.

దైవ సత్యం- క్రీస్తు ప్రేమను ప్రేరేపించే విధంగా, నశించు ఆత్మల పట్ల మనకు భారం ఉండాలి.

మన ఆత్మలను మనం మనస్ఫూర్తిగా తెరచినప్పుడే, దేవుని నుండి ప్రార్థనా భారాన్ని పొందగలం. మన హృదయాల్లో ఒక భారాన్ని ఉంచి, దాని గురించి ప్రార్థిస్తూ ఉండాలనే భారాన్ని దేవుడు ఇచ్చినప్పుడు, ఆయన సమాధానం ఇవ్వాలని ఉద్దేశిస్తున్నారని అనుకోవచ్చు" అని ఓస్వాల్డ్ శాండర్స్ గారు అన్నారు. కాబట్టి ప్రార్థనా భారాన్ని కలిగి ఉండటం అంటే, ఆ భారానికి వెనువెంటనే స్పందించి, దేవుడు ఆ భారాన్ని మన హృదయంలో నుండి తీసివేసే వరకు కేంద్రీకరించి ప్రార్థనలో నిలిచి ఉండాలన్నమాట. భారాన్ని పొందిన తర్వాత, ఆ భారాన్ని ప్రార్థన ద్వారా మాత్రమే దించుకోవడాన్ని నేర్చుకోవాలి. ఆత్మను అణచివేసి- ప్రార్థన ద్వారా భారాన్ని దించుకోలేనప్పుడు మనం ఆ భారాన్ని కోల్పోతాము. ఎప్పుడైతే దేవుడు అధిక భారాన్ని మనపై ఉంచుతారో అప్పుడు మనం ఒకస్థాయి తీవ్రతను, అత్యావశ్యకతను అనుభవిస్తాము. అవసరతకు ఎంతగా పూర్తిగా తాదాత్మ్యం చెందుతామో, అంతగా దానిని అనుభవిస్తాము. భారవంతమైన ప్రార్థన మనలను అతిలోతుగా కదిలిస్తుంది. హృదయపూర్వక, భావప్రకాశ కన్నీళ్లతో కదిలి పోతాము (కీర్తన 42:3). అవి దేవుని ఎదుట అతిశక్తివంతమైన విన్నపాలుగా నిలుస్తాయి (56:8). "విరిగిన హృదయము గల వారికి యెహోవా ఆసన్నుడు నలిగిన మనస్సు గలవారిని ఆయన రక్షించును" (కీర్తన 34:18).

భారంలేని ప్రార్థన, బుల్లెట్ లేని తుపాకీ వంటిది. అయితే, ఎప్పుడైతే మన ప్రార్థనలో భారం ఉంటుందో, అప్పుడు అది హృదయములో నుండి ఎగిసిపడి, దేవుని దృష్టికి తప్పక చేరుతుంది. నేటి దినాన, దేవునికి భూలోకాన ఉన్న తన ప్రజల సహకారం అవసరత ఉండగా- మనము కూడా ప్రార్థనా భారంతో, ఆయనకు సహకరిద్దాం. ఆయన చిత్తాన్ని నెరవేర్చడం కొరకు ఏదో ఒక మార్గం దొరుకును గాక!

**-జె.జె.హారిస్,** సమాచార విభాగం

మీకు ఒకనిమీద విరోధమేమైనను కలిగియున్నయెడల. మీరు నిలువబడి ప్రార్థన చేయునప్పుడెల్లను వాని క్షమించుడి, అప్పుడు పరలోకమందున్న మీ తండ్రియు మీ పాపములు క్షమించును, మార్కు 11:25,

ప్రార్థన  ఒక దైవజనుడిని తయారుచేసి. అతనిలో క్రీస్తు హృదయాన్ని. నమ్రతను. స్వీయ – సమర్పణను. సేవను. దయను. ప్రార్థనను పెడుతుంది, ప్రార్థన మనల్ని మరింతగా దేవునివలె తయారుచేస్తుంది, మనం నిజంగా ప్రార్థన చేస్తే అటువంటి ప్రార్థన చేద్దాం. లేకుంటే ప్రార్థనను వదిలివేద్దాం", ఇ.ఎం, బౌండ్స్

ప్రార్థనతో. దేవని ద్వారా మాత్రమే మనుష్యులను కదిలించడం సాధ్యపడుతుంది,  హడ్సన్ టేలర్

అటువలె ఆత్మయు మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు, ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు గాని. ఉచ్చరింప శక్యముకాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనముచేయుచున్నాడు, రోమా 8:26

స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.
మిత్రుల మిషనరీ సమాచారం ఎఫ్.ఎమ్.పి.బి. అధికారిక మాసపత్రిక.
దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది.
ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది.
ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

**For remarks, recommendations and requests**
**feedbackfmpb@fmpb.org**

ప్రచురణ – సంపాదకుడు
ఎస్. సుదర్శన్ థామస్ జయరాజ్

# FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404  Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb



# ప్రధాన కార్యదర్శి కలం నుండి...

ఉన్నత లక్ష్యాలను ఛేధిస్తున్న ప్రియ సహ భాగస్వాములకు ,

ఈ ఆర్థిక సంవత్సరాన్ని ముగిస్తూ, మరో ఆర్థిక సంవత్సరంలో సరికొత్త లక్ష్యాలు, ప్రణాళికలు, ఆకాంక్షలతో ముందుకు వెళ్ళబోతున్న తరుణంలో, ఈ సంపాదకీయం ద్వారా మిమ్మల్ని కలుస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఎఫ్ఎంపిబి పట్ల గత సంవత్సరంలో దేవుడు చూపిన కృపా, కరుణ, నడిపింపు, ఆశీర్వాదాలను బట్టి ఒకసారి వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు మన హృదయాలు కృతజ్ఞతతో నిండిపోతాయి. ఆయన సన్నిధిలో మన హృదయాలను అర్పించుకోవడం కంటే-ఆయన చూపిన ప్రేమ, విశ్వసనీయతలకు బదులుగా మనం ఏమివ్వగలం? ఎఫ్ఎంపిబి పరిచర్య పట్ల నిరంతర ప్రార్థనా సహాయ సహకారాలు అందించిన సిబ్బందికి, గౌరవ కార్యనిర్వహణాధికారులకు, ప్రార్థనా బృంద నాయకులకు, సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం నా బాధ్యత. కష్ట – నష్ట, సంతోష – ఆనందాలతో ఎడతెగని ప్రార్థనల ద్వారా మీరు మాకు తోడుగా ఉన్నారు.

"నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థముకాదని యెరిగి, స్థిరులును, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి" (1 కొరింథీ 15:58)

## సంతోష దాతృత్వం

మన ప్రాంతీయ గౌరవ కార్యదర్శులలో ఒకరు, 2022 జనవరి 25న మన సహకారులలో ఒకరి గృహానికి నన్ను ఆహ్వానించారు. ఆ ఇంటి సహోదరి దైవ పరిచర్య నిమిత్తం నాకు 9 సవర్ల బంగారు ఆభరణాలను అందజేయటం నాకు ఎంతో ఆశ్చర్యానికి గురిచేసింది. ఆ సందర్భంలో, రెండు విషయాలు నా హృదయాన్ని కదిలించాయి. మొదటిది- ఆ సహోదరి మన ప్రార్థనా బృందా నాయకురాలి కుమార్తె అవ్వడం. అంటే, ఎఫ్-ఎంపిబితో సంబంధం మరో తరానికీ కొనసాగుతూ ఉంది. రెండవది- కరోన వలన కొన్ని ముఖ్యావసర వస్తువుల ధరలు కిందికి వస్తున్నాయి. అందుకే దేవుని కొరకు ఈ పని చేయగలుగుతున్నాను అన్న ఆ సహోదరి పలికిన పలుకులు. సంతోషంగా దానం చేసే వారిని బట్టి ప్రభువు ఆనందిస్తారు.

## సదస్సులు:

జనవరి 21, 22 తేదిలలో- మేనేజ్‌మెంట్ కమిటీ వారి సదస్సును నిర్వహించాము. పరిచర్య అభివృద్ధికై అనేక నిర్ణయాలు తీసుకోవడంలో దేవుడు ముందుండి నడిపించి సహాయం చేశారు.

తమిళనాడు మరియు పాండీ కార్యనిర్వాహణాధికారి, ఉత్తర చెన్నై ప్రాంతీయ కార్యనిర్వాహణాధికారలతో కలిసి ఉత్తర చెన్నై నాయకుల సమస్యల గురించి తెలుసుకుని, వారికై ప్రార్థించడానికి జనవరి 29న వారిని దర్శించడం జరిగింది. ఫిబ్రవరి 5న ఫైనాన్స్ మేనేజ్మెంట్ కమిటీ కూడికను నిర్వహించాము.

## హుబ్లీ కార్యక్రమం

సంఘ ఆధారిత శిక్షణా కేంద్రం కొరకు ప్రార్థించి, దానిని ప్రారంభించడానికై నేను, కొలతూరు, చెన్నై మొబిలైజేషన్ బృంద సభ్యులతో కలిసి కర్ణాటకలోని హుబ్లీ రీజియన్ నందలి లక్ష్మేశ్వర్‌కు వెళ్లడం జరిగింది. మంచి ఉత్సాహం, దర్శనంతో – ఈ కూడిక

నిర్వహించిన కొలత్తూరు బృందానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## 2022 జాతీయ ప్రణాళికా సదస్సు

'2022 ప్రణాళికా సదస్సును దేవుడు, మా అంచనాలకు మించి ఎంతగానో ఆశీర్వదించారు. కోవిడ్ కారణంగా ఈ కార్యక్రమ నిర్వహణ గందరగోళంలో పడింది. ఈ సదస్సు నిర్వహించిన, 2022 ఫిబ్రవరి 12 ,13 తేదీలకు కేవలం పది రోజుల ముందే ఈ సదస్సును భౌతికంగా నిర్వహించాలనే నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న 189 మంది మిషనరీలు, ప్రార్థనా బృంద నాయకులు ఎఫ్ఎంపిబి భవిష్యత్ పరిచర్యకు సంబంధించిన అనేక విషయాలను చర్చించి, ఎన్నో ఉపయోగకరమైన సూచనలు చేశారు. ఈ సదస్సులో పాల్గొన్న సహభాగస్తులలో, ఈశాన్య భారత దేశానికి చెందినవారు సైతం ఉన్నారు. నివేదిక సమర్పణ, ఉత్తర ప్రత్యుత్తరాల కార్యక్రమాలన్నిటిలో కూర్చుని -దైవ సహాయంతో రానున్న ఆర్థిక సంవత్సరం, ఆ తరువాత సంవత్సరాలలో శ్రద్ధతో, ప్రభావవంతంగా అమలుపరచవలసిన అంశాలపై దృష్టిని ఉంచడంలో దేవుడు ఎంతో సహాయం చేశారు.

## మొబిలైజేషన్‌లో-దృష్టించి, చర్య తీసుకోవాల్సిన అంశాలు

1. ఎఫ్ఎంపిబి సహకారుల సహాయంతో భారత దేశంలోని ప్రతి క్రైస్తవునికి ఎఫ్ఎంపిబి దర్శనం' గురించి తెలియజేయడం. మన ప్రార్థనా బృందం లేక సహకారాలు లేని సంఘాలను గుర్తించి, అక్కడ ప్రార్థనా బృందాన్ని ఏర్పాటు ఏర్పాటు చేయడము కొరకు, ఆ సంఘ నాయకులను ప్రార్థనాపూర్వకంగా కలవడం.

2. ప్రస్తుత ప్రార్థనా బృంద నాయకులు- ప్రస్తుతమున్న అవసరాలకు తగ్గట్లుగా యువనస్థలను గుర్తించి, వారికి శిక్షణ ఇచ్చి, పరిచర్యలోనికి వారిని తీసుకుని, నూతన నాయకత్వాన్ని తయారు చేయాలి.

3. మన సహకారులందరినీ వాక్యంతో బలపరచాలి.

## ఫీల్డులో దృష్టి ఉంచి చర్య తీసుకోవాల్సిన అంశాలు:

1. సువార్త పరిచర్య మరింత వేగవంతంగా అభివృద్ధి చెందడానికి వీలుగా, ఫీల్డు పరిచర్య అంతా వీలైనంత త్వరగా స్వయంప్రతిపత్తి సాధించాలి.

2. బైబిల్ స్టడీ బృందాల ద్వారా ఫీల్డ్‌లోని విశ్వాసులందరు దైవ వాక్యంలో వేళ్ళూనుకునేలా చేయాలి.

కేంద్ర కార్యాలయంలో- దృష్టించవల్సిన అంశాలు

ప్రణాళీకరించిన విధంగా - ప్రతి విభాగం వారు ప్రత్యేకమైన పనుల విధివిధానాలను, స్వల్పకాల - దీర్ఘకాల లక్ష్యాల పద్ధతులలో నిర్దేశించుకుని పని చేయాలి.

ఆయా మిషనరీలు, ప్రార్థనా బృంద నాయకులు -పైన ఉదహరించిన అంశాల పట్ల దృష్టిని కేంద్రీకరించి, శ్రద్ధ వహిస్తూ విశ్వసనీయ పరిచర్య చేయగలగుటకై మీ ప్రార్థనలను ఆశిస్తున్నాను.

## నిర్వహించనున్న కార్యక్రమాలు:

''జాతీయ నాయకుల నవూలోచన''ను ముంబైలో నిర్వహించబోతున్నాము. తిరుచ్చి మరియు తంజావూరు డయోసిస్‌కు చెందిన బిషప్ గారు, తన సభ్యులందరితో కలిసి- జార్ఖండ్‌లోని మాల్టో, సంతాల్ ప్రజాసమూహ విశ్వాసులను కలసి, అక్కడి మరికొన్ని ప్రార్థనా కూడికలలో పాల్గొనాలని ఆశిస్తున్నారు. మార్చి 4-6 తేదిదిలలో 'కేంద్ర కార్యాలయాల సిబ్బంది రిట్రీట్'ను కన్యాకుమారిలో నిర్వహించబోతున్నాము. ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటున్న సహాభాగస్తులందరికీ, ఆ కూడికలు ఆశీర్వాదకరంగ అవ్వాలని ప్రార్థించండి.

క్రీస్తు పరిచర్యలో మీ సహ ప్రయాణికుడు..



రెవ. జాన్ బెర్లిన్. ఎస్

# శిఖర సమాన పౌలు ప్రార్థన



ప్రార్థన, విశ్వాసికి ఊపిరి. కొత్త నిబంధనలో, ప్రార్థనకు యేసే మాదిరి (మత్తయి 6:9-13), ఆయన చేసిన యాజక సమాన ప్రార్థనలను (యోహాను 17), పలురకాల ప్రార్థనలకు ఉదాహరణలుగా చెప్పవచ్చు. కొత్త నిబంధనలో, యే-సుక్రీస్తు తరువాత అంతటి పాత్రను కలిగిన వ్యక్తి అపోస్తులుడైన పౌలు. ఆయన రాసిన పత్రికలలోని బల మైన బోధనలు, అతని ప్రార్థనా జీవితాన్ని తెలియజేస్తాయి. తన పత్రికలలో పౌలు, అనేక ప్రార్థనలను నమోదు చేశారు. ఆయన ప్రార్థనల లక్ష్యం, సుసంపూర్ణ విశ్వాసులను తయారు చేయడమే! (2 కొరింథీ 13:9; ఫిలి 1: 11; 1 థెస్స 3:9 -13; 1 తిమోతి 2:11). ఇక్కడ మనం, కొలస్సీ పత్రికలోని ఒక ప్రార్థనను ఉదాహరణగా చూద్దాం. ఈ పత్రిక ప్రత్యేకత ఏమిటంటే, ఇది ఒక ప్రార్థనా పత్రిక. ఈ పత్రికలోని మొదటి రెండు అధ్యాయాలు సిద్ధాంతాలను తెలియజేస్తూ ఉండగా, మిగిలిన రెండు అధ్యాయాలు విశ్వాసి జీవించవలసిన ఆచరణీయ జీవితం గురించి మాట్లాడుతాయి.

## ఈ పత్రిక నేపథ్య చరిత్ర:

అపోస్తులుడైన పౌలు, క్రీ.శ 60-62 ల మధ్య రోములో ఖైదీగా ఉన్నప్పుడు, కొలస్సీయులకు పత్రికలను వ్రాశారు (అ.కా.28:16-31). ఆసియా మైనర్‌లోని కొలస్సీ పట్టణం, ఎఫెసీ- లవొదికయలకు అతి దగ్గరగా ఉన్న అభివృద్ధి చెందిన పట్టణం. భౌగోళికంగా అది ప్రస్తుతం టర్కీలో ఉన్నప్పటికీ , అది ఇప్పుడు అస్తిత్వంలో లేదు. వ్యాపారం, అద్దకం వస్త్రాల ఉత్పత్తి వంటి వాటికి ఆ పట్టణం ప్రసిద్ధి చెందింది. అపోస్తులుడైన పౌలు ఆ పట్టణాన్ని ఎప్పుడూ దర్శించలేదు. కాబట్టి, ఆయన అక్కడ సంఘాన్ని స్థాపించే అవకాశం లేదు. చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం పరిశుద్ధ పౌలు శిష్యుడైన ఎపఫ్రా ద్వారా అక్కడ సంఘం స్థాపించబడింది (కొలస్సీ 1:7).

## ఈ ప్రార్థనా పత్రిక రాయడానికి గల కారణాలు:

రోమ్‌లో ఖైదీగా ఉన్న పౌలు వద్దకు సంఘ సంబంధిత వార్తను తీసుకువచ్చిన ఎపఫ్రా, సంఘ అభివృద్ధి కొరకు కొన్ని సలహాలను అడగడం జరిగింది. సంఘంలో కొన్ని ప్రోత్సాహకరమైన పరిస్థితులు ఉన్నాయి-

1. పరిశుద్ధుల పట్ల ప్రేమ(కొలస్సీ1:4)
2. ఫలాల ఫలియింపు (కొలస్సీ 1:6)
3. మంచి విశ్వాసం (కొలస్సీ 2:5)

అయితే కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి- (కొలస్సీ3:5-7)

1. యూదులు - గ్రీకులు మధ్య అపార్థాలు
2. అపరిశుద్ధ జీవనం
3. తప్పుడు బోధనలు (నాస్తికత)

ఆ పరిస్థితులు, ప్రస్తుత పరిస్థితులను దాదాపుగా ప్రతిబింబిస్తూ ఉన్నాయి. ఆ ఇబ్బందులు, మొగ్గగా ఉన్నప్పుడే వాటిని చిదిమి వేయాలన్నదే రచయిత ఉద్దేశం. "చెడ్డ చెట్టును మొలకెత్తినప్పుడే త్రుంచి వేయాలి". అందుకని పౌలు, ఆ సంఘాన్ని చూడకుండానే.. లోతైన ప్రేమతో, కొలస్సీ సంఘం పట్ల చింతతో ఈ ప్రార్థనా పత్రికను వ్రాశారు.

## పరిశుద్ధ పౌలు ప్రార్థన:

**1."జ్ఞానవివేకార్థాలతో నింపబడుట" (వ.9)**

జ్ఞానం అంటే ఏమిటి?

గ్రీకు పదం- ఎపిగ్నోసిస్, తెలుగు పదం- జ్ఞానం, హిందీ పదం- జ్ఞానం. అంటే, విషయం /సత్యం అంతటినీ తెలుసుకోవడం.

వివేకం అంటే ఏమిటి?

గ్రీకు పదం - సోఫియ, తెలుగు పదం -వివేకం, హిందీ పదం- వివేక్

అంటే ఒక విషయం సత్యమో- అసత్యమో బేరీజు వేసుకునే సాధారణ జ్ఞానం.

అర్థం చేసుకోవడం అంటే ఏమిటి?

గ్రీకు పదం- సునేసిస్, తెలుగు పదం - గ్రహించు బుద్ధి హిందీ పదం - బుద్ధి. అంటే, జీవితంలో ఎదురయ్యే ఏవిధమైన పరిస్థితినైనా వివిధ సూత్రాలకు అనుగుణంగా అన్వయించుకునే సామర్థ్యం.

బుద్ధి వివేక జ్ఞానాల తో నింపబడాలని, ఎందుకు పౌలు ప్రార్థించవలసి వచ్చింది?

ఎందుకంటే కొలస్సీ అంతా-నాస్టిసిజమ్, ఏస్టిసిజమ్ బోధనలతో నిండిపోయింది.

నాస్టిసిజమ్ అంటే ఏమిటి?

- ఆత్మ పవిత్రమైనది, శరీరం దుష్టసహితమైనది.
- శూన్యంలో నుండి విశ్వం సృష్టించబడలేదు, దానిని దేవుడు సృష్టించలేదు.
- దేవుని చేరుకోవడానికి అవసరమైన ప్రత్యేక జ్ఞానం, అత్యున్నతమైన తెలివితేటలు, జీవనాన్ని తాము కలిగి ఉన్నామని వారు విశ్వసించేవారు.

ఏస్టిసిజమ్ అంటే ఏమిటి?

- భౌతిక కోరికల నుండి తమని తాము నిర్బంధించు కోవడం- సన్యాసి జీవితం.
- ఆహార పానీయాల గురించిన నియమాలు- కొన్ని ఆహారాలు నిషేధించబడినవి (కొలస్సీ2:16)
- ముట్ట వద్దు, రుచి చూడ వద్దు, పట్టుకొన వద్దు (కొలస్సీ2:21).
- వేడుకలు, పండుగలు, ప్రత్యేక దినాలు, సబ్బాతు వంటి వాటి ఆచరణ (కొలస్సీ 2:16)

పైన చెప్పబడిన సిద్ధాంతాలు, ఆచారాలు, బోధనలు గురించి కొలస్సీ సంఘం గందరగోళానికిలోనై, వీటన్నిటి కంటే క్రీస్తు ఏవిధంగా ఉన్నతుడో అనే విషయంలో అయోమయానికి గురై ఉన్నది.

వీటన్నిటికీ వివరణ ఇస్తూ, పౌలు కింద వచనాలను తెలియజేశాడు.

- యేసు, అదృశ్య దేవుని ప్రతిరూపమై ఉన్నాడు (కొలస్సీ 1:15)
- సమస్తము - ఆయన ద్వారా, ఆయన కొరకే సృష్టించబడి ఉన్నది (కొలస్సీ 1:16).
- సర్వసంపూర్ణతా ఆయన యందే నివసించుచున్నది (కొలస్సీ 1:19)
- బుద్ధి జ్ఞాన సర్వసంపదలు ఆయనయందే గుప్తములై యున్నవి (కొలస్సీ 2:3)

ఎప్పుడైతే మనం పై వచనం చదువుతామో అప్పుడు మనం క్రీస్తు ఆధిపత్యం గురించి తెలుసుకోవచ్చు. కొలస్సయులకు క్రీస్తు సర్వశక్తిమంతత్వమనే లక్షణాన్ని బట్టి అనేక అనుమానాలు ఉండేవి. ఎందుకంటే -దురాత్మలను ఓడించటానికి, యేసుక్రీస్తు కంటే శక్తివంతమైన మరొక శక్తి అవసరం ఉన్నది అనే తప్పుడు బోధన ప్రచారంలో ఉండేవి. కాబట్టి పరిశుద్ధ పౌలు యేసుక్రీస్తు సమస్త దురాత్మల కంటే శక్తి కలవాడు అని ఈ క్రింది వచనాల ద్వారా వివరించారు (కొలస్సీ1:16; 2:10; 2:15). ప్రతి క్రైస్తవునికీ ఈ విషయాల గురించిన- అర్థ, జ్ఞాన, వివేకాలు కలిగి ఉండాలని పరిశుద్ధ పౌలు ప్రార్థిస్తున్నాడు. నేటి బోధకులలో అనేకులు సైతం, ఈ గొప్ప సత్యాలను విశ్వాసులు అనుభవపూర్వకంగా గుర్తించకుండా ఉండేలా, వాటిని కప్పి పెట్టడానికి ప్రయత్నిస్తూ ఉంటారు.

**2. అన్ని విధాలుగా ఆయనను సంతోష పెట్టాలి: ప్రతి పనిలోనూ ఫలించాలి (కొలస్సీ 1:10)**

మంచి నడవడిక, మంచి పనులే జ్ఞానానికి ఫలాలు. "సత్ప్రవర్తన లేని జ్ఞానం అర్థరహితం" అని మహాత్మా గాంధీ అన్నారు. మన ఆత్మీయ వెలిగింపు దేవునితో కలిసి నడవడానికి మనలను పాత్రులనుగా చేస్తుంది. బైబిల్ అంతటిలో ఉండే ధార్మిక విశ్వాస లక్ష్యం ఇదే (3 యోహాను, వ 11). దేవుని గురించిన జ్ఞానం కలిగి ఉండడం అంతఃక్రియ

(హోషేయ 6:6); చేసే ప్రతి పనిలోనూ ఫలితం అవ్వడం బహిర్ ప్రతిక్రియ (అ.కా. 5:16; 1 తిమోతి 6:18). క్రైస్తవులు -మంచి మాటల ద్వారా మాత్రమే కాక, మంచి పదాలు, మంచి క్రియల వలన కూడా గుర్తించబడాలి. మాటలు - క్రియలు, ఒకే నాణానికి చెందిన రెండు పార్శ్వాలు. ఆ నాణానికి చెందిన ఒక పార్శ్వం దెబ్బతిన్నా, ఆ నాణానికి విలువ ఉండదు. ప్రజలు మన పట్ల దుష్కార్యాలు చేసినా, మనం వారికి మంచే చేయాలని ప్రభువు ఆజ్ఞ ఇస్తున్నారు (మత్తయి 5:16,44; లూకా 6:33-35; రోమా 12:21)

**3. సహనంతో- శక్తి, దీర్ఘశాంతము, సంతోషం (కొలస్సీ 1:11).**

జీవితంలో మనం చేసే ప్రతివిధమైన పోరాటం నుండి విజయవంతం కావడానికి అవసరమైన సామర్థ్యాన్ని సహనం (గ్రీకు- హుపామోన్) మనకు ఇస్తుంది. మనం పొందే క్రూరత్వాన్ని, కటువుగా భరించకుండా ఉండటానికి అవసరమైన లక్షణాల్ని

**దీర్ఘశాంతము** (గ్రీకు - మక్రోతుమియ) మన హృదయాన్ని, మనస్సును సిద్ధ పరుస్తుంది.

**సంతోషం** (గ్రీకు - ఛర). సమస్తం చక్కగా కొనసాగుతూ ఉన్నప్పుడు సంతోషంగా ఉండటం ఎంతో తేలిక. అయితే క్రైస్తవుడడైనవాడు శ్రమలలో, ఇబ్బందుల్లో ఇతర పరిస్థితుల్లో సైతం సంతోషించగలగాలి, ఆ శక్తి పరిశుద్ధాత్మ నుండి వస్తుంది, అది ప్రార్థన ద్వారా వస్తుంది. ప్రార్థన, క్రియలు జత కలిసి వెళుతూ ఉంటాయి. వాస్తవాన్ని తప్పించుకోడానికి ప్రార్థించకూడదు కానీ దాన్ని ఎదుర్కోవాలి. అందుకు ఎంతో శక్తి కావాలి. కాబట్టి పరిశుద్ధుడైన పౌలు ఇటువంటి దైవ శక్తి ద్వారా కొలస్సీయులు బలపరచబడాలని ప్రార్థిస్తున్నారు. మన జీవితంలోని సమస్యలకు సమాధానం ఎదుర్కోవడమే మన ముందు ఉన్న అతి గొప్ప అగత్యం. ఆ సమస్యకు సమాధానం కనుక్కుంటే, సమస్య దానంతట అదే తీరిపోతుంది. మనకు ఉన్న జ్ఞానాన్ని, ఆ సమస్యలను తీర్చుకోవడం ద్వారా ఆచరణలోనికి పెట్టాలి. "సమస్యలను అధిగమించడానికి మనకు శక్తి కావాలి. ఆ శక్తి ప్రార్థన ద్వారా వస్తుంది". మన ప్రభువు ఆయన చిత్తాన్ని జరిపించాలని మాత్రమే మనకు తెలియటం లేదు కానీ, ఆయన చిత్తాన్ని చేయడానికి అవసరమైన బలాన్ని కూడా మనకు ఇస్తానని తెలియజేస్తున్నారు (ఫిలిప్పీ 4:13).

**4. "దైవ రాజ్య వారసత్వాన్ని పంచుకోవడం" (కొలస్సీ 1:12-14).**

దేవుడు మన కోసం దాచిన బహుమానం ఇది. క్రైస్తవుని వారసత్వం తనకై తాను గెలుచుకున్నది కాదు గానీ, అది దేవుని కృప చేత ఇవ్వబడింది. శుభాభినందనలతో మొదలైన ఈ పత్రిక, ప్రార్థనలోకి ప్రవేశించి, ధన్యవాదాలతో ముగుస్తుంది. ఈ వారసత్వం ఎలా ఉంటుందో మనం ఊహించుకోలేము. ఎందుకంటే దైవవాక్యం- "దేవుడు తన్ను ప్రేమించువారి కొరకు ఏవి సిద్ధపరచెనో, అవి కంటికి కనబడలేదు చెవికి వినబడలేదు మనుష్య హృదయమునకు గోచరము కాలేదు" (1 కొరింథీ 2:9) అని తెలియజేశారు. దైవ పాప క్షమాపణ, దేవుడు మనలను తన పిల్లలుగా దత్తత తీసుకోవడం అనే క్రియలు, మనలను దైవ రాజ్య వారసులు అవ్వడానికి పాత్రులను చేశాయి. పరిశుద్ధ పౌలు, ఎన్నడూ కొలస్సీ సంఘాన్ని దర్శించలేదు. ఆ సంఘంలో ఉన్న సమస్యలను కేవలం విన్నాడు. దానితోనే ఆయన ఆత్మలో కదిలించబడి, అక్కడి విశ్వాసులందరు దైవ రాజ్యాన్ని వారసత్వంగా పొందాలనే ఉద్దేశ్యంతో వారి ఆత్మీయ వృద్ధి కొరకు ప్రార్థించాడు. దీని ద్వారా ఆయనకు తాను స్థాపించిన సంఘాల గురించి మాత్రమే కాక, అన్ని సంఘాల గురించీ చింత కలదని తెలుసుకోవచ్చు. ఈ విధంగా మనం పరిశుద్ధ పౌలు ప్రార్థనను శిఖరాగ్ర ప్రార్థనగా భావించవచ్చు. మనమందరం అనుసరించడానికి యోగ్యమైన, ఆచరణీయ గొప్ప ప్రార్థన ఇది. మనం కేవలం మన సంఘం, సంస్థ గురించి మాత్రమే కాక -అనేకులు స్థాపించిన సంఘాల (క్రీస్తు వధువు) కొరకు కూడా ప్రార్థించాలి. క్రీస్తు శరీరమనే విశ్వవ్యాప్త సంఘం కొరకు, పరిశుద్ధ పౌలు చేసిన ప్రార్థన ద్వారా మనమందరం ప్రేరేపించబడ్డాం (ఎఫెసీ 6:18, 1 తిమోతి 2:1)

**- రెవ. ఎడ్విన్ సెల్వరాజ్**

ఎన్ఐఎమ్- డౌన్, ఝాన్సీ.

దేవుని స్తుతించండి

# జాతీయ ప్రణాళిక సదస్సు 2022











*Delegates from North Eastern States*

2022 జాతీయ ప్రణాళిక సదస్సును, ఫిబ్రవరి 12-13 వ తారీఖులలో చెన్నై లోని గురుకుల్ నందు నిర్వహించడం జరిగింది. యిర్మీయా 29:11 నేపథ్యమైన - "ఉన్నత లక్ష్యాల ఛేదన"ను ఈ సదస్సు నేపథ్యంగా తీసుకోవడం జరిగింది. ఈ సదస్సుకు దేశమంతటి నుండి- సంపూర్ణ కాల మిషనరీలు, గౌరవ సిబ్బంది, ప్రార్థనా బృంద సభ్యులు, ఇతర నాయకులు 189 మంది హాజరయ్యారు.

సదస్సుకు ముందు రోజైన 2022 ఫిబ్రవరి 11న, ఉదయం 7 గంటల - సాయంత్రం 7 గంటల వరకు, 12 గంటల ఉపవాస ప్రార్థనను నిర్వహించడం జరిగింది. జాతీయ ప్రణాళిక సదస్సు ఫలవంతం అవ్వడానికి, పరిచర్య - దేశ సంబంధిత వివిధ అవసరాల నిమిత్తం నిర్వహించిన ఆ ప్రార్థనకు వంద మందికి పైగా హాజరయ్యారు.ఈ ప్రార్థనలో  ఎఫ్ఎంపిబి మాజీ ప్రధాన కార్యదర్శిగారైన, రెవ. సుదర్శన్ థామస్ గారు వాక్యమందించారు. ఈ ప్రార్థనకు మిషన్ ఫీల్డ్‌లో ఎదుర్కొన్న కొవిడ్ మరియు ఇతర సవాళ్ళు ఇబ్బందుల గురించిన చిత్రాలతో కూడిన ప్రార్థన అంశాలను, ఆయా డివిజన్లు - జోన్ల కార్యనిర్వాహకులు తీసుకు వచ్చారు. కేంద్ర కార్యాలయం కార్యనిర్వాహకాధికారి, రెవ. ప్రభాకర్ సారథి గారు ముగింపు వాక్యోపదేశం చేశారు.

ప్రణాళికా సదస్సులో మొదటి రోజైన 2022 ఫిబ్రవరి 12ను, చెన్నైకు చెందిన సైదాపేట ఎఫ్ఎంపిబి నాయకుడైన శ్రీ ఇమ్మానుయేల్ గారు, తమ సంగీత బృంద స్తుతి, ఆరాధనతో సదస్సును ప్రారంభించారు. ఎఫ్ఎంపిబి ప్రెసిడెంట్ గారైన శ్రీ .సి. రెజినాల్డ్ గారు, స్వాగత సత్కార ముఖ్య అంశాలతో సదస్సును మొదలుపెట్టగా బెంగుళూరు ఎస్ఏఐఏసిఎస్‌కు చెందిన, కొత్త నిబంధనా ప్రొఫెసర్ రెవ. డాక్టర్. రోజీ థామస్ అబ్రహం గారు సదస్సు నేపథ్య వాక్యాన్ని ప్రబోధించి హాజరైన సభ్యులందరూ సదస్సు నేపథ్య వాక్యాన్ని అర్థం చేసుకోవడంలో సహకరించారు. 2022- 23 పరిచర్యా నేపథ్యమైన- 'ఉన్నత లక్ష్యాల ఛేదన' ను తమ తమ రోజువారీ పరిచర్యల సవాళ్ళ విషయంలో ఎలా అన్వయించుకోవచ్చో,

హాజరైన సభ్యులు అందరూ ఆ వాగ్దానాన్ని ఎలా సొంతం చేసుకోగలరో, ఎలా అన్వయించుకోవచ్చో - ఎఫ్ఎంపిబి ప్రధాన కార్యదర్శి రెవ. జాన్ బెర్లిన్ గారు విశదీకరించారు. ఆ తర్వాత వివిధ శాఖాధిపతులు తమ తమ నివేదికలను వివరణపూర్వకంగా ప్రవేశపెట్టడంతో, వివిధ అంశాలను బట్టి దేవుని స్తుతించడం జరిగింది. ఆ తర్వాత సదస్సులో పాల్గొన్న సభ్యులందరినీ, 10 బృందాలుగా విభజించి, వారందరికీ 9 వివిధ ప్రశ్నలు -ఒక ఉమ్మడి ప్రశ్న గల ప్రశ్నావళిని ఇచ్చి, మేధోమదన చర్చను ప్రారంభించడం జరిగింది.

సదస్సు రెండవ రోజైన 2022 ఫిబ్రవరి 13న , రెవ. డాక్టర్ రోజీ గారి ఆధ్వర్యంలో పరిశుద్ధ బల్లారాధన నిర్వహించడం జరిగింది. ఆ సందేశంలో ఆయన బల్లారాధనలో రొట్టె విరవడం, ద్రాక్షారసం తీసుకోవటం అనే 'యుకారిస్ట్' యొక్క ప్రాధాన్యత- ఉద్దేశాలు గూర్చి ఇచ్చిన సందేశం అనేకమంది సభ్యుల మనోనేత్రాలను తెరిచింది. ఆ తర్వాత, ఆ పది బృందాల నాయకులు తమ తమ చర్చల సారాంశాన్ని, పరిచర్యకు అవసరమైన సంబంధిత విషయాల ఆకాంక్షలను తెలియజేశారు. ఆ తరువాత ప్రధాన కార్యదర్శి గారైన రెవ. జాన్ బెర్లిన్ గారు ఈ సంవత్సరానికి సంబంధించిన నేపథ్య ప్రేరణా సందేశాన్ని అందించారు. ఆ సందేశం, సహభాగస్తులందరూ -ఈ సంవత్సర నేపథ్యాన్ని ఎంతో స్పష్టంగా అర్థం చేసుకోవడానికి, తమ తమ ఆలోచనా ధోరణులను ఈ సంవత్సర నేపథ్య వచనానికి అనుగుణంగా పదును పెట్టుకోవడానికి ఎంతో ఉపయోగపడింది. ఎఫ్ఎంపిబి మాజీ మిషనరీయైన శ్రీమతి. మేరీ అనంత శేఖర్ గారు, 'నిబద్ధతా ప్రార్థన'ను ముందుండి నడిపించారు. ఈ సదస్సులో పాల్గొన్న సభ్యులందరి హృదయ- ఆలోచనల అంతటిలో వ్యాపించిన ముగింపు దైవవాక్యాన్ని, ప్రెసిడెంట్ రెవ. సి రెజినాల్డ్ గారు అందించారు. శ్రీమతి సుగుణలత డానియల్ అనే గౌరవ ప్రార్థనా బృందం నాయకురాలి ప్రార్థన, జనరల్ సెక్రెటరీ గారి ఆశీర్వాదాలతో సదస్సు ముగించబడింది.

2022 జాతీయ ప్రణాళిక సదస్సు నిర్వహణ , విజయవంతమగుటలో తమ తమ ప్రార్థనలతో, వివిధ రకాల ుగా సహాయం చేసిన ప్రార్థనా బృంద నాయకులు, కేంద్ర కార్యాలయం నాయకులు, వాలంటీర్లను బట్టి దేవుని ఎంతగానో స్తుతిస్తున్నాము. దేవునికి స్తోత్రం.

– **రెవ. కె. ప్రభాకర సారథి,** ఎఫ్ఎంపిబి కార్యనిర్వహణాధికారి, కేంద్ర కార్యాలయం.


# PLENTIFUL HARVEST

## 50 years of FMPB history in nutshell




- A good hand book, highlighting the mile stones events of God's faithfulness in the History of Missions in India through FMPB in the 21st century.
- It's about the origin of FMPB, its founding leaders and members, Church growth in India and so on.
- It's a rare compilation consisting of 160 pages, to be proudly owned by all the mission minded Christians as a treasure.
- Glorify God and be blessed by reading this book about the mighty deeds of God in the History of Missions in India.
- Donation Rs. 30/- only [Only limited copies are available].

## రాలిపోయిన గోధుమ గింజ



# రెవ. వై. హిల్కియ

### వ్యక్తిగత సువార్తీకరణలో ఉత్సాహ నగధీరుడు

(20.02.1938 - 23.01.2022)

ఎఫ్ఎంపిబి ద్వారా ఉత్తర భారతదేశానికి పంపబడిన మొట్టమొదటి మిషనరీలలో రెవ. వై. హిల్కియ ఒకరు. ఆయన మనకు అను-సరణీయ గొప్ప వారసత్వాన్ని అందిస్తూ 2022 జనవరి 23న, పరలోక పిలుపు అందుకున్నారు. వారు కన్యాకుమారి జిల్లాలోని తికనంకోడె ప్రాంత పరుప్పు విలై గ్రామానికి చెందిన, క్రైస్తవ దంపతులైన శ్రీ. ఇనాక్ - శ్రీమతి తంగవడివు అనే క్రైస్తవ దంపతులకు 1938, ఫిబ్రవరి 20న జన్మించి ఎంతో భక్తి గల, సమర్పిత క్రైస్తవ జీవితాన్ని జీవించారు. కుటుంబ పరిస్థితుల కారణంగా ఉన్నత విద్యను అభ్యసించలేకపోయిన ఆయన హిందీ భాషలో ఆగ్రా విశ్వవిద్యాలయం నుండి మాస్టర్స్ డిగ్రీని పొందారు. దానితో ఆయన ట్యుటోరియల్ కళాశాల నందు హిందీ అధ్యాపకునిగా తర్వాత స్కాట్ క్రిస్టియన్ హైస్కూల్ నందు హిందీ పండిట్ గానూ వివిధ ఉపాధ్యాయ వృత్తులను అలంకరించారు.

చిన్ననాట ఆయనకు స్వతహాగానే సన్నని కీచు గొంతు ఉండేది. దాని వలన ఆయన కుటుంబంలో గాని స్కూల్‌లో గాని అంతా గుర్తింపు కలిగి ఉండేవారు కాదు. అయితే ఆయనకు ఉన్న సద్భావము, చదువులో కష్టపడేతత్వం మంచి వైఖరుల వలన సండే స్కూల్ టీచర్ ఆయనను ఎంతో ప్రోత్సహించేవారు. ఎఫ్ఎంపిబి పథనిర్దేశక నాయకుడైన శ్రీ పి. శామ్యూల్ గారు 1956లో ఆధ్యాత్మికంగా ఎంతగానో ప్రోత్సహించారు ఆ తర్వాత లేమన్స్ ఇవాంజిలికల్ ఫెలోషిప్ ద్వారా ఆయన మరింత ఆత్మీయ వృద్ధి పొందారు. ఆ తర్వాత అప్పటికే కన్యాకుమారి జిల్లాలోని కొల్లంకోడ్‌లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న శ్రీ. డైసీ గారిని, రెవ.హిల్కియ గారు 1966 మే 16న వివాహం చేసుకున్నారు. రెండు వేర్వేరు చోట్ల పని చేస్తున్నవారు, ఒకచోట కుటుంబం ఏర్పాటు కోసం ఎంతగానో దేవుని ప్రార్థించగా, దేవుడు వారి మనవిని విని ఆ కోరికను నెరవేర్చారు. కన్యాకుమారి జిల్లాలోని మార్తాకుళంలో ఉన్నప్పుడు దేవుడు ఆ దంపతులను 1967 జనవరి 19న ప్రేమ్‌సింగ్ అనే కుమారునితో ఆశీర్వదించారు.

సహో. హిల్కియా గారు తాను పనిచేస్తున్న చోట శ్రీ నవనీతర్ అనే డ్రాయింగ్ టీచర్ (ఎఫ్ఎంపిబి, సువార్త రథం పరిచర్యను నడిపించిన నా-యకులు). వారిరువురు ఒకేసారి, అదే పాఠశాలలో కలిసి ఉద్యోగంలో చేరి కలిసి పని చేసేవారు) కలవడం జరిగింది. శ్రీ నవనీతర్ గారు, శ్రీ హెల్త్ గారికి ఎఫ్ఎంపిబి పరిచర్యను పరిచయం చేశారు. దానితో వారిద్దరు పరిచర్య గురించి కలిసి ప్రార్థన చేస్తూ విద్యార్థుల మధ్య - సమాజంలో

కలిసి పరిచర్య చేస్తూ, అనేక మందిని క్రీస్తు చెంతకు నడిపించారు. సహోద్యోగులైన వారిరువురూ, రెవ. హారిస్ హిల్టన్ అనే ఎఫ్ఎంపిబి మొట్టమొదటి మిషనరీ పంపిన ప్రార్ధనాంశాలకై దేవుని వేడుకుంటూ, చుట్టుపక్కల ప్రాంతాలలో ఔట్రీచ్ పరిచర్యను చురుకుగా చేస్తూ ఉండేవారు. ట్యుటికొరిన్ జిల్లాలోని పానవల్లైలో నిర్వహించిన ఎఫ్ఎంపిబి గిడియోనైట్ కూడికకు హాజరైన హిల్కియ గారు, దక్షిణ పసిఫిక్ సముద్ర తీరంలోని న్యూ హెబ్రైడ్స్ ద్వీపమందు నరమాంసభక్షకుల మధ్య, స్కాట్లాండ్ మిషనరీ జాన్. జి. పాటన్ చేసిన సవాళ్లతో కూడిన పరిచర్య గురించి వినడం జరిగింది. ఆ సమయంలో శ్రీ పి. శామ్యూల్, శ్రీ ఎమిల్ జెబసింగ్ గార్ల సందేశం ద్వారా తనను సంపూర్ణకాల పరిచర్యకు పిలిచిన దైవ స్వరాన్ని హిల్కియా గారు వినడం జరిగింది. ఒకరితో ఒకరు సంప్రదించకుండానే శ్రీహరి గారు, డైసీ గారు తమనితాము ఉత్తర భారతదేశ మిషనరీ పరిచర్యకై తమనితాము సమర్పించుకున్నారు. 1971 జూన్ 20న జరిగిన సహో. హిల్కియ - శ్రీమతి డైసీగార్ల మిషనరీ అంకిత కార్యక్రమాన్ని మొట్టమొదటి మొబిలైజేషన్ సెక్రటరీయైన పాస్టర్. రెవ. అబ్రహం గారు నిర్వహించారు. ఎఫ్-ఎంపిబి ప్రణాళిక ప్రకారం, ఉత్తరప్రదేశ్‌లోని "బస్తి" మిషన్ ఫీల్డ్‌కు రెవ. హిల్కియ గారి కుటుంబాన్ని పంపించడం జరిగింది. ట్యుటికొరిన్ నుండి ఉత్తర భారతదేశానికి బయలుదేరిన ఆ కుటుంబానికి, ఎఫ్ఎంపిబి అసోసియేట్ జనరల్ సెక్రెటరీ గారైన బ్రదర్. సైమన్ రాబర్ట్ గారు, సహప్రయాణికులుగా వ్యవహరించారు. ఉత్తర భారత దేశంలో దేవుని రాజ్యాన్ని విస్తరింపచేయడానికి, 1971 జూలై 19న వారు పెట్టిన అడుగు ఎఫ్ఎంపిబిలో చిరస్థాయిగా నిలిచిపోయింది.

సీలోన్ ఇండియా జనరల్ మిషన్ పాత బిల్డింగ్‌లో నివసిస్తూ, వారు "చమర్" 'వారి మధ్య సువార్త విత్తనాలను నాటడం మొదలుపెట్టారు. హిల్కి-య దంపతులకు ప్రతిరోజు ఉదయం నాలుగు గంటలకు లేచి, ఆ రోజు దేవుడు చేయించతలపెట్టిన పరిచర్య గురించి ప్రార్థన చేయుటం అలవాటుగా ఉండేది. వేదాంతతత్వం కంటే మోకాళ్ళతత్వమే మెరుగైనది (క్నీలాజి ఈజ్ బెటర్ దాన్ థియాలజీ) అని హిల్కియ గారు సరదాగా చెప్తూ ఉండేవారు. దైవవాక్యం నిష్ఫలంగా వెనుకకు మరలదు (యెషయా 55:11) అని ఆయన గట్టిగా నమ్మేవారు. తాను వెళ్తున్న మార్గంలో సువార్త వినకుండా ఎవరూ తప్పించుకొని వెళ్ళకూడదు అనే విశిష్ట దృష్టికోణ పరిచర్యను హిల్కియా గారు కలిగి ఉండేవారు. ఆయన తన మార్గంలో వెళ్ళే వారితో దేవుని ప్రేమను పంచుకునే వారు లేక కనీసం కరపత్రిక అయినా ఇచ్చేవారు. రైలు ప్రయాణాలు చేసే సమయంలో, ఆయన రైలు భోగీలు అంతటా తిరుగుతూ కరపత్రాలను పంచేవారు. ఆయన పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టు ప్రాంగణాల్లో సైతం సువార్తను ప్రకటించారు. హిందీ భాష మాట్లాడే ఉత్తర భారత దేశంలో, క్రైస్తవ్యం విదేశీయులు మతం అని, యేసుక్రీస్తు విదేశీ దేవుడు అనే భావన విస్తృతంగా విస్తరించి ఉండడంతో, అది పరిచర్యకు ఎంతో అడ్డంకిగా ఉంటూ ఉండేది. పట్టుదల, కఠిన శ్రమతో హిల్కియ గారు చేసిన పరిచర్య వలన, హిందీ భాషా హృదయస్థాన ప్రాంతాలలో పరిచర్య ఫలభరితం అయ్యింది. హంతకుడు, నేరస్తుడైన అర్జున్ చౌబే అనే రౌడీని పరిశుద్ధాత్మ దేవుడు ముట్టి ఉత్తర భారతదేశ పరిచర్య మొట్టమొదటి ఫలంగా అందించారు. అనేక గ్రామాలకు సువార్తను అందించేందుకు హిల్కియ గారు సైకిల్‌పై విపరీతంగా ప్రయాణం చేసేవారు. అయినా ఎప్పుడూ అలసిపోయేవారు కాదు. బన్వత్ గ్రామ పీటర్ హరిరాం గారు ఆ

విధంగానే క్రీస్తును అంగీకరించి, ఆ తర్వాత ఎఫ్ఎంపిబి మిషనరీ అయ్యారు.

1973 ఆగస్టు 7న హిల్కియ గారికి ఒక పాప జన్మించింది. అయితే, ఆ పాప నెల రోజుల వ్యవధిలోనే చనిపోయింది. ఆ చిన్నపాప పార్థివ దేహంతో అద్దె వ్యానులో ప్రయాణిస్తూ ఇంటికి వస్తూ ఉన్నా, ఆ వేదనాభరిత సమయంలో సైతం ఆయన కరపత్రాలను అందజేస్తూ పరిచర్య చేశారు. 1974లో, దేవుడు హిల్కియా దంపతుల ను హెలీనామురియాల్ (మిట్టు) అనే మరోక బాలికతో ఆశీర్వదించారు. వారి కుమారుడు ప్రేమ్ సింగ్, కుమార్తె హెలీనాలు వివాహాలు చేసుకుని, బిడ్డలతో ఆశీర్వదించబడ్డారు. ప్రేమ-సింగ్ గారు టెంట్ మేకింగ్ పరిచర్య లోనూ, హెలీనా గారూ దక్షిణ భారతదేశ ఎన్ఎల్, సిఎ ఏఐ నర్సింగ్ విద్యాబోధనా బోర్డు సెక్రటరీగానూ పని చేస్తున్నారు.




హిందీ ఉపాధ్యాయులైన రెవ. హిల్కియ గారు నూతన మిషనరీలకు శిక్షకునిగానూ, మంచి సలహాదారునిగానూ వుండేవారు. ఆయన గొప్ప దైవ ఆజ్ఞకు విధేయత చూపుతూ తాను అడుగుపెట్టిన ప్రతీచోటా, అన్ని రకాల ప్రజలకు, ధైర్యంగా కరపత్రాలను అందిస్తూ- సువార్తను ప్రకటించేవారు. వారు జీవించే అతి సామాన్య జీవితం అనేకులకు సవాలని విసిరేది. వయ-సు, స్థాయి భేదం లేకుండా అందరితోనూ ఆయన స్నేహాన్ని చేస్తూ, అందరికీ సహాయం చేస్తూ, నవ్వులు పండిస్తూ ఉండేవారు. 2003లో పరిచర్య నుండి విరమణ తీసుకునే ముందటి 32 సంవత్సరాల పాటు, ఆ దంపతులు సమ్మిళిత సాంస్కృతిక మిషనరీ పరిచర్యలో సఫలీకృతులై, అనేక మైలురాళ్లను స్థాపించారు. ఆ దంపతులు కాలు పెట్టిన ప్రతిచోట అనేక సంఘాలు వెలి శాయి. అనేకమందిని క్రీస్తు చెంతకు చేర్చారు, బస్తీ ప్రాంతమంతటినీ సువార్త వెలుగులతో నింపి వేశారు. విరమణానంతరం సైతం, వారు తమ స్వగ్రామంలో పరిచర్య చేస్తున్నారు, మరియు వీలైనప్పుడల్లా మిషన్ ఫీల్డులను సందర్శిస్తూ, నూతన మిషనరీలకు ప్రోత్సాహిస్తూ ఉన్నారు.

రెవ. హిల్కియ గారు 2022 జనవరి 23న పరలోక పిలుపు అందుకున్నారు. పునరుత్థానం నిమిత్తమై ఆయన దేహాన్ని 2022 జనవరి 24న ఆయన స్వగ్రామంలో భూస్థాపన జరిగింది. "శాంతి - సమాధాన, సంతోష - ఆనందాల స్థాపన చేయు సువార్తను, బస్తి మిషన్ ఫీల్డ్‌లకు చేర్చిన హిల్కియా దంపతుల పాదములు ఎంత సుందరములు!" దేవుని నిమిత్తం, సువార్త నిమిత్తం అనేక త్యాగాలు చేసిన ఆ దంపతుల సేవలను ఎఫ్ఎంపిబి కుటుంబమంతా నిరంతరం స్మరించుకుంటూనే ఉంటుంది. దైవ మహిమార్థమై వారు చేసిన పరిచర్య దేవునికి పరిమళరూపం ధూపంగా ఉండటమే కాక, యువ్వన మిషనరీలు సువార్తను ఉత్తర భారతదేశ మారుమూల ప్రాంతాలకు తీసుకువెళ్లాలని నిరంత ప్రేరణను సైతం అందిస్తుంది. రెవ. హిల్కియ గారు వదిలివెళ్లిన ఘన పరిచర్యా పరంపర, దీర్ఘకాలం నిలిచి ఉండే గొప్ప ప్రయోజనాలకై జీవితాన్ని వినియోగించాలి, అనే మార్గదర్శనాన్ని అందిస్తుంది.

**- రెవ. డా॥ ఇ. రాజన్,** ఎఫ్ఎంపిబి.

# పథ నిర్దేశకులు



జార్జి ముల్లర్

## ప్రార్థన చేత భద్రపరచబడిన విశ్వాస జీవితం

ఇంగ్లాండ్‌లోని  బ్రిస్టల్ తీర ప్రాంతమంతటినీ చీకటి కమ్ముకుంటూ ఉంది. జార్జి ముల్లర్ గారు ఆమె భార్య తాము నెలకొల్పిన అనాధాశ్రమంలోని వారందరూ నిద్రకు ఉపక్రమిస్తూ ఉన్నారు. సదస్సు వద్ద బైబిల్ పట్టణంలో మునిగి ఉన్న జార్జి దగ్గరకు ఆయన భార్య హడావిడిగా వచ్చి రేపు ఉదయం ఓట్‌మీలోనికి అవసరమైన పాలు అయిపోయాయి అని ఆందోళనగా తెలియజేసింది. జార్జి గారు తన కలాన్ని పక్కన పెట్టారు. ఆహార అవసరాలకు డబ్బులు లేకుండా ఉండటం వారికి ఇది మొట్టమొదటిసారి కాదు. 1836లో దాహంతో ఉన్న 30 మంది బాలికల బృందంతో ఆయన ఈ అనాధ శరణాలయం ప్రారంభించగా, నేటికి వారి వద్ద వందకుపైగా ఆనాథలు చేరారు. మొట్టమొదటి నుండి ఎవరి వద్ద విరాళాలు అడగకూడదు లేక అప్పు చేయకూడదు అనే తీర్మానాన్ని జార్జి గారు తీసుకుని ఉన్నారు . ఆయన, తన ప్రతి అవసరానికీ, దేవుని విశ్వాసనీయత ఆశీర్వాదాలుపైనే తన సంపూర్ణ నమ్మకాన్ని ఉంచుతూ, దేవుని వద్దకే వెళ్లేవారు.

పాస్టర్ గారు  తన భార్య చేతులు పట్టుకుని “మేరీ! ప్రార్థిద్దామా” అని అన్నారు. అక్కడ ఉన్న ఇద్దరు అనాధ ఉద్యోగస్థులు కూడా వారి ప్రార్థనలో పాల్గొన్నారు. వారందరూ కలిసి తమ అవసరాల కోసం వినమ్రంగా దేవుని వేడుకున్నారు. చిరు నిస్సహాయమైన నోళ్ళు అన్నాపానాదుల కోసం వారిపై ఆధారపడి ఉన్నాయి. “మీరు ఆయనతో నడుస్తూ, ఆయనవైపు చూస్తూ, ఆయన నుండి సహాయాన్ని ఆశిస్తూ ఉన్నట్లయితే ఆయన ఎన్నడూ విఫలం అవ్వడు అనే నిశ్చయతను కలిగి ఉండండి” అని జార్జి గారు వారికి గుర్తు చేశారు. అదే సమయంలో, ఎవరో తలుపు తట్టడం జరిగింది. తలుపు తీయడానికి హడావిడిగా వెళ్ళిన మేరీ గారు మరో నిమిషంలో ఒక ఎన్విలప్ కవరుతో తిరిగి వచ్చి “...ఇదేదో ఉత్తరం లాగా ఉంది జార్జ్! తెరవండి చూద్దాం” అని అన్నారు.  ఆ కవర్‌లో ఉన్న డబ్బులు మరుసటిరోజు పాలకు అవసరమైన వాటి కంటే ఎక్కువగానే ఉన్నాయి. మరికొద్ది నిమిషాలలో, మరో రెండు 2 కవర్లలో డబ్బులు సహాయార్థమైన లేఖలతో వచ్చి చేరాయి.

ముల్లర్ గారూ నేటి జర్మనీగా పిలువబడుతున్న నాటి ప్రశ్నలు 1980లో జన్మించారు. వారి తండ్రిగారు టాక్స్ కలెక్టర్‌గా పనిచేస్తూ ఉండేవారు. జార్జ్ తన తండ్రి వద్ద నుండి తరచుగా ధనాన్ని దొంగతనం చేస్తూ ఉండేవాడు. అంతేకాక, అతను జూదగాడు మరియు త్రాగుబోతు కూడా. ముల్లర్ జీవిత కథనం ప్రకారం 1819లో ఆయన తల్లి మరణించే నాటికి జార్జ్ వయసు 14 ఏళ్లు. ఆయన తల్లి మరణించిన రోజున ఆయన “తన స్నేహితులతో కలిసి పేకాడుతూ ఉన్నారు. ఆ మరుసటి రోజులోని ఎక్కువగా సమయం  మద్యపానంలో గడిపేశారు. తన తల్లి మరణం గురించి ఆయనకు ఏమాత్రం తెలియదు. జార్జి తల్లిదండ్రులకు సైతం ప్రభువు గురించి ఏమీ తెలియక పోవడంతో, వారు అతనిని క్రైస్తవ విలువలతో పెంచలేకపోయారు.

20 ఏళ్ళ వయస్సులో జార్జ్ ముల్లర్, లూథరన్ పాస్టర్ శిక్షణకై ‘హాల్లే’కు పంపించబడ్డాడు. ఆ శిక్షణకు ఆయన విశ్వాసిగా కాక, పాస్టర్ కు ఉండే సౌకర్యాల నిమిత్తమే వెళ్లారు. పరిచారకులు శిక్షణకై వెళ్ళిన తర్వాత కూడా ఆయన విచ్చలవిడియైన జీవన విధానంలోనే కొనసాగుతూ ఉండేవాడు. ఆయన తన స్నేహితుల వద్ద దొంగతనాలు చేస్తూ ఉండేవాడు. తన స్నేహితులతో కలిసి వేసవి సెలవులకు బృందంగా స్విట్జర్లాండ్ వెళ్ళడానికి, తన

తండ్రి గారి సంతకాన్ని ఫోర్జరీ చేశాడు. ఒకరోజు జార్జి స్నేహితులలో ఒకరైనా బీటా, శనివారం రాత్రి జరిగే బైబిల్ పఠనానికి ఆయనను ఆహ్వానించడం జరిగింది. ఆ ప్రార్థన కూడికలో విద్యార్థులు మోకరించి పాటలు పాడుతూ ఒక పరిచారకులు రాసిన సందేశాన్ని వింటూ ఉన్నారు. జార్జ్ తన జీవితంలో అటువంటిది ఎప్పుడూ చవిచూసి ఉండలేదు. దాని గురించి మార్గమధ్యంలో తన స్నేహితుడు బీటాతో "స్విట్జర్లాండులో నేను చేసిన ప్రయాణం, అంతకుముందు పొందిన సౌఖ్యాలు, అన్నీ ఈ సాయంకాలపు అనుభవంతో ఏమాత్రం సరితూగవు" అని అన్నారు. ఆ వారంలోనే, ముల్లర్ తన మోకాళ్ళపైకి వచ్చి, యేసుక్రీస్తుకు తన జీవితాన్ని సమర్పించుకున్నారు. ఆ రోజు అక్టోబర్ 31, 1825.

1832 వసంతకాలంలో, జార్జ్ తన స్నేహితుడైన క్రైక్‌తో కలిసి బ్రిస్టల్‌ను సందర్శించడం జరిగింది. అప్పుడు, అక్కడ ఉన్న వారి స్నేహితుడు ఒకరు, మీరిద్దరూ ఇక్కడ ఉండే పక్షంలో బేతెస్థ చాపెల్‌ను అద్దెకు ఇస్తాను అని అనడం జరిగింది. స్నేహితులిద్దరూ ఆ పిలుపుకు అంగీకరించారు. 1832 మే 25న ముల్లర్ కుటుంబం బ్రిస్టల్‌కు చేరుకున్నారు. ఆ ఛాపెల్, ఆయన మరణించేవరకూ వారి శాశ్వత గృహంగా ఉంది. 1836లో ముల్లర్ గారు, విల్సన్ వీధిలో తన మొట్టమొదటి అనాథ ఆశ్రమాన్ని ప్రారంభించారు. మొదట్లో ఆ ఆశ్రమంలో పిల్లలు ఎవరూ ఉండేవారు కాదు. అప్పుడు ఆయనకు ఆయన భార్యకు, తాము పిల్లల కోసం ప్రార్థించలేదని అర్థం అయ్యింది. వారు ప్రార్థించడం మొదలుపెట్టిన తర్వాత పిల్లలు వస్తూనే ఉన్నారు. వస్తున్న పిల్లల సంఖ్యకు అనుగుణంగా ముల్లర్ గారు అనేక ప్రార్థన బిల్డింగులను ప్రారంభించవలసి వచ్చింది. తత్ఫలితంగా విల్సన్ వీధిలో వందలాదిమంది పిల్లలు ఉండేవారు.

దానితో ఇరుగు పొరుగు వారు, పిల్లల గురించి ఫిర్యాదులు చేస్తూ ఉండేవారు. దానితో ఇక మరొక నూతన ప్రదేశాన్ని చూడాల్సిన సమయం ఆసన్నమైందని వారికి అర్థం అయింది. సహజంగానే అనాథ భవిష్యత్ గృహం కొరకు ప్రార్థించారు, ఆ ప్రకారంగా ఆ అనాథ శరణాలయం యాష్లే డౌన్‌లోని పెద్ద భవనానికి తరలి వెళ్లింది. అనాథల సంఖ్య పెరిగింది. సర్వసాధారణంగా అనాథ పిల్లల పరిచర్య లో జార్జ్ ముల్లర్ గారి సేవ గురించి మాత్రమే గుర్తుంచుకుంటారు. అయితే ప్రార్థన ద్వారా ఆయన తన లక్ష్యాలను చేరుకున్న గొప్ప విషయాన్ని మనం తప్పకుండా గుర్తుంచుకోవాలి. ఎందుకంటే ఆయనకు సంవత్సరమంతటా మూడు పూటలా భోజనం చేసే 2,100 మంది అనాథలు, 189 మంది మిషనరీలు, 9,000 మంది విద్యార్థులు, 100 స్కూళ్లు, 4 బిలియన్ల కరపత్రాలు, వేలాది బైబిల్లు పంచడానికి అవసరమైన ఖర్చులు ఉండేవి. ఆయన పరిచర్యకు ప్రతీ సంవత్సరం 2,64,000 డాలర్ల అవసరం ఉండేది. అయితే దేవుడు అత్యద్భుతంగా ఆయన అవసరాలనన్నిటినీ తీర్చేవారు.

70 సం॥రాల వయసుకు చేరిన తర్వాత జార్జ్ ముల్లర్ గారు తన శేష జీవితాన్ని, విశ్వవ్యాప్త పరిచర్యలో, బోధనకు, క్రైస్తవ విశ్వాసాన్ని అందరితో పంచుకోవడంలో వెచ్చించాలని నిర్ణయించుకున్నారు. అనాథ ఆశ్రమం బాధితులను తన కుమార్తె మీడియాకు ఆమె భర్త జేమ్స్‌రైట్‌కు అప్పగించి, తదుపరి 17 సం॥రాలు అమెరికా దేశమంతటా నాలుగు-సార్లు, భారత దేశానికి రెండు సార్లు, ఆస్ట్రేలియా - బ్రిటిష్ కాలనీలకు రెండుసార్ల చొప్పున పర్యటించారు. వాటితో పాటు చైనా, జపాన్ దేశాలతో కలిపి 42 దేశాల్లో ముల్లర్ గారు యేసు సువార్తను ప్రకటించారు. తన చివరి 17 సం॥ల మిషనరీ పరిచర్యలో ముల్లర్ గారు 2 లక్షల మైళ్ళ దూరాన్ని ప్రయాణించి, 3 మిలియన్ ప్రజలకు పరిచర్య చేశారని భావిస్తూ ఉంటారు.

1989 మార్చి 9న బ్రిస్టల్‌లో తాను పరిచయం చేసే చర్చి నందు ఆయన ఒక ప్రార్థన కూడికను నిర్వహించారు. ఆ మరుసటి రోజు, అనగా మార్చి 10 న, 92 సం॥రాల వయస్సులో జార్జ్ ముల్లర్ గారు ప్రభువు పిలుపును అందుకున్నారు. ఆయన అనాథ ఆశ్రమం అపరిచితులతో ప్రభావితం అయినా వేలాది మంది అనాథలు, ఆయన పరిచర్య చేసిన సంఘాల సంఘ సభ్యులు, ఆయన పార్థివ దేహాన్ని ఊరేగింపుగా వెంబడించారు. నాటకీ-య మారుమనస్సు తర్వాత, ఆయన ప్రార్థనా వీరునిగా తయారయ్యారు. దేవుడు, తన అవసరాలను తన ఆశ్రమంలోని అనాథల అవసరాలను సైతం తప్పకుండా తీర్చుతారని నమ్మి, విశ్వసించారు. ముల్లర్ గారి గాథ ద్వారా, ప్రార్థనలో ఓర్పు అవసరమని, దేవుడు తన సమయంలో ప్రార్థనలకు సమాధానం తప్పక ఇస్తారని తెలుసుకోగలం. ప్రార్థన వలన, క్రైస్తవ పరిచర్య - విశ్వాసాలు చేయి చేయి కలుపుకుని వెళ్ళగలమని జార్జ్ ముల్లర్ గారు మనకు బోధిస్తున్నారు.

**- సహో. డేవిడ్ బెన్ని**



# బంగురుసుని సంఘ చరిత్ర

**ప్రారంభం - ఫిబ్రవరి 2014**
**హరిచంద్రా పూర్ ఫీల్డ్,**
**ఉత్కళ్ రీజియన్,**
**ఆగ్నేయ ప్రాంతం.**

- శ్రీమతి ఆగ్నెస్ ఎడ్వర్డ్

బంగురుసుని అనే ఈ మధ్యతరహా గ్రామం ఒరిస్సా రాష్ట్రంలోని కియోంఝర్ జిల్లాలోని హరిచందన్‌పూర్ బ్లాక్‌కు చెందిన పంచాయతీలో ఉంటుంది. 279 కుటుంబాలు నివసించే ఈ గ్రామ అక్షరాస్యతా శాతం ఒరిస్సా రాష్ట్ర అక్షరాస్యతా శాతాని కంటే దిగువన ఉంటుంది. ఈ గ్రామం ప్రజలచే ఎన్నుకోబడిన సర్పంచ్ (గ్రామ పెద్ద) పరిపాలనలో ఉంటుంది. ఈ గ్రామంలో అత్యధిక శాతం జనాభా, షెడ్యూల్ తెగలకు (72.62%) చెందిన వారు కాగా, ఇక్కడ అ షెడ్యూల్ కులాల వారు 2.18 శాతం ఉన్నారు. బంగురుసుని గ్రామంలోని 92.91% శాతం మంది జనాభా 6 నెలల కంటే తక్కువ, అదీ పరిమితమైన జీవనోపాధి పనులు కలిగి ఉంటారు.

పరిచర్య ప్రారంభం

కియోంఝర్ మిషన్ ఫీల్డ్ 1986 ఫిబ్రవరిలో పరిచర్యకై తెరవబడింది. శ్రీ ఫ్రెడ్రిక్ సత్య సామ్యూల్, శ్రీ రూబన్ సామ్యూల్ గార్లే ఇక్కడికి వచ్చిన మొట్టమొదటి మిషనరీలు. 1986 ఏప్రిల్ నందు రూబన్ శామ్యూల్ గారు ఇక్కడి నుండి తరలి వెళ్లిపోవడంతో, శ్రీ సత్య సామ్యూల్ గారికి, శ్రీ కె ఫ్రాన్సిస్ కుటుంబం వారు వచ్చి కలిశారు.

బంగురుసుని గ్రామస్థుడైన శ్యామసుందర్ ముండా, గత నాలుగు సంవత్సరాలుగా అనారోగ్యంతో (జ్వరము, బలహీనత) బాధపడుతూ ఉండేవారు. అతని సోదరుడైన రామచంద్ర ముండా, తన సోదరుని స్వస్థత నిమిత్తం అనేక మాంత్రికుల వద్దకు, అనేక ఆసుపత్రులకు తీసుకువెళుతూ ఉండేవారు. మందులు ఇతర విషయాల కొరకు 50 వేల రూపాయల వరకూ వెచ్చించినా శ్యాంసుందర్ ముండా స్వస్థత చెందలేదు. దానితో స్వస్థత నిమిత్తం తన సోదరుని వివిధ ప్రాంతాలకు తీసుకువెళ్లే రామచంద్ర ముండా అలసి పోయి, తన ప్రయత్నాల ను విరమించుకున్నాడు.

## మొట్ట మొదటి విశ్వాసి శ్రీ శ్యామ్ సుందర్ ముండా, సంఘ పెద్ద శ్రీ రామచంద్ర ముండా



*Mr. Shyamsunder Munda*



*Mr. Ramachandra Munda*

వీరి గ్రామానికి సుమారు 50 కిలోమీటర్ల దూరంలోని మిష్రామల్ (పండపారా బ్లాక్, కియోంఝర్) వీరి సోదరి ఒకరు నిర్వహిస్తూ ఉండేవారు. ఆ గ్రామంలో నివసిస్తున్న కొంతమంది ఎఫ్ఎంపిబి విశ్వాసులైన క్రైస్తవుల గురించి వీరు వినడం జరిగింది. దానితో శ్యామ్ సుందర్ తన స్వస్థత గురించిన చివరి ప్రయత్నాన్ని ఆ గ్రామానికి వెళ్లి, అక్కడ ప్రార్థించాలని నిశ్చయించుకున్నాడు. అనుకున్నట్లుగానే, ఒకరోజు శ్యాంసుందర్ తన సోదరి గ్రామమైన మిశ్రీమాల్‌కు వెళ్లి అక్కడి సంఘ పెద్ద శ్రీ కానూ ముండాను కలవడం జరిగింది. ఆ గ్రామ సంఘ పెద్ద ఇతర విశ్వాసులు శ్యాంసుందర్ కొడుకు ఒక వారం రోజులు ప్రార్థించారు. దేవుడు వారి ప్రార్థనలకు జవాబుగా శ్యాంసుందర్‌ను పూర్తిగా స్వస్థపరిచారు. ఈ అద్భుత కార్యము ద్వారా శ్యాంసుందర్ ముండా క్రీస్తును తన సొంత రక్షకునిగా అంగీకరించి, ప్రార్థనను ఎలా చేయాలో నేర్చుకున్నారు. వారం రోజుల తర్వాత పూర్తి స్వస్థత పొందిన శ్యాంసుందర్ ఎంతో సంతోషంతో తన గ్రామమైన బంగురుసుని చేరుకున్నారు. తన సోదరుని స్వస్థత చూసిన రామచంద్ర ముండా ఎంతో ఆశ్చర్యపోయారు.

బంగురుసుని గ్రామంలో వ్యవసాయ పనులు ప్రారంభించే ముందు ఒక కోడిని బలి ఇవ్వాలని లేనిపక్షంలో మరణం సంభవిస్తుంది అనే మూఢనమ్మకం ఉండేది. క్రీస్తును అంగీకరించిన తర్వాత శ్యాంసుందర్ తన సోదరుని ఇతర గ్రామస్తులను ఈ బలి ఆచారం చేయకుండా నిరోధించారు. అందుకు బదులుగా ప్రార్థనతో వ్యవసాయ కార్యక్రమాలు ప్రారంభించమని కోరారు. వారికి అంతా మంచే జరిగింది. దానితో శ్యాంసుందర్ సోదరుడైన రామచంద్ర ముండా కూడా క్రీస్తును అంగీకరించారు.

అలాగే, బంగురుసుని గ్రామ శ్రీ గురుచరణ్ జీవితంలో కూడా ఒక అద్భుతం సంభవించింది. ఆయన భార్య గత రెండు సంవత్సరాలుగా నిరంతరం అతిసారంతో బాధపడుతూ ఎంతో బలహీనంగా ఉండేది. శ్యాంసుందర్ జీవితంలో సంభవించిన స్వస్థతను చూసిన గురుచరణ్ తన భార్యను కూడా ప్రార్థనకై మిష్రామల్ గ్రామానికి తీసుకువెళ్ళాడు. అక్కడి విశ్వాసులు ఆమె కొరకు ప్రార్థించినా ఆమెకు స్వస్థత చేకూరలేదు. దానితో వారు ఒక పేపర్‌పై ప్రార్థనను వ్రాసి, వారిని తమ గ్రామానికి తిరిగి పంపించారు. ఒక రోజు రాత్రి గురుచరణ్ భార్యకు విపత్కర పరిస్థితి ఎదురైంది. దానితో ఆమె భర్త ఆ పేపర్‌ను తీసి, ఆ చిన్న ప్రార్థనను చదవడం ప్రారంభించారు. ఆ రోజు రాత్రే దేవుడు ఆమెను అద్భుతంగా స్వస్థపరిచారు. దానితో శ్రీ. గురుచరణ్ కుటుంబం అంతా క్రీస్తును అంగీకరించింది.

ఒక నెల రోజుల తర్వాత, మిశ్రామల్ సంఘ పెద్ద శ్యాంసుందర్ సోదరులను దర్శించటానికి వచ్చారు. ఆయన వారికి ఆరాధన ఎలా చేయాలో నేర్పించారు. రామచంద్ర ముండా చదువుకున్నవారు కావడంతో, ఆయన తన ఇంటి వద్దనే ఆరాధనను నడిపించడం మొదలుపెట్టారు. మూడు కుటుంబాలకు చెందిన 10 మంది ఆరాధనకు హాజరయ్యేవారు. మొట్టమొదట్లో శ్యాంసుందర్ సోదరుల పెద్ద అన్నను ఈ విషయమై ఎంతో వ్యతిరేకించారు. అతను వీరి సైకిళ్లను అడవిలో దాచి పెట్టేవారు, కొన్ని సార్లు గొడ్డలి తీసుకువచ్చి, చంపేస్తానని బెదిరించే వారు. చివరికి వీరిని ఇంటి నుండి బయటికి తోసివేశాడు. దానితో ఈ సోదరులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆ వివాదం సద్దుమణిగింది.

## సంఘ ఎదుగుదల

శ్రీ శ్యాంసుందర్ ముండా ఇంటి వద్ద ఆరాధనా కొనసాగుతూ ఉండగా, అక్కడ జరిగిన అద్భుతాల ద్వారా అనేకమంది క్రీస్తును అంగీకరిస్తూ ఉన్నారు. శ్రీ



కసబ్ ముండా గారి సాక్ష్యం..

"బంగురుసుని గ్రామస్థుడనైన నా పేరు కసబ్ ముండా. మా నాన్నగారు గ్రామ గ్రామాలు తిరుగుతూ మంత్రాల ద్వారా వ్యాధులను తగ్గించే ఒక రౌడి (మాంత్రికుడు). మా తండ్రిగారి వృత్తి అంటే నాకు ఏమాత్రం ఇష్టం ఉండేది కాదు. ఒకసారి నేను కటక్ దగ్గర ఉండే మా పెదనాన్న కుమార్తె గారి ఇంటికి వెళ్లడం జరిగింది. అక్కడ నేను జీసస్ ఫిల్మ్‌ను చూశాను. నేను 10వ తరగతి వరకు చదివి ఉండటంతో, వారు నాకు ఒక బైబిల్‌ను ఇచ్చారు. మా గ్రామానికి తిరిగి వచ్చిన తర్వాత నేను కొన్నిసార్లు బైబిల్‌ను చదివేవాడిని. అయితే లేఖనాల పట్ల నాకు ఏమంత ఆసక్తి ఉండేది కాదు.

రోజులు గడుస్తూ ఉండగా మా నాన్నగారు అనారోగ్యం పాలయ్యారు. ఆయనకు తీవ్ర జ్వరం వచ్చింది. నా సోదరులు వివిధ ప్రాంతాల నుండి అనేకమంది మాంత్రికులను పిలిపించి మంత్రాలతో స్వస్థత చేకూర్చాలని ప్రయత్నించేవారు. నాకు అప్పటికే యేసుక్రీస్తు గురించి కొద్దిగా తెలియడంతో నేను దాని గురించి నా తండ్రి గారికి తెలియజేశాను. అయితే, ఆయన నన్ను ఎంతో గద్దించారు. చివరికి ఆయన చనిపోయారు.

మా నాన్న గారు చనిపోయిన కొన్ని సంవత్సరాలకు మా అమ్మగారు కూడా అదే విధమైన అస్వస్థత గురయ్యారు. మంత్రాలు, మాంత్రికుల వల్ల ఎటువంటి ఫలితం రాలేదు కాబట్టి, ఈసారి మా తల్లిగారిని ప్రార్థనకై విశ్వాసుల (శ్యాంసుందర్ సోదరులు) వద్దకు తీసుకువెళ్లాలని మా సహోదరుడు ఒకరు సూచించారు. అందుకు నేను కూడా ఒప్పుకుని, మా తల్లి గారిని వారి వద్దకు తీసుకువెళ్ళాము. మా తల్లిగారు ఎంతో బలహీనంగా ఉండటంతో మేము ఆమెను ఆమె పడుకున్న మంచంతో సహా వారి వద్దకు తీసుకువెళ్ళాము. ఆ విశ్వాసులు మా తల్లి గారి కొరకు ప్రార్థించారు. ఆశ్చర్యకరంగా ఆమె వెనువెంటనే స్వస్థపడింది. మేము ఆ దేవునికి కొబ్బరికాయలు గాని కోళ్లు గాని మేకలు గాని బలిగా ఇవ్వలేదు. అయినా ఆయన మా తల్లిగారి స్వస్థపరిచారు. ఆరోజు నేను యేసుక్రీస్తే రక్షకుడు అని గ్రహించాను.

ఆ రోజు నుండి నేను బైబిల్‌ను మనస్ఫూర్తిగా చదవడం ప్రారంభించి రాముభాయ్ గారి ఇంటి వద్ద నిర్వహిస్తున్న ఆరాధనకు హాజరవుతూ వస్తున్నాను. ఎఫ్ఎంపిబి స్థానిక సువార్తికుడు నందుబాయ్ దేవుని పరిచర్య చేయడాన్ని చూసి, నేనూ ఆ పరిచర్య చేయాలని కోరుకున్నాను. మా తండ్రి గారు గ్రామ గ్రామానికి వెళ్లి మంత్రవాదం చేసేవారు. నేను గ్రామ గ్రామానికి వెళ్లి సువార్త ప్రకటించాలని నిర్ణయించుకున్నాను. 2010లో ఎఫ్ఎంపిబిలో స్థానిక సువార్తికునిగా చేరాను.

**స్థానిక సువార్తికుడు ,శ్రీ కసబ్ ముండా**

2009 ఫిబ్రవరి కియోంఝర్ ఫీల్డ్ చరిత్రలో ఇలా వ్రాయబడింది: "సాధూ ముండా అనే బంగురుసుని మంత్రవాదికి అనుకోకుండా తీవ్ర అస్వస్థత చేకూరింది. అతని శరీరం నుండి చర్మపు పొరలు రాలిపడిపోతూ ఉన్నాయి. అతను నడవలేని స్థితికి చేరుకుని, చివరి ఘడియలలో ఉన్నాడు. ఆ సమయంలో మన విశ్వాసి అతనిని కలుసుకుని, ప్రార్థించగా దేవుడు అతనిని పూర్తిగా స్వస్థపరిచారు. దానితో ముండా క్రీస్తును సొంత రక్షకునిగా అంగీకరించాడు.

విశ్వాసులు సంఖ్య పెరుగుతూ ఉండగా చుట్టుపక్కల గ్రామాల నుండి వ్యతిరేకతలు కూడా అదే స్థాయిలో పెరుగుతూ వెళ్ళాయి. 29.09.2009న బంగూరుసుని పంచాయతీకి చెందిన కొంత మంది గ్రామస్థులు రామచంద్ర ముండా, శ్యాంసుందర్ ముండాలకు చెందిన వ్యవసాయ భూములను ఆక్రమించుకున్నారు. ఈ విషయంలో మరో క్రైస్తవ సంస్థకు చెందిన పలుకుబడి గల విశ్వాసుల ద్వారా దేవుడు వీరికి ఎంతో సహాయం చేసి, వీరి స్థలాలను వీరికి అప్పగించారు. 2009 అక్టోబర్ నెలలో తమ అటవీ భూములను బాగు చేసుకోవడానికి గొడ్డళ్లతో వెళ్ళిన రామచంద్ర ముండా, శ్యాంసుందర్ ముండాలను సుకతీ గ్రామస్థులు అడ్డుకుని, వారి గొడ్డళ్ళలను లాగివేసుకున్నారు. ఈ అవరోధాలు ఏమి సంఘ అభివృద్ధిని అడ్డుకోలేకపోయాయి.

## సంఘ స్థలం

సంఘ సభ్యుల సంఖ్య పెరుగుతూ ఉండగా శ్రీ హరి తిరయ, శ్రీ దీపక్ తిరియ, శ్రీ. ఘనశ్యాం తిరియ

అనే ముగ్గురు సహోదరులు బంగురుసుని చర్చి నిర్మాణానికై తమ వ్యవసాయ భూమిని విరాళంగా ఇచ్చారు. మొట్టమొదటి విశ్వాసియైన రామచంద్ర ముండా గారు సైతం తన భూమిని విరాళంగా ఇవ్వచూపారు. అయితే పై ముగ్గురు సహోదరులు ఇచ్చిన భూమి, గ్రామానికి మధ్యలో ఉండటంతో చర్చి నిర్మాణానికి ఆ భూమినే ఎంచుకోవడం జరిగింది.

## సంఘం

బంగురుసుని సంఘానికి - బంగురుసుని (బొంగా చపల్, బదస్పు, బొందానియ, బగూతియ) అసన్పాడి, నీర్పాని గ్రామాలకు చెందిన వారు హాజరవుతూ ఉంటారు. వీరందరూ 'హో' ప్రజా సమూహానికి చెందినవారు.

బంగురుసుని చర్చి శంకుస్థాపన 2011 అక్టోబర్‌లో జరిగింది. చర్చి నిర్మాణ అర్థం అవసరమైన ఇటుకల నన్నిటిని విశ్వాసులే సొంతంగా తయారు చేశారు. చర్చి నిర్మాణానికి అవసరమైన మానవ సహాయం అంతటినీ కూడా ఉచితంగానే చేశారు. ఈ నిర్మాణంలో కేవలం తాపీ మేస్త్రికి మాత్రమే డబ్బులు ఇవ్వవల సి వచ్చింది. 27.01.2013న ఉత్కళ ప్రాంతీయ కార్యనిర్వహణ అధికారియైన రెవ. ఆల్బిన్ గారు, దైవ మహిమార్థం చర్చని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి రెవ. సమరేంద్ర సింగ్, శ్రీ విమల చంద్ర ముర్మ్ అనే మిషనరీలు, ఇతర సంఘ పెద్దలు తమ కుటుంబాలతో సహా హాజరై దేవుని మహిమ పరిచారు.


బంగురుసుని సంఘంలో పరిచర్య చేసిన మిషనరీ కుటుంబాలు: అశోక్ నాయక్, హరమోహన్, సమరేంద్ర సింగ్, బిమల్‌చంద్ర ముర్మ్, గణేష్ గార్లు. క్రీస్తు యేసు పట్ల ఆసక్తి చూపిన తమ తమ బంధువుల ఇండ్లకు విశ్వాసులే స్థానిక సువార్తికుల ను తీసుకుని వెళతారు. ఈ విధానం ద్వారా ఇప్పటి వరకూ కాళీమతి, దధూకాని, మిసర్మ అనే మూడు ప్రాంతాలలో సంఘాలు ఏర్పడ్డాయి.

## ప్రార్థన అంశాలు

- విశ్వాసులు అందరి ఆత్మీయ ఎదుగుదల
- రాశి - వాసిలలో సంఘ ఎదుగుదల.
- సువార్త అవరోధకుల మారుమనస్సు.
- అవుట్ రీచ్ కార్యక్రమాలలో విశ్వాసుల పాలుపంపులు.
- సంఘ, సామాజిక - ఆర్థిక ఎదుగుదల.


**PLEASE VISIT OUR WEBSITE FOR MORE INFORMATION**

www.fmpb.co.in



## 1 మార్చి
మంగళవారం

### పుట్టిన రోజు

టింగ్యు జెమి, డల్‌జాకం సొంతక్,
శ్రీమతి సురభి బీరో అశోక్ నాయక్,
శ్రీమతి ఎల్లా పమై జెమి, బినోత్ సోంప్రమరి, ల
ంకిం టోంగ్‌కాం ఖోంగ్‌సై, డిటున్‌బొ, జయబీర్
సింగ్, లెత్తులున్ బైటె,
శ్రీమతి టింగెని నెంగ్ సింగ్సన్, దిహె,
ఓంప్రకాష్ గుప్తా, తాంగ్‌వాన్‌సాంగ్,
కుల్దీప్ సింగ్, జంఘోన్‌గం హోయ్‌కిప్,
మార్గరెట్ సింగ్ దాస్, నింగ్‌తౌజం అలోన్ సింగ్,
హోయ్‌తిన్ మతెలాల్

## హిమాచల్ ప్రదేశ్

అన్ని

గిన్ స్వామ్ & చోంగ్ హోయ్ కిమ్,
శంకర్ & రూత్ మేరీ

క్రీస్తును అంగీకరించిన 5గురు, 4 గ్రామాలకు క్రొత్తగా సువార్త. బసంతపూర్‌లో నూతన ఆరాధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయటలో దైవ కృప. సీతర్, భండల్, బసంతపూర్ ఆరాధన కేంద్రాలు బహుగా ఆశీర్వదించబడుచున్నవి. మూత్రాశయ ఇన్ఫెక్షన్ నుండి మన విశ్వాసి కుసుమ్ కుమార్తెకు దైవ స్వస్థత.

సునివ్ గ్రామంలో ఆరాధనకు తగిన స్థలాన్ని దేవుడు ఇచ్చుటకు. మన విశ్వాసి అఖిల్‌కు విద్యుత్ శాఖలో ఉద్యోగం లభించుటకు. మన విశ్వాసులైన సురేష్, అనిల్‌లు ఉద్యోగపరమైన పరీక్షలలో ఉత్తీర్ణులగుటకు. సీతార్, భండల్, బసంత్‌పూర్ గ్రామ సంఘ పరిచర్యలలో వృద్ధి కొరకు. శ్యామ్‌లాల్ కుటుంబంలో శాంతి నెల కొనుటకు. దురాత్మ బారి నుండి సంజయ్ విడుదల కొరకు. షైము దేవికి ఎలర్జీ నుండి, బుజోరుకు గొంతు ఇన్ఫెక్షన్ నుండి స్వస్థతలు కలుగుటకు.

### ఎడారిలో సెలయేరు!

మహారాష్ట్రలోని కుంటవెూడీ మిషన్ ఫీల్డ్‌కు చంచిలీ గ్రామం హత్యలకు, ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పెట్టింది పేరు! ఆ గ్రామంలో ప్రవేశించే ఇతర అనామకులనందరినీ వారు చంపేసి, కొండల్లో పడవేసేవారు. అయితే, దేవుని మహా కృప వలన -గత రెండు సంవత్సరాలుగా అనారోగ్యంతో ఉంటూ, ఏమీ తినలేకపోతున్న అనంతయ్య అనే వ్యక్తి మన పరిచర్యకు పరిచయమయ్యారు. అతని ఇంటి వద్దనే ఆరాధనా బృందాన్ని ప్రారంభించి, కొనసాగిస్తూ ఉండగా-దేవుడు ఆయనను స్వస్థపరిచారు, చంచలీ గ్రామ ఆరాధనా బృందం కూడా ఏర్పడింది. నాడు అసాంఘిక కార్యక్రమాలతో నిండి ఉన్న సమాజం, నేడు క్రీస్తును అంగీకరించి ఆయనను మహిమపరుస్తూ ఉన్నది. దేవునికి స్తోత్రం.

# 2 మార్చి
**బుధవారం**
ఉపవాస ప్రార్థన దినం

## రాంపూర్

### డొజపావో గ్వైట్ & ఫ్లోరెన్స్ లామ్‌ఉంగ్

క్రీస్తును అంగీకరించిన ఇద్దరూ 7 గ్రామాలకు క్రొత్తగా సువార్త 40 మంది క్రొత్త వ్యక్తులు మన పరిచర్యకు పరిచయమయ్యారు. రాంపూర్‌లో ఆరాధనను నిర్వహించుటకు ప్రభుత్వ అనుమతులు పొందుటలో దైవ కృప. ఏర్పాటు చేసిన యవ్వనస్తుల కూడిక ద్వారా మన యవ్వనస్తులు, ఆత్మీయ వృద్ధి కొరకు వాక్య ప్రాముఖ్యతను అర్థం చేసుకోగలిగారు. 14 రోజులుగా అంతు తెలియని వ్యాధితో బాధపడిన మన మిషనరీ వీరేందర్ నేగీ భార్య సుధేష్ణ నేగీకి, మరణశయ్యపై ఉన్న గంగీకి దైవ స్వస్థత. కొవిడ్-19 లక్షణాల నుండి అనేక మంది విశ్వాసులకు దైవ స్వస్థత. దురాత్మల బారినుండి రాంకీ దేవికి దైవిక విడుదల.

కాషాపథ ప్రాంతంలో ప్రార్థనా హాలును నిర్మించడానికి అవసరమైన అనుమతులు పొందగలగుటకు. నూతన పరిచితులు అందరూ క్రీస్తులోని తమ విశ్వాసాన్ని బహిరంగపరచుటకు ఉన్న అడ్డంకులను జయించుటకు. విశ్వాసంలో జారిపోతున్న తౌ, హేతారామ్, దౌలత్‌రాం పునరుజ్జీవం కొరకు. యవ్వన విశ్వాసులైన - ఐనా దేవి, అర్చన, నగేష్ ఠాకూర్‌కు తగిన ఉద్యోగాలు లభించుటకు. విశ్వాసుల పిల్లలైన- సన్నీనేగీ, ఊర్మిళ, సృజన చక్కని, ఉన్నత విద్యాభ్యాసం కొరకు. మతేర్ని గ్రామంలో హెర్నియాతో బాధపడుతున్న ఛత్రీదేవి, తీవ్ర జ్వరంతో బాధపడుతున్న ఘనశ్యామ్, పైల్స్‌తో బాధపడుతున్న జూన్ మాయ స్వస్థత కొరకు.

## థానేధార్

### ఉంబియాక్ లాల్ & నియాంగ్ ఖాన్మన్

మూడు గ్రామాలకు క్రొత్తగా సువార్త. బహిరంగ సువార్త కార్యక్రమం ద్వారా 160 మంది క్రీస్తు సువార్తను అత్యాసక్తి తో విన్నారు. జారిపోయిన, స్తబ్దంగా ఉన్న విశ్వాసులందరి పునరుజ్జీవం. మన విశ్వాసులైన బిట్టు-సప్న, రాజీవ్- సీమ, శిబు - రాధికను దేవుడు బిడ్డలతో ఆశీర్వదించారు. జలోగ్ గ్రామ నూతన పరిచితురాలైనా లీలావతికి ఉన్న తీవ్ర తలనొప్పికి దైవ స్వస్థత. అవుట్‌రీచ్ ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న చిరు బృంద నాయకులు.

నాన్ఖరి, నర్కండ ప్రాంతాలలో పరిచర్య విస్తరించుటకు. థానేదార్, కింగల్ గ్రామాలలో చర్చ్‌లు నిర్మించటానికి స్థలాల అవసరత. మెహర్ సింగ్, త్వరీ దేవీ, మన సువార్తికుడు హరిందర్ నేగి తల్లిదండ్రుల సమాజంలో పల ుకుబడి ఉన్న ప్రొమీల, విమల మెహతాల రక్షణార్థం. మానసిక ఒత్తిడితో బాధపడుతున్న రాజ్‌పూర్ గ్రామ అంకుష్ స్వస్థత కొరకు.

## 3 మార్చి
గురువారం

### పుట్టిన రోజు
శ్రీమతి జయశీలి ఇశ్రాయేల్ దేవదాస్, పాల్ ఆనందన్, జీవన్ రంజన్ మోహపత్ర, జాన్‌శామ్యూల్, ప్రస్తుత బతిపాని, శ్రీమతి మెర్సీ ఎలిజబెత్ శివశంకరన్, థాంగ్ చిన్ లియన్, వనపర్ల సతీష్ కుమార్, ప్రదీప్, ఖై మిన్ తాంగ్

## పంజాబ్
### మొగ

**వై. జస్టిన్ సరళ్ & ఝాన్సీరాణి**

క్రీస్తు రక్షణ జ్ఞానంలోనికి వచ్చిన ముగ్గురు. నాలుగు గ్రామాలకు కొత్తగా సువార్త. మన అవుట్ రీచ్ బృందం వారు- కచ్చీకిలి, జలాలాబాద్, మతోకే గ్రామాలలో సువార్తను ప్రకటించారు. తీవ్ర వెన్నునొప్పి నుండి గుర్మీత్ కౌర్‌కు, కడుపులో ఉన్న రాళ్ల నుండి బబ్లీబాయి కౌర్‌కు, టైఫాయిడ్ నుండి హర్‌ప్రీత్ కౌర్‌కు, నరాల సమస్య నుండి అజిత్ వాల్ సంఘ హర్‌ప్రీత్ కౌర్‌కు, నిమ్ము వ్యాధి నుండి నుండి కరణ్‌కు, పక్షవాతం నుండి సత్నామ్ సింగ్‌కు, యాక్సిడెంట్ గాయాల నుండి కాలూసింగ్‌కు, పైల్స్ నుండి ప్రవీణ్ కౌర్‌లకు దైవిక స్వస్థత. జారిపోతున్న విశ్వాసుల పునరుజ్జీవం కొరకు. అజిత్‌వాల్, చూడ్‌చాక్, రాయ్ కోట్, ధరమ్ కోట్, బొపారా, బిందెర్ కలన్, కిషన్ పుర, జగ్రోన్, దుడికే గ్రామాలు సువార్త కై తెరవబడుటకు. విశ్వాసులు అందరూ ఆరాధనకు క్రమం తప్పకుండా హాజరు అవుటకు. మద్యపాన ధూమపాన బానిసత్వంలో ఉన్న పరమ్ సింగ్, లవ్ ప్రీత్ సింగ్, కరమ్ సింగ్, మన్‌ప్రీత్ సింగ్, లట్టీ సింగ్, హరన్, కాలా, చింటూ చరణ్ సింగ్, గగన్ దీప్, మజోర్, మింటూ విడుదల కొరకు. జగ్జీత్ సింగ్, ప్రేమ్, మన్ను, లాడీ, రాహుల్, సోనూసింగ్, కేష, షమ్మీ, మిత్త , సున్నేత్, గుర్తేజ్, లక్కీ ఆరాధనకు క్రమంగా హాజరు అవ్వటం లేదు, వారి మారుమనస్సు కొరకు. అజిత్ వాల్ సంఘ బాధ్యతలను మన యవ్వనస్థుల పరిచారకుడైన పియాంత్ సింగ్ స్వీకరించగలుగుటకు. ధరమ్ కోట్ సంఘం స్వయం పోషక సంఘంగా ఎదుగుటకు. సువార్తకు స్పందిస్తున్న- బబ్లి కౌర్, సుక్కబిందర్ కౌర్, గగ్గు, రేఖ కౌర్, ఆర్తి, మత్తు, సన్నీ, జస్వీర్ సింగ్, జస్ప్రీత్ సింగ్ రక్షణార్థం.

4 మార్చి
శుక్రవారం

**పుట్టిన రోజు**

జాన్ బెర్లిన్, తిమ్మేష్, కిషాంత లిమ్మా, దినేష్ మర-య్య, పంసూరి మోష్లిన్

## బటాల

### వల్వి నేతాజీ & కల్పన

స్తుతి క్రీస్తు చెంతకు చేరిన ఏడుగురు, ఐదు గ్రామాలకు క్రొత్తగా సువార్త వివాహమైన 5 సంవత్సరాల తరువాత దేవుడు జ్యోతిని ఒక బిడ్డతో ఆశీర్వదించారు. మన ప్రార్థనలకు జవాబుగా దేవుడు, కోటాల బాజా గ్రామాన్ని సువార్తకై తెరిచారు. కామెర్ల నుండి విక్కీకి దైవ స్వస్థత.

క్రీస్తులోని తమ విశ్వాసాన్ని బహిరంగపరిచిన- అశోక్ శర్మ, మంజు శర్మ, పూజ శర్మ, తిలక్ శర్మ, సోనియా శర్మ, పూనమ్ శర్మ ఆత్మీయ ఎదుగుదల కొరకు. మద్యపాన బానిసత్వం నుండి లఖ్వీందర్ విడుదల కొరకు. ఇటీవల నే భార్యను కోల్పోయిన గుర్వీందర్ ఆదరణ కొరకు. పరిచర్య విస్తరణ నిమిత్తం ఈ ప్రాంతంలో ఒక సువార్తికుని నియామకం జరుగుటకు.

## జైతు

### చిత్తరంజన్ టాండి & తేజస్విత

క్రీస్తును అంగీకరించిన 5గురు. ముక్త్సర్ రోడ్‌లో చిరు ప్రార్థన సమూహాన్ని ప్రారంభించుటకు దైవకృప. క్రీస్తులోని తమ విశ్వాసాన్ని బహిరంగపరచడానికి సిద్ధంగా ఉన్న 10 మంది. మన విశ్వాసి సోనియా ప్రార్థనలకు జవాబుగా, దేవుడు ఆమె అప్పులన్నీ తీర్చుటలో సహాయం చేశారు. మానసికరుగ్మత నుండి జీత్ జల్ గ్రామ సుఖ్ జీత్‌సింగ్‌కు, లివర్ ఇన్ఫెక్షన్ నుండి మందిర్ కౌర్, అమన్ దీప్ కౌర్‌లకు దైవ స్వస్థత. దురాత్మల బారినుండి దబిడిఖన్నా గ్రామ బల్దేవ్ సింగ్ కుటుంబానికి, బిందర్ సింగ్‌కు,చిందర్ కౌర్, సంతోష్ కౌర్‌కు దైవిక విడుదల.

మొట్టమొదటిసారిగా సువార్తను విన్న- మదక్, చాయిన్, వాడా కృష్ణాపుర, కొతే- వడింగా గ్రామస్థుల రక్షణార్థం. బబ్లీ కౌర్ కుటుంబంలో శాంతి నెలకొనుటకు. గోనియాన, అంబేద్కర్ నగర్, హరినో, దేలియావాలి గ్రామాలలో -వెనుతిరిగిన విశ్వాసుల పునరుజ్జీవం కొరకు. రక్త కణుతుల నుండి సోనియా రాణికి, మరణశయ్యపై ఉన్న సత్నామ్ సింగ్‌కు, ఫిట్స్‌తో బాధపడుతున్న గుర్వీందర్ సింగ్, కమల్ జీత్ కౌర్‌ల స్వస్థత కొరకు. మద్యపాన బానిసత్వం నుండి- జస్పాల్ సింగ్, బిందెర్ సింగ్, పరంజీత్, ముఖేష్, కాలాసింగ్, సుఖ్ దేవ్ సింగ్, షేమీ సింగ్, జస్కరణ్ సింగ్ విడుదల కొరకు.

## 5 మార్చి
శనివారం

**పుట్టిన రోజు**

శ్రీమతి తంగమ్మల్ జెబరాజ్, డేవిడ్ పాండింగ్, సునీల్ మాథ్యూ, రవికుమార్, శ్రీమతి స్టెల్లా డేవిడ్ పెరుమల్, శంభునాథ్ నాయక్, లుబిన్ ముర్ము

## హర్యాణ
## జీవన్ నగర్

### ఆలియాకిం జెన & దీపిక

నాలుగు గ్రామాలకు క్రొత్తగా సువార్త. 39 గ్రామాలలో జరిగిన ఫాలోఅప్ కార్యక్రమాలకు దైవాశీస్సులు. రేవారి, చర్కి-దద్రి ప్రాంతాలలోని బాల్మీకి తెగవారు సువార్తను అంగీకరిస్తున్నారు. ఎల్లెనా బాద్ గ్రామ కాలా, అంగ్రేజీ కుటుంబాన్ని, అబూబ్-షేదర్ గ్రామ గోలూను, షేర్ ఘర్ గ్రామ అల్కన్‌లను దేవుడు బిడ్డలతో ఆశీర్వదించారు.

విశ్వాసులందరి ఆత్మీయ ఎదుగుదల కొరకు. అన్ని ప్రాంతాలలోని బైబిల్ స్టడీలు, చిరు ఆరాధన బృందాలు దేవునిలో బలపడుటకు. రేవారి, సుచన్ ప్రాంతాలలో సువార్త విన్న కుటుంబాల రక్షణార్థం. డాబా వాలి సబ్ సెంటర్ ఆరాధనా కేంద్రం పునః ప్రారంభం అవుటకు. సువార్త ప్రకటించబడిన అన్ని గ్రామాలలో చిరు ప్రార్థనా సమూహాలు ఏర్పడుటకు. ప్రేమ్ నగర్, భంగు, సుచన్- కొత్లి గ్రామాలలో చిరు ప్రార్థనా కూడికలు ప్రారంభం అవుటకు. యవ్వన విశ్వాసులు అందరికీ తగిన జీవిత భాగస్వాములు లభించుటకు.

## ఢిల్లీ
## పత్పార్ గంజ్

### పి.జి క్రిస్టఫర్ & మాబెల్

విశ్వాసులను ఆత్మీయంగా వృద్ధి చేయుట కొరకు, 11 గృహ కూడికలు ప్రారంభించుటకు దైవ కృప. కరోనా నుండి ఆనంద్, తిరుపతి, జోనాథన్‌కు దైవ స్వస్థత. మన విశ్వాసి గుడ్డీని దేవుడు ఒక బిడ్డ తో ఆశీర్వదించారు. కళ్యాణ్ పురి సంఘంలో, సంఘ సభ్యుల కమిటీని ఏర్పాటు చేయుట లో దైవ సహాయం.

మన మిషన్ ఫీల్డ్‌లో మరో 13 గృహ సంఘాలు ప్రారంభించగలుగుటకు. నశించిపోతున్న ఆత్మలను పట్ల భారాన్ని విశ్వాసులు అందరూ కలిగి ఉండేలా సంఘం, సంఘం సభ్యులు, వాలంటీర్లు ప్రోత్సహించగలుగుటకు. వెన్నెముక టిబి నుండి రవికి, జీర్ణాశయ టీబీ నుండి ఎలిజబెత్కు ఎడమచేతిలో గాయం నుండి శ్రీ పాల్‌కు, హైపర్ టెన్షన్ నుండి ఆర్యాల స్వస్థత కొరకు.

# 6 మార్చి
ఆదివారం

**పుట్టిన రోజు**
జేమ్స్ అరుల్‌రాజ్. యం.

## రాజస్థాన్
## ఖేర్వారా

### దేవ్జాభాయ్ భోయ & జాముబెన్

క్రీస్తును అంగీకరించిన 30మంది. మన విశ్వాసి మాయకు సుఖప్రసవం. తీవ్ర కడుపు నొప్పి నుండి జూమాలి కేవడీకి, ఊబకాలు వ్యాధి నుండి పప్పు హకారీకి దైవ స్వస్థత. రంగేలా గ్రామ గోవింద్‌కు బి.ఇడి. లో సీటు దొరుకుటకు దైవ సహాయం.

విశ్వాసంలో జారిపోతున్న లక్ష్మణ్, రాజు, రమేష్, కడువ, దబీచా గ్రామ సవిత, బల్దియా గ్రామ నవీన్ పునరుజ్జీవం కొరకు. కాలు మీద ట్యూమర్‌తో బాధపడుతున్న సవిత, అనూషి; కాళ్ళపై గాయాలతో బాధపడుతున్న సురత్త గ్రామ ప్రభుభాయ్, హృద్రోగంతో బాధపడుతున్న భారుతీ గ్రామ గుండ్‌మాల్, మానసిక రుగ్మతతో బాధపడుతున్న బర్క పానీ గ్రామ బడీ, టిబితో బాధపడుతున్న లక్ష్మణ్ పుర గ్రామ ధూలా, చెవిటి- మూగవాడైన గోరాదా గ్రామ గోవింద్ స్వస్థత కొరకు.

## రాజస్థాన్ రీజియన్

### అమీర్ ఖాన్ దిగల్ & నిరోల

క్రీస్తును అంగీకరించిన ఇద్దరూ, 8 గ్రామాలకు కొత్తగా సువార్త. మన మిషనరీ రాజు నాయక్ ఆరోగ్యం మెరుగుపడుతోంది. రాయ్ సిక్కులు సువార్తకు స్పందిస్తున్నారు. ఆల్వార్ హోంలోని 52 మంది పిల్లలు అందరూ చక్కగా చదువుకుంటున్నారు. జారిపోతున్న అనూప్‌ఘర్ విశ్వాసియైన లాలూ పునరుజ్జీవం. దురాత్మల బారి నుండి పహోట ఫీల్డ్‌కు చెందిన రాజ్‌బాలకు దైవిక విడుదల. పహోట ఫీల్డ్ మిషనరీయైన సత్యప్రకాష్ కు కొవిడ్'19 నుండి స్వస్థత.

సంగారియ, అనూప్ ఘర్, తపుకారా ఫీల్డ్‌లలో చర్చిలను నిర్మించడానికి స్థలాలు కావలసి ఉన్నది. ఆల్వార్ హోం సీనియర్ విద్యార్థులైన- కపిల్, రాజా, అజిత్, అమర్ విజయ్‌లకు తగిన ఉద్యోగాలు లభించుటకు. సంఘ పెద్దలు తమ తమ సంఘాల కార్య నిర్వహణా బాధ్యతలను తీసుకొనుటకు. అన్ని సంఘాలలో చర్చి కమిటీలను ఏర్పాటు చేయగలుగుటకు.

## ఉదయ్ పూర్

### ఆశిష్ కుమార్ & సవితా దేవి

8 గ్రామాలకు క్రొత్తగా సువార్త. మన స్థానిక సువార్తికుడు మోహన్ భాయ్ వివాహాన్ని క్రైస్తవ పద్ధతిలో నిర్వహించుటకు దైవ కృప. దురాత్మ బారి నుండి సంగీతకు దైవిక విడుదల. కొవిడ్-19 నుండి మన స్థానిక సువార్తికుడు ఆనందీ భాయ్‌కు స్వస్థత.

అవెూద్, ఓజ్ఞ, బడాలియా గ్రామాలలోని విశ్వాసులు కొరకు కొత్త సంఘాలను ప్రారంభించగలగుటకు. కరేల్ ప్రాంతంలో వెనుదిరిగిన విశ్వాసుల పునరుజ్జీవం కొరకు. మకడాడే గ్రామంలో త్వరగా చర్చిని త్వరగా నిర్మించగలగుటకు. కుష్టువ్యాధి నుండి నారాయణభాయ్ స్వస్థత కొరకు.

## 7 మార్చి
సోమవారం

### పుట్టిన రోజు

గిల్బర్ట్ విలియమ్స్, సాలొమోన్ జ్ఞానశేఖర్, టోంగ్ ఖోం లున్ కిప్‌జెన్, జాన్ అరుల్‌రాజ్, టోంగ్‌మిన్ థాంగ్ కిప్‌జెన్, లియాన్‌బియాక్‌నెమి సింగ్

## సంగారియ

### పౌలస్ బర్జో & బినీత టొప్పో

2 గ్రామాలకు క్రొత్తగా సువార్త. అలీపురాలో శ్యామ్‌లాల్, కిరణ్ కుటుంబాలు పరిచర్యకై క్రొత్తగా పరిచయమయ్యాయి. కడుపులో రాళ్ళు నుండి హతియా వాల్ గ్రామ బాల్తేజ్‌కు స్వస్థత. దురాత్మ బారి నుండి అలీపుర గ్రామ సుమన్‌కు, మద్యపాన బానిసత్వం నుండి ఓం ప్రకాష్, జగదీష్‌లకు దైవిక విడుదల.

నగరాన గ్రామ జ్యోతికి, రాజు, రాకేష్, కాలు, దోదేవాల గ్రామ మంజులనే యవ్వన విశ్వాసులకు తగిన జీవిత భాగస్వాములు లభించుటకు. లుగడ్ సింగ్, సందీప్ మద్యపానాన్ని విడవగలుగుటకు. పిత్తాశయ సమస్యతో ఉన్న నగ్రానా గ్రామ ప్రకాష్ కొరకు, లివర్ ఇన్ఫెక్షన్‌తో ఉన్న షాదుల్ షహర్‌లోని జగదీష్ కుమార్‌కు, తీవ్ర వెన్నునొప్పితో బాధపడుతున్న నగ్రానాలోని కుల్వీందర్ కౌర్ స్వస్థత కొరకు.

## ఉత్తరప్రదేశ్
## గోండా

### ఓం ప్రకాష్ గుప్తా & తుంపా చౌదరి

మన హాస్టల్ శ్రేయోభిలాషియైన రెవ. డాన్ గారు, మన హాస్టల్లోని పిల్లలందరికీ నూతన సంవత్సర కానుకగా దుప్పట్లను బహూకరించారు. బస్తి, గోండా, బి.కే.టి అనే మూడు ఫీల్డ్‌ల సంఘ పెద్దలకై నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి దైవ ఆశీస్సులు. మూడు గ్రామాల్లో నిర్వహించిన ఔట్రీచ్ కార్యక్రమం అనేకులకు ఆశీర్వాదకరంగా అయ్యింది. హాస్టల్ పిల్లలందరి సమగ్రాభివృద్ధికై నిర్వహించిన ప్రత్యేక విద్యా కార్యక్రమం విజయవంతం అయ్యింది. నూతన పరిచితుడైన మోర్యా తెగకు చెందిన విద్యారాం దినదినం దైవవాక్యంలో వృద్ధి చెందుతున్నాడు.

బోర్డు పరీక్షలకు సిద్ధపడుతున్న హాస్టల్ విద్యార్థులందరి కొరకు. తరచుగా సువార్త ప్రకటించబడుతున్నా కేవలం ఒక్క కుటుంబమే క్రీస్తు చెంతకు చేరిన-సంభుతారా, తిల్కాయ్, భలూ, కుకుర్భొకువ గ్రామాల పరిచర్యలో పురోగతి సాధించుటకు.

**8 మార్చి**
**మంగళవారం**

**పుట్టిన రోజు**
హహుయేల్ లిమ్మా, రాణి ఉర్నవ్

## ఝున్ ఝూక్

### సమరేంద్ర సింగ్ &సుష్మిత

కీస్తు రక్షణా జ్ఞానం క్రిందకి వచ్చిన 9 మంది. 12 గ్రామాలకు క్రొత్తగా సువార్త. బహదూర్ పూర్‌లో క్రీస్తును అంగీకరించిన 2 కుటుంబాలు. బిచువాలి గ్రామంలో నిర్వహించిన సత్సంగ్ కార్యక్రమానికీ, భోలా నగర్ చర్చిలో నిర్వహించిన సువార్తికుల శిక్షణా కార్యక్రమానికి దైవ ఆశీస్సులు. ప్రాణాంతక యాక్సిడెంట్ నుండి డోబోలీ గ్రామ అగస్టీన్ అనే విశ్వాసికి, ముస్డేరా గ్రామ వినోద్ కుమార్‌కు, రసూలాబాద్ గ్రామ రాజాకు దైవ కాపుదల. సుర్ శిషి, అకోడి-య గ్రామాల ఆరాధనకు అనేకమంది క్రొత్త ఆశావాహులు హాజరవుతున్నారు. మన సంఘ పెద్దలైనా- అఖిలేష్ ,రామచంద్రలు ఎంతో ధైర్యంతో ఇరుగుపొరుగు వారికి దైవ వాక్యాన్ని పంచుతున్నారు.

మాయాపూర్ సత్సంగ్ కార్యక్రమానికి హాజరైన వారందరి రక్షణార్థం. అజయ్ పాల్, కుష్బూ, షీమ, నిషా, రీనాబీ రూరా గ్రామ అబ్‌దేష్ మారుమనస్సు కొరకు. ఆరాధనకు వస్తున్న సుశీలను అడ్డుకుంటున్న ఆమె భర్త మారుమనస్సు కొరకు. బ్రెయిన్ ట్యూమర్ నుండి జానకికు, టైఫాయిడ్ నుండి బిపిన్‌కు, ఉదర సంబంధ సమస్య నుండి పుష్పేందర్‌కు, క్యాన్సర్ నుండి నరేష్ స్వస్థత కొరకు.

## కాన్పూర్ రీజియన్

### శ్రీనివాసన్ &షీబా. జి. చంద్ర

క్రీస్తు చెంతకు చేరిన 8 మంది. 44 గ్రామాలకు క్రొత్తగా సువార్త. బస్తీ, రణియ, బిండ్కిలలో నిర్వహించిన సంఘ పెద్దలు కూడికలకు దైవాశీస్సులు. శ్యామ్ సుందర్ బెయిల్‌పై జైలు నుండి విడుదల అయిన వెనువెంటనే, చర్చిలో ఆరాధనను తిరిగి ప్రారంభించుటకు దైవ సహాయం. ఈ సంవత్సరం, అన్ని ఫీల్డ్‌లకు సండేస్కూలు వనరులను అందించుటకు దైవ కృప. క్లస్టర్ స్థాయిలలో సంఘ పెద్దలు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించి, వారిని ప్రభావితం చేయడం వలన, ఆయా సంఘ పెద్దలు, తమ తమ సంఘ బాధ్యతలను తీసుకోవడానికి సమాయత్తం అయ్యారు. ఖేర్గేకాపూర్వ సువార్తికుడు రాజేంద్ర బాబు కుమారుడైన యోగేష్‌కు పక్ష వాతం నుండి స్వస్థత.

బిల్హౌర్, తూండ్ల ప్రాంతాల్లో నిర్వహించనున్న సంఘ పెద్దలు కూడికలు ఆశీర్వాదకరం అవుటకు. జారిపోతున్న విశ్వాసుల పునరు-జ్జీవం కొరకు. భాగ్యనగర్, బి. కే.టి., హసేరన్, రణియ, సికింద్రా ప్రాంతాలలో అతి కొద్దిమంది విశ్వాసులే ఉంటూండగా, అక్కడి పరిచర్యలో పురోగతి సాధించుటకు.

## 9 మార్చి
**బుధవారం**
**ఉపవాస ప్రార్థన దినం**

**పుట్టిన రోజు**

శ్రీమతి వసంత స్టెల్లా ఇమ్మానుయేల్, శ్రీమతి పొన్నుతాయ్ జ్ఞానసుందరి ఆర్థర్, డేవిడ్, ప్రవతి మణి వినోద్‌కుమార్

## సికంద్రా భాగ్య

### పొన్నుసామి & చిత్ర

ఇంగ్వారా గ్రామంలో క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. నాలుగు గ్రామాలకు కొత్తగా సువార్త. క్లస్టర్ స్థాయి శిక్షణా కార్యక్రమాలకు దైవాశీస్సులు. కొవిడ్-19 నుండి నందలాల్‌కు, చర్మ సమస్యల నుండి మనోజ్‌కు దైవ స్వస్థతలు.

దిబియాపూర్ సువార్తికుడు అశోక్ కుమార్ ముంగిసాపూర్ సువార్తికుడు గురుగోపాల్, శాండల్‌పూర్ సువార్తికుడు వేద్ ప్రకాష్, ఫఫుండ్ సువార్తికుడు రాకేష్ చంద్ర, ఔరైయ సువార్తికుడు సిద్ధార్థ్‌లు మరియు వారి కుటుంబాల కొరకు. అనంతపూర్‌లోని సోను, జైతాపూర్‌లోని మీనాలుబీ, హర్నీ పూర్- పైసాపూర్‌లలోని ఇతర ఆశావాహ విశ్వాసులూ తమ విశ్వాసాన్ని బహిరంగపరచుటకు. అనంతపూర్ సంఘంలో శాంతి నెలకొని, విశ్వాసు లందరూ ఒక్క చోటే ఆరాధనకై సమకూర్చబడుటకు. కిడ్నీలో రాళ్లతో బాధపడుతున్న పూర్వమాల్ హండ్‌లోని పూపల్ ముంగిసాపూర్‌లోని లాడ్లీ స్వస్థతల కొరకు. ఆరాధనకు హాజరవడానికి ఉన్న అడ్డంకులను సాహెబ్ పూర్‌లోని బితౌలీ అధిగమించుటకు.

## మధ్యప్రదేశ్

## పన్నేమల్

### భాగ్ సింగ్. ఎం. & వసావా యెమన్

క్రీస్తును అంగీకరించిన ఒక వ్యక్తి, మూడు గ్రామాలకు క్రొత్తగా సువార్త, 7 గ్రామాల్లో నిర్వహించిన ఔట్రీచ్ కార్యక్రమం విజయవంతం, తద్వారా అనేకమంది సువార్తను ఆసక్తిగా విన్నారు. కొత్తగా మూడు కుటుంబాల వారు మన ఆరాధనకు హాజరవుతున్నారు. పాము కాటు నుండి బలరాంకు దైవ కాపుదల. మరణశయ్యపై నుండి సోనీభాయ్‌ను దేవుడు స్వస్థ పరిచారు.

క్రైస్తవ వివాహాలకు హాజరవుతున్న అన్యజనుల రక్షణార్థం. తన క్రైస్తవ విశ్వాసం వలన కుమారుని నుండి వ్యతిరేకతను ఎదుర్కొంటున్న మన నూతన విశ్వాసి జహాలీ బాయి. జీవ-నోపాధి కొరకు వలస వెళ్ళిన విశ్వాసులు క్రీస్తులో స్థిరంగా నిలబడుటకు. దురాత్మ బారి నుండి రఘునాథ్ విడుదల కొరకు. నాలుకపై కణితి నుండి సుఖీకి స్వస్థత కలుగుటకు.

## 10 మార్చి
గురువారం

**పుట్టిన రోజు**

సెల్వకుమార్, ప్రమీల సోరెన్, శ్రీమతి షర్మిల సతీష్

## థూల్ కోట్

### ఇస్సాక్ & సీత

నజరాబాద్ అనే గ్రామానికి క్రొత్తగా సువార్తను అందించాం. రానున్న రోజుల్లో ఔట్రీచ్ పరిచర్య నిర్వహించాలనుకుంటున్న దోండ్ గ్రామంలో కొన్ని నూతన పరిచయాలు ఏర్పడ్డాయి. స్వస్థత కూడికలో పాల్గొన్న సంగీత, కాలాలకు స్వస్థత చేకూరింది. కమల్ తేడాలో నిర్వహించిన ఒక కుటుంబం కార్యక్రమంలో, 50 మంది మొట్టమొదటిసారిగా సువార్తను విన్నారు. సంతోష్ అనే కేడా గ్రామస్థుడు సువార్తను అత్యాసక్తి తో విన్నాడు.

మన సువార్తికులైన సుభాష్, కేంధ లాల్ లు అవుట్ రీచ్ పరిచర్యను ప్రభావవంతంగా చేయుటకు. మన ఔట్‌రీచ్ ప్రాంతాలైన నగర్‌వాడి, అంబా గ్రామాలలో ఫలవంతమైన పరిచర్య కొరకు.

## ఖాల్వ

### బినీత్ ప్రసాద్ బర్దన్ & ఆమోజిత

క్రీస్తు అంగీకరించిన 11 మంది. 4 గ్రామాలకు క్రొత్తగా సువార్త. తీవ్ర జ్వరం నుండి చిక్తలాయి గ్రామ శాకారాంకు, తీవ్ర అనారోగ్యం నుండి జమ్దధ్ గ్రామ అలోక్ లాల్‌లకు దైవ స్వస్థత. ఎలుగుబంటి దాడి నుండి ధామ గ్రామ రాంలాల్ కుటుంబం అంతటికీ, విష సర్పం నుండి రామ్‌బతి కుటుంబమంతటికీ దైవ కాపుదల. సువార్త వ్యతిరేకియైన "బాగా మా" గ్రామ సుఖ్‌రాంక్రీస్తును అంగీకరించాడు.

చిక్ తాలాయి గ్రామంలో మన సంఘ పెద్ద శాఖారాం ఇచ్చిన స్థలంలో ఎటువంటి వ్యతిరేకతలూ ఎదురవ్వకుండా చర్చిని నిర్మించగలుగుటకు. ఆరాధనకు హాజరవడానికి వస్తున్న అవరోధాలను గర్భేది గ్రామ మంగీలాల్ అధిగమించుటకు. మద్యపాన, ధూమపాన బానిసత్వం నుండి చర్క గ్రామ తోతారామ్ మరియు జందాద్ గ్రామ శ్యామల, సురేష్‌ల విడుదల కొరకు. కోవిడ్ నుండి హాస్టల్ పిల్లలైన సాగర్, వైష్ణవి సంపూర్ణ స్వస్థత కొరకు.

## 11 మార్చి
శుక్రవారం

**పుట్టిన రోజు**

అసిర్ సెల్వరాజ్, ప్రవీణ్ దాస్, సతికంట పరిచ్ఛ

## ఖర్గోన్

### హాబెల్ హెబ్రోన్

క్రీస్తును అంగీకరించిన 14మంది. 12 గ్రామాలకు క్రొత్తగా సువార్త బేగోవాలా గ్రామంలో చిరు ప్రార్థనా బృందాన్ని ప్రారంభించుటకు దైవ కృప. వాంతులతో బాధపడుతున్న న్యానగర్ గ్రామ నానారాంకు దైవ స్వస్థత. ఇచ్ఛాపురకి చెందిన సురేష్ భాయ్‌ని దేవుడు బిడ్డతో ఆశీర్వదించారు. సువార్త వ్యతిరేకియైన భరత్ భాయ్‌ను దేవుడు దర్శించగా, ఆయన తన విశ్వాసాన్ని బహిరంగపరిచారు.

సువార్త అవరోధకుల నుండి సువార్తికుల కాపుదల కొరకు. భింగోరా, ఘూటి, గవ్ల ,చోటా ఖర్గోన్, మోరానియా, గోటానియ, సాల్ఖేడా గ్రామాలలో కొత్తగా ప్రార్థనా కూడికలు నిర్వహించుటకు. మూర్ఛవ్యాధి నుండి సంగీతకు, పక్షవాతం నుండి నావల్ సింగ్ స్వస్థత కొరకు. దురాత్మల బారి నుండి రేష్మ, లడ్కీ బాయి, సంగీత, రాకేష్ భాయ్ విడుదల కొరకు.

## పల్

### మహేంద్రన్ పుష్పం

క్రీస్తు అంగీకరించిన 8మంది. 12 గ్రామాలకు కొత్తగా సువార్త. దురాత్మల బారి నుండి రీనాకు దైవిక విడుదల. మరణశయ్యపై ఉన్న నారన్‌కు, ఇంటి కప్పుపై నుండి కింద పడ్డ రామాబాయికు దైవ స్వస్థత.

పాలోనలో సువార్తను వ్యతిరేకిస్తున్న వారి రక్షణార్థం. వెనుదిరిగిన విశ్వాసులైన– హల్దిరాం, పూంతి భాయ్, జైన, సుభాష్, రమేష్ కాళీ భాయ్ పునరుజ్జీవం కొరకు. మన విశ్వాసి రామదాసుకు పిల్లలు కలగాలని. పక్షవాతం నుండి నారాయణ స్వస్థత కొరకు.

## చిరియా

### ఎగలైవన్ జేమ్స్ & బెరిల్

9 గ్రామాలకు క్రొత్తగా సువార్త. దురాత్మ బారి నుండి మార్కాడి గ్రామ ప్రజలకు దైవిక విడుదల. మెడ పైన ఉన్న సెగ గడ్డ నుండి నూతన ఆశావాహుడు (సీకర్) మాలిక్‌కు దైవిక స్వస్థత.

కాళీగ్రాం, రాజ్‌పూర, రత్నపుర, కుసుంబియా, మన్కారియ, బాల్వద్, నియాన్ కాడి గ్రామాలు సువార్తకై తెరవబడుటకు. తన భార్య ఆరాధనకు హాజరవ్వకుండా అడ్డుకుంటున్న సుకుల్ భా-య్ రక్షణార్థం. మూగ చెవిటి వాడైన మనోజ్, నరాల బలహీనతతో ఉన్న అర్పిత స్వస్థతల కొరకు.

## 12 మార్చి
శనివారం

**పుట్టిన రోజు**
శ్రీమతి షైనీ కింగ్స్లే

## జార్ఖండ్
### ఆమ్రపాడ

బెన్హర్ & మేరీ ఝాన్సీ రాణి

క్రీస్తును అంగీకరించిన 34 మంది. నిర్వహించిన రాత్రి అవుట్ రీచ్ కార్యక్రమం వలన, మొట్టమొదటిసారిగా 335 మంది సువార్తను విన్నారు. ప్రమాదకర యాక్సిడెంట్ నుండి కిర్త గ్రామ కళ్యాణ్ సోరెన్కు, అగ్ని ప్రమాదం నుండి డోగ్రో చర్చి సంఘ పెద్ద కుమారుడైన ఆంటోనీ ముర్ముకూ దైవ కాపుదల.

నిద్రలేమి, మాట్లాడలేకపోతున్న- తాటి సంఘ పెద్దయైన మున్నీ మరాండీ స్వస్థత కొరకు. జోరాసిమల్ బటీ కండూర్ సంఘాలలో ఉన్న అపార్థ స్పర్థలు తొలగిపోవుటకు. బర్హోహ గ్రామ నరేష్ హన్సడ, భాగా పద గ్రామ బుద్ధిసర్, భాగా గ్రామ సున్ ముని హెమ్రోన్ రక్షణార్థం. హాస్టల్ పిల్లలందరి శారీరక, ఆత్మీయ ఎదుగుదల కొరకు

### బడిటోల

జీవన్ రంజన్ & స్నిగ్ధ

క్రీస్తును అంగీకరించిన 32 మంది. పహార్పూర్, ఝుబ్రి, లారాఘుటులలో చర్చి నిర్మాణ పనులు సజావుగా కొనసాగుతున్నాయి. కళ్యాణ్ పూర్ గ్రామంలో ఒక కుటుంబం క్రీస్తును అంగీకరించింది. దరియాపూర్ గ్రామంలో నిర్వహించిన సంఘ పెద్దల కూడిక అనేకులకు ఆశీర్వాదకరం అయ్యింది.

దల్దాలి చర్చి నిర్మాణం విజయవంతంగా పూర్తి అవుటకు. మార్చి 2022న దల్దాలి గ్రామంలో నిర్వహించనున్న క్షేత్రస్థాయి కూడికలు ఆశీర్వాదకరమవుటకు. ఆశన్పని, ఇలక్కి, సిగ్నటన్, కుసుమ్, భోగ్నాది గ్రామాల అవుట్రీచ్ పరిచర్యలో పురోగతి లభించుటకు. టిబి, టైఫాయిడ్ నుండి లక్ష్మీపూర్ గ్రామ సంఘ పెద్ద సాయి మన మరాండీకి మలేరియా నుండి జయంతి టుడులకు స్వస్థతలు కలుగుటకు.

## 13 మార్చి
ఆదివారం

**పుట్టిన రోజు**
హౌతోయ్ అచుమి, యేసుప్రకాష్

## కడువ సంతాల్ ఎల్ టి ఐ

### సుందర్ దురై & మెల్బిన్

క్రీస్తును అంగీకరించిన 19 మంది. రెండు గ్రామాలకు కొత్తగా సువార్త. "ఆత్మీయ వరాలు" నేపథ్యంలో నిర్వహించిన నాయకుల శిక్షణా కార్యక్రమం 104 మంది సువార్తికులకు ఆశీర్వాదకరమయ్యింది. ఫ్రాక్చర్ నుండి పాల స్ హన్సడక్‌కు, మానసిక రుగ్మత నుండి మేరీ హెమ్బ్రోన్‌కు దైవ స్వస్థత.

ఈ ఫీల్డ్‌లోని 39 సంఘాలకూ అనేక కుటుంబాలు జత కలువుటకు. ఈ నెలలో నిర్వహించనున్న "వార్షిక మేళా" కొరకు. ఎల్‌టిఐ లో జరుగుతున్న నిర్మాణ పనులు త్వరగా పూర్తి అవుటకు. ఈ ఫీల్డ్‌లో సామూహిక ఉజ్జీవం వచ్చుటకు.

## పత్నా

### కెన్నెడీ సింగ్ & లింతోయ్ బి

క్రీస్తును అంగీకరించిన 7గురు. 5 గ్రామాలకు క్రొత్తగా సువార్త. టైఫాయిడ్ నుండి అంజలీ ముర్మూకు, మలేరియా నుండి దీపాలి బెస్రా, అనితకు, పక్షవాతం నుండి సిరిల్ సొరెన్‌కు దైవ స్వస్థత. దోమోతోలా, కోకోరో, ఝుమర్ బంద్, సిమల్ డప్, బారామసియ గ్రామాలలో చర్చిల నిర్మాణార్థం స్థలాలు విరాళంగా ఇవ్వబడ్డాయి. తప్పుడు బోధనల ప్రభావాలకు తావివ్వకుండా ఉంటున్న, ఝుముర్ బంద్, కేశరో ప్రాంతాల సంఘాలవారు.

బోనీ దంగల్, శ్రీరాంపూర్ ప్రాంతాలలో సంఘాలు ఏర్పడుటకు. ఖేయర్‌బని గ్రామ సాంసన్ మరాండీ, క్రిష్టోటుడు కుటుంబాల రక్షణార్థం. కిస్కు –సునీతలకు దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు. పార్కిన్‌సన్ వ్యాధి నుండి షిలాస్ టుడుకు, పక్షవాతం నుండి మజ్దిహ గ్రామ బందోక్ ముర్ము, సంజాలీ ముర్మూలకు, కిడ్నీ సమస్య నుండి ఇమ్మానియేల్‌కు స్వస్థత కొరకు.

## ఆత్మహత్యలను ప్రేరేపించే దురాత్మ పారిపోయింది.

కర్ణాటక రాష్ట్ర అనంతపూర్ రీజియన్‌లోని చీల పాతూరు ఫీల్డ్‌కు చెందిన నరసమ్మకు తన ఇంటిలో ఎల్లప్పుడూ ఆత్మహత్య చేసుకోమని ప్రేరేపించే స్వరం వినపడుతూ ఉండేది. ఆ స్వరం ఆమెకు తన ఇంటిలో మాత్రమే వినపడేది, బయట వేరెక్కడా వినబడేది కాదు. ఆమె, మన మిషనరీలకు ఈ విషయాన్ని వివరించగా, వారు ఆమె ఇంటిని దర్శించి, ప్రత్యేక ప్రార్థనను నిర్వహించారు. తదనంతరం ఆ స్వరం ఇక ఎప్పటికీ నరసమ్మకు వినపడలేదు, ఆమె యేసుని రక్షకునిగా అంగీకరించింది. హల్లెలూయ.

**14 మార్చి**
**సోమవారం**

**పుట్టిన రోజు**

శ్రీమతి ఎలిజబెత్ డేవిడ , వ్యాసుబాబు, శ్రీమతి వుంగ్ తియాంగ్‌చింగ్ తాంగ్, బిరాలి లీటాబెన్

## సంతాల్ దుమ్కా రీజియన్

### కుమార్‌వేల్ మరియాల్

క్రీస్తు అంగీకరించిన 88 మంది. 89 గ్రామాలకు క్రొత్తగా సువార్త. కొవిడ్ 19 నుండి అనేకమంది విశ్వాసులకు స్వస్థత. పంటల పండుగ ఘనంగా జరుపుకున్న అన్ని సంఘాలవారు. పశ్చిమబెంగాల్లోని అనేక గ్రామాలను సువార్త కై తెరువబడ్డాయి.

రాణేశ్వర్, నాలా, మసలియా ఫీల్డుల పరిచర్యలో పురోగతి లభించుటకు. చిరు సంఘ నాయకుల శిక్షణ ఆశీర్వాదకరం అవుటకు. నిర్వహించనున్న "ప్రాంతీయ మేళా" కార్యక్రమం కొరకు. వెన్నెముక సమస్యతో బాధపడుతున్నా మన మిషనరీ ప్రదీప్ ముషారీకు, ఊబకాయంతో బాధపడుతున్న సంతోని పాణీల స్వస్థతల కొరకు.

## సుందర్ పహారీ

### డానియల్ ధన సింగ్ & సువీల జ్ఞానప్ప

క్రీస్తును అంగీకరించిన ముగ్గురు. 11 గ్రామాలకు క్రొత్తగా సువార్త. పాము కాటు నుండి మాన్యూల్‌కు దైవ కాపుదల. ఛాతీనొప్పి నుండి బజిరి గ్రామ శ్యామ్ హెమ్రోన్‌కు, సెరిబ్రల్ మలేరియా నుండి చందన గ్రామ తొలగో కిస్కు కు, ఫ్రాక్చర్ నుండి కుసుంబ గ్రామ మేరు సొరెన్‌కు, రక్తహీనత నుండి చంద్రాదిహ్ గ్రామ మరియమ్ ముర్మూలకు దైవ స్వస్థతలు.

సరౌని సంఘంలో తగిన సంఘ పెద్దల నియామకం జరుగుటకు. యాక్సిడెంట్‌లో తలకు గాయాలైన రస్కో గ్రామ జియోధన్‌కు, రక్తహీనతతో బాధపడుతున్న రాజాబిత గ్రామ సలోమి ముర్మూకు, చెవిటివాడైన బబ్రి గ్రామ బాబూరావ్ హెమ్రోన్‌కు, పక్షవాతంతో బాధపడుతున్న తెస్సారియ గ్రామ రాణికిస్కూ స్వస్థత కొరకు. కుసుంబ, సుందర్ పహారీ, బరియాపూర్, గ్రామాల చర్చిల నిర్మాణం విజయవంతంగా పూర్తి అవుటకు. సువార్తతో– మస్పద, అంబలి, అసలీ పద, సబాయికుడి, దుమర్తారి, బస్జోడి, సాగర్‌పూర్, లవ్దాన, రోగ్దా, జమ్డిహా, కాల్మా, గాయ్చుల్, లంగ్రాది గ్రామాల ను చేరగలుగుటకు.

## 15 మార్చి
మంగళవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి అరుణ కింగ్స్‌లే, స్టాలిన్ జీవ, శ్రీమతి ఏంజెలిన్ వసంతి ఎలగ్రెవన్, హిజం కెన్నెడి సింగ్, రాజన్

# తెలో

## పాల్ రాజ్ జేబ & జ్యోతి

స్తుతి క్రీస్తును అంగీకరించిన 22 మంది కొర్దియా సంఘ ప్రతిష్టాపనా కార్యక్రమానికి దైవాశీస్సులు. 450 మందికి ఆశీర్వాదకరమైన క్షేత్రస్థాయి కృతజ్ఞతా కూడిక. దురాత్మ బారి నుండి ముర్గా గ్రామ బీటీ ముర్మూకు దైవిక విడుదల. మరణశయ్య నుండి ఓర్ బతోల్ గ్రామ మంజిలి ముర్మూకు, మలేరియా నుండి బాల్ సంగియ గ్రామ సురాయ్ హెమ్రోన్‌లకు దైవ స్వస్థత.

దుమ్రిలో నిర్వహించిన క్షేత్రస్థాయి కూడిక ఆశీర్వాద కారం అయ్యింది. సువార్తను అత్యాసక్తితో విన్న బోస్నియా బెర్డోర్, బస్కో, బరోమసియా రక్షణార్థం. కామెర్ల నుండి ఖేర్వా గ్రామ మర్సీలా మారాండీకి, నరాల సమస్యతో బాధపడుతున్న పత్లోహర గ్రామ రోస్మీలా ముర్మూకు, హాబెల్ బిడ్డ కొరకు, కిండువా గ్రామ హాబెల్ ముర్ము, హాప్నా ముర్ము, పక్షవాతంతో బాధపడుతున్న పత్లోహర గ్రామ పొర్మి హన్సడక్, పత్తర్ ఘాట్ గ్రామ డేవిడ్ హెమ్రోన్, బగ్మండి డ్రామా లలితమ్మ మరాండి, ఫిట్స్‌తో బాధపడుతున్న తారాపూర్ గ్రామ బెంజమిన్ ముర్ము, మంగ్రూ గ్రామ సునీల్ హన్సడక్, తారాపూర్ గ్రామ కాలేబ్ మారండి, టీవీతో బాధపడుతున్న లాడుగంజి గ్రామ సామ్సంగ్ మారండీల స్వస్థతల కొరకు.

# జగన్నాథపూర్

## గణేష్ & సుమతి

ఫాలోఅప్ పరిచర్య, విశ్వాసులను వ్యక్తిగతంగా కలవడం- పరిచర్య పురోభివృద్ధికి సహా-యకరం అవుతున్నాయి. 3 గ్రామాలకు కొత్తగా సువార్త. యాక్సిడెంట్ కారణంతో మృతిచెందిన మన విశ్వాసి కుమార్తె ,నష్ట పరిహారం కోసం గ్రామస్థులు గురి చేసిన ఇబ్బందిలో దైవసహాయం.

గుడి జోర్దా చర్చి నిర్మాణం, "పుకి పీ" చర్చి కాంపౌండ్ వాల్ నిర్మాణాలు త్వరగా పూర్తి అవుటకు. రగుడ్‌సాయి, గడకేష్న, కలైయా, సీరేసాయి గ్రామాలలోని సువార్త విరోధకుల రక్షణార్థం. రగుడ్ సాయి, సోము పూర్తి గ్రామ విశ్వాసులకు క్రీస్తు విశ్వాసం వలన పంటపొలాల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా ఉండుటకు. ఫీల్డ్ పరిచర్యలో అనేక శ్రమలకు గురి అవుతున్న మన మిషనరీ సురేష్ మాల్టో మరియు ఇతర విశ్వాసుల కొరకు.

## 16 మార్చి
**బుధవారం**
ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**
ఎక్టో చొప్పి, శ్రీమతి అనిమోల్ జాకబ్,
శ్రీమతి అగ్నేస్ ఎబినేజర్ ఎడ్వర్డ్

# పశ్చిమ బెంగాల్
## బాలూర్‌ఘాట్

### హర మోహన్ & సూసమ్మ

క్రీస్తును అంగీకరించిన ఒక వ్యక్తి. నాలుగు గ్రామాలకు క్రొత్తగా సువార్త. బిలైన్ గ్రామ సంతోష్ హస్థ భార్య ఇంటికి తిరిగి రావడంతో ఆ కుటుంబంలో శాంతి నెలకొన్నది. కడుపు నొప్పి నుండి సోనా, శ్రీమతి హెమ్ బ్రోమ్‌లకు, ఛాతి నొప్పి నుండి రూపాలీకి, తీవ్ర అనారోగ్యం నుండి అబోల్ గ్రామ సంఘ పెద్ద నయోనీకి దైవ స్వస్థతలు.

వలస వెళ్లిన విశ్వాసుల కాపుదల కొరకు. ముస్షిపూర్, బస్నాయి, అత్ఖురి, లేతోదంగా, అరక్ దరంగ్, బెల్ఘ, దంగి, డెబ్టోలా, కోక్రం, బిళ్ళద, కాశీపూర్, దురల్ దబ్బా, దుందహర, మక్వ, ఝరాయి, మేనగర్ గ్రామాల పరిచర్యలో పురోగతి లభించుటకు. మదర్ గంజ్ గ్రామ బజన్ హస్థ, రాబిన్ కిస్కు, మనీలా ముర్ముబీతూరి గ్రామ సుజిత్ ముర్ము, ఖతంగ్ గ్రామం సునీరామ్, మాధోపూర్ గ్రామ బిసూనాథ్, ముమిన్‌పూర్ గ్రామ కూల్‌సోరెన్, అజోర్ గ్రామ సూసన్ హస్థ, దరాజ్ పూర్ గ్రామ హోప్నా కుటుంబాల రక్షణార్థం. బలహీన మెదతో ఉన్న మాటీ ముర్ము మూత్రాశయ ఇన్ఫెక్షన్‌తో ఉన్న సోనాల స్వస్థతల కొరకు. మూలహతి గ్రామ దేబు కుటుంబంలో శాంతి నెలకొనుటకు.

## గంగారాంపూర్

### దిహే & చరణి

క్రీస్తును అంగీకరించిన 12 మంది 3 గ్రామాలకు క్రొత్తగా సువార్త. లుకీరామ్ బస్కీ, మంగోల్ హేమ్ బ్రోమ్ కుటుంబాలు సువార్తకు స్పందిస్తున్నాయి. బాలూర్ ఘాట్‌లో నిర్వహించిన నూతన విశ్వాసుల కూడిక, టేకు హత్ - చోగాచీ గ్రామాల్లో నిర్వహించిన సామూహిక ఔట్రీచ్ కార్యక్రమాలకు దైవాశీస్సులు. దురాత్మ బారి నుండి తల మయి సోరెన్‌కు దైవ స్వస్థత.

మన స్థానిక సువార్తికుడు పత్రా ముర్ము , పరిచర్యను ప్రభావవంతంగా చేయుటకు పరిశుద్ధాత్మ శక్తిని పొందుటకు. పానపుకార్ గ్రామంలో చర్చి నిర్మించడానికి స్థలం అవసరం.

### మానసిక ఒత్తిడి నుండి విడుదల

దాద్రా నాగర్ హవేలీలోని ఖాన్వెల్ మిషన్ ఫీల్డ్‌కు చెందిన సమర్వాణి గ్రామస్థులైన మధుబెన్, ఎలీజా బెన్‌లు తీవ్ర మానసిక ఒత్తిడితో జీవిస్తూ ఉండేవారు. తమకున్న ఇబ్బందుల వలన వారు ఇతర కుటుంబ సభ్యులతో సైతం మాట్లాడక దూరంగా ఉంటూ ఉండేవారు. మన వాళ్ళు వారి కొరకు ప్రార్థించగా, దేవుడు వారిని ఆ డిప్రెషన్ నుండి పూర్తిగా విడుదల చేశారు. ఇప్పుడు వాళ్లు దేవుని మహిమపరిచే కుటుంబంగా జీవిస్తున్నారు.

## 17 మార్చి
గురువారం

**పుట్టిన రోజు**

సెల్వరాజ్, సవితా దేవి అషిష్ కుమార్

# సంసి

## దీప్ రత్న & మిథిలేష్

4 గ్రామాలకు క్రొత్తగా సువార్త. 10 గ్రామాల అవుట్ రీచ్ పరిచర్యకు దైవాశీస్సులు. బులాయి కుటుంబం వారు సువార్తకు స్పందిస్తున్నారు. సంచియ గ్రామంలో వెనుదిరిగిన విశ్వాసులు సువార్తకు సహకరిస్తున్నారు. ఖురియాల్ గ్రామ విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల కొరకు. వారి ప్రాంత విశ్వాసులు తమ సంఘ పరిచర్య కార్యక్రమాల అవసరాలను భరిస్తున్నారు. తీవ్ర తలనొప్పి నుండి సునీత హన్సడకు, అనారోగ్యం నుండి జీతూ దీబష్ర్తఅకు, కళ్ళు తిరగడం వలన చెరువులో పడిన మన సంఘ పెద్ద ప్రకాష్ హన్సడ లకు దైవ స్వస్థత.

'వారి' సంఘ పెద్దలైన ప్రకాష్ హన్సడ దేవాశిష్ సోరెన్‌ల కొరకు. చాంద్‌పూర్ సంఘానికి చెందిన అనిల్ ముర్మ్, చొరోల్ మెుని సంఘానికి చెందిన జాకబ్ టుడు, లస్కర్ పూర్ సంఘానికి చెందిన సైమన్ టుడులు సంఘ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనుటకు. టోయతోల ప్రాంతంలో అనేకమంది క్రీస్తును అంగీకరించునట్లు. లస్కర్‌పూర్ విశ్వాసులు మంచి సాక్ష్య జీవితం కలిగి జీవించుటకు. సువార్త అవరోధకుల కారణంగా క్రైస్తవ కార్యక్రమాల నిర్వహణకు అనుమతి లభించని శివ్‌తోల జోగియాపదా, లపొంగ్‌తోల అనే సంతాల్ గ్రామాల కొరకు. 'వారి' ప్రాంతంలోని హెబ్రోన్ కుటుంబాల రక్షణార్థం. బగన్‌తోలా గ్రామ తాలు హెబ్రోన్, ఘోడాతోల గ్రామ చాంద్ మునిలు సువార్తను విని ఉండగా వారి రక్షణార్థం. సుమీ టుడు, లఖన్ టుడు కుటుంబాలలో శాంతి నెలకొనుటకు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న మోడీపూర్ గ్రామ తాలుముర్మ్ స్వస్థత కొరకు.

## తలపైన గడ్డిమోపులో పాము

మహారాష్ట్రలోని బరోది మిషన్ ఫీల్డ్‌కు చెందిన సకారీపద గ్రామంలో గంగీభాయి అనే విశ్వాసురాలు జీవిస్తున్నారు. ఒక రోజు ఆమె అడవికి వెళ్లి తన పశువుల కోసం గడ్డిని కోసి, మోపు కట్టుకుని, ఇతర పనులను చేసుకుంటూ ఉన్నారు. ఇంతలో ఒక పాము ఆ గడ్డిమోపులో చేరింది. అది తెలియని ఆమె ఆ గడ్డిమోపు తలపై పెట్టుకుని ఇంటికి తిరిగి వస్తూ ఉండగా ఆ పాము ఆ గడ్డిమోపులో నుండి బయటకు వచ్చి, ఆమె భుజంపై వేలాడుతూ ఉంది. తీవ్ర భయాందోళనలకు గురైన గంగీబాయి, ఆ గడ్డిమోపును కిందకి విసిరివేసింది. దేవుని మహా కృప వలన, ఆ పాము గడ్డిమోపుతోనే కిందపడిపోయింది. ఆవిధంగా పాము కాటు నుండి దేవుడు ఆమెను కాపాడారు. ఆమె దేవుని ఎంతగానో మహిమ పరిచింది. దేవునికి స్తోత్రం!

18 మార్చి
శుక్రవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి ఇంద్రమ్మ డానియేల్ విజయ్‌రాజ్

## ఇతహార్

### అష్టబన్ ఆదిత్య కుమార్ & మనిసీ కుమారి

క్రీస్తును అంగీకరించిన 9 మంది. 7 గ్రామాలకు క్రొత్తగా సువార్త. మన విశ్వాసులు అన్ని ఆత్మీయ కార్యక్రమాలకూ అత్యాశక్తి తో హాజరవుతున్నారు. బన్స్బేల్, పాన్కురిహటు, హట్మిచడ గ్రామాల ఉపవాస ప్రార్థనలకు దైవాశీస్సులు. మరణ శయ్యపై నుండి లడేయ గ్రామ బాజా సోరెన్‌కు దైవ స్వస్థత. మద్యపాన బానిసత్వం నుండి ఛత్రైట్ గ్రామ సంజయ్ సోరెన్‌కు దైవిక విడుదల.

సువార్త విని ఉన్న సరూప్‌తోల గ్రామ తంబు టుడు, బార్బారియా గ్రామ సుఖ్నాన్ హెమ్రోన్, అమాటి గ్రామ తులసి ముర్ము, ఖుసియా మరి గ్రామ రామ్‌బస్కీ, మంజిలీ సోరెన్, మీరుముర్ము కుటుంబాల రక్షణార్థం. సంఘ పరిచర్యా కార్యక్రమాలన్నిటిలో సంఘ పెద్దలు అందరూ చురుకుగా పాల్గొనాలని. చిరు సమూహ ప్రార్థనా బృందాలు తరచుగా కల సుకుని బైబిల్ పఠనం చేయగలగుటకు. కాలి గాయం నుండి గువాల్పద గ్రామ గణేష్ మరాండీకు, ట్యూమర్ ఆపరేషన్ తరువాత ఛత్రైట్ గ్రామ అదులి ముర్మూకు సైడ్ ఎఫెక్టులు రాకుండుటకు, మూత్రాశయ ఇన్ఫెక్షన్ నుండి లీల్మతి మరాండీల స్వస్థతల కొరకు.

## జంబొని

### ఎఫ్రాయిం మల్లి & ప్రసాంసిత

6 గ్రామాలకు క్రొత్తగా సువార్త. బిన్పూర్ బేల్పహారి ప్రాంతాలలో సామూహిక అవుట్‌రీచ్ కార్యక్రమాలను నిర్వహించుటలో మన జీపు బృందానికి దైవ సహాయం. అవుట్‌రీచ్ పరిచర్య చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న కిష్టాపూర్ గ్రామ ధోనిరాం మరాండీ.

జర్దా జింగా సాలె గ్రామంలో కొత్తగా ఆరాధనా బృందాన్ని ఏర్పరుచుటకు. బైబిల్ స్టడీ కార్యక్రమంలో బైబిల్‌ను పొందిన బిభూతి భూషణ్ ఆత్మీయ ఎదుగుదల కొరకు. కృష్ణ సింగ్, రామచంద్ర సోరెన్, కబిత హన్సడక్, గురుబరి సోరెన్ మరియు దండిఉటు ప్రాంత గ్రామాల వారందరి రక్షణార్థం.

## 19 మార్చి
శనివారం

### పుట్టిన రోజు
శ్రీమతి రేణుమ సదంగి దీప్తిలాల్ మల్లై,
శ్రీమతి డెల్ఫిన్ కింగ్స్లే లివింగ్స్టన్

## చత్తీస్ఘర్
## ప్రతాప్పూర్

### డాన్స్ కుమార్ & నీతు

5 గ్రామాలకు క్రొత్తగా సువార్త. బేకోన, గంగోత్రి ప్రాంతాల విశ్వాసులు క్రమం తప్పకుండా బైబిల్ పఠనం చేస్తున్నారు. క్రైస్తవ్యానికి వ్యతిరేకంగా కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నా, గోండు తెగ వారు సువార్తకు స్పందిస్తున్నారు.

మండ్లే, బేకోన, గంగోత్రి, పక్నీ, సర్వారి గ్రామస్థుల రక్షణార్థం. పరిచర్య చేరని ప్రాంతాలలో సువార్తికుల నియామకం కొరకు. యవ్వన విశ్వాసులు అందరికీ తగిన జీవిత భాగస్వాములు దొరుకుట. గోండుల మధ్య పరిచర్యకై ద్వారాలు తెరవబడుటకు. పక్షవాతం నుండి అనుపమ, అన్ను స్వస్థత కొరకు. సర్వరీ, బీతల్లలో పరిచితులైనవారి రక్షణార్థం.

## లఖన్ పూర్, అంబికాపూర్

### అరుణ్ కుమార్ & సారథి

లిప్రా గ్రామంలో క్రీస్తును అంగీకరించిన 4 గురు. 3 గ్రామాలకు క్రొత్తగా సువార్త. రత్ర, సేమేరా, రాయ్, సిత్కలో గ్రామాల ఆరాధనకు అనేక మంది హాజరవుతున్నారు. అవరోధాలను మధ్య ఆగిపోయిన కర్సురా గ్రామ ఆరాధన పునఃప్రారంభం.

దురాత్మ బారి నుండి సుఖ్లాల్ కుటుంబానికి దైవిక విడుదల. బలహీన కాలితో ఉన్న అల్బినుష్ స్వస్థత కొరకు. నిర్వహించనున్న మేళా కొరకు. గత కాలంలో చర్చి నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చి, నేడు ఆరాధనకు అనేక విధాలుగా ఇబ్బందులు కల్పిస్తున్న రత్రా గ్రామ జారి పోయిన విశ్వాసి కొరకు.

### దురాత్మ త్రోసి వేయగా, దేవుడు లేవనెత్తారు.

కర్ణాటక రాష్ట్ర బసవన భాగే వాడి ఫీల్డ్లోని హుబ్లీ రీజియన్ నందు రేణుక అనే ఆశా వర్కర్ పనిచేస్తూ ఉండేవారు. ఒక రోజు ఆమె తన భర్తతో బైక్పై వెళుతూ ఉండగా, దురాత్మ ఆమెను బైక్ వెనక్కు పడత్రోసింది. దానితో ఆమెకు తలపై పెద్ద గాయం అయ్యింది. ఆసుపత్రికి తీసుకు వెళ్ళగా అక్కడ ఆమెకు మెదడులో తీవ్రమైన గాయమైందని తెలియజేశారు. దానితో ఆమె మానసిక రోగగ్రస్థురాలై తన సొంత పనులు సైతం చేసుకోలేని స్థితికి చేరింది. స్వస్థతకై ఆమెను మన చర్చికి తీసుకుని రాగా మన మిషనరీలు, విశ్వాసులు ఆమె కొరకు ప్రార్థించారు. దేవుడు ఆమెను స్వస్థపరచడంతో, ఆమెకు పూర్తిగా నయమై తన పనిని తాను చేసుకోగలిగే స్థాయికి చేరుకుంది. దేవునికి స్తోత్రం.

**20 మార్చి**
**ఆదివారం**

**పుట్టిన రోజు**
డేవిడ్ పెరుమాల్, జార్జ్,
శ్రీమతి పుష్పిత రాణి బెహెరా,
శ్రీమతి జ్ఞాన చంద్ర ముర్ము, శామ్యూల్ బెబర్త

## సీతాపూర్

### పడ్వి సోమాలియా భాయ్ & మహల షీలా బెన్

క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. 3 గ్రామాలకు క్రొత్తగా సువార్త. స్థానిక సువార్తకుని అవసరాలను తీరుస్తున్న నౌపార, అష్కార విశ్వాసులు. లలిత్ పూర్, హర్దిసండ్, చేతన్ పారా, తేడ్గా సంఘాలలో నిర్వహించిన విశ్వాసుల కూడికలకు దైవాశీస్సులు. పోక్సరీ చర్చి ప్రతిష్ఠా కార్యక్రమం దైవ మహిమార్థం నిర్వహించబడింది.

క్రీస్తులోని తమ విశ్వాస్యత ను బహిరంగ వరచనున్న తిండుపారా, షారేది, పోక్సరీలలోని నూతన విశ్వాసుల కొరకు. మన్ బహల్, సుఖ్‌మణీలను దేవుడు బిడ్డలతో ఆశీర్వదించుటకు. దుమర్ భవన, కుర్దేగ్, వందన, లలిత్‌పూర్, తాయ్‌రాయ్దాన్, కల్జుబ, రత్తన్ పూర్ సంఘాలకు తాత్కాలిక ఆరాధనా కేంద్రాలను నిర్మించుటకు. కేసల, భిటవా, కేనపార, సుగమ, మిడియకోన, అమెరకోన, కుదరపాని గ్రామాల పరిచర్యలో పురోగతి సాధించగలుగుటకు.

## బండే

### బాబూజీ ముర్ము & హన్సడ

డల్లి కోవచీ అనే మోర్గాండి గ్రామస్థుడు అనేక అవరోధాలు మధ్య సైతం క్రీస్తులో స్థిరంగా నిలబడ్డాడు. మలేరియా నుండి కేషోర్ లక్ష్మి అనే సంఘ పెద్దకు దైవ స్వస్థత. మంకీ కోవచీకి సుఖప్రసవం.

వ్యాపార నిమిత్తం, బాబురావు నోరతికి బ్యాంకు రుణం మంజూరు అవుటకు. తీవ్ర శారీరక బలహీనత నుండి తోకజ్కులి గ్రామ మీనా భా- య్ నోరతికీ, మలేరియా నుండి ఏంజెల్ లక్ష్మి స్వస్థతల కొరకు.

## ఒడిస్సా

## దేన్కనల్

### సంతూ మరాండి

చులియ గ్రామంలో క్రీస్తును అంగీకరించిన ఒక కుటుంబం. 7 గ్రామాలకు క్రొత్తగా సువార్త. బలందా విశ్వాసులు ఒకరితో ఒకరు రాజీపడి సువార్తకు సహకరించడం మొదలు పెట్టారు. దురాత్మ బారినుండి మనీషా సోన్యాకు దైవిక విడుదల. తీవ్ర కాళ్ల నొప్పుల నుండి జైదందార్ పూర్ గ్రామ నారాయణ్‌కు స్వస్థత.

కోరాగడియు గ్రామంలోని చర్చి నిర్మాణ అవరోధకుల రక్షణార్థం. సువార్తికుల బదిలీలు సామరస్యంగా జరుగుటకు. బ్రాహ్మణి గ్రామ సంజు సోయే, రఘువా బిల్ గ్రామ నాదు చట్టర్, బలందా గ్రామ తుల్సి పింగువా, సోర్మా హతిన్ గ్రామ బలదేవ్ కోలా, ఛాతీ నొప్పి నుండి ప్రశాంత్ ముండా, మానసికరుగ్మత నుండి మాలతి హెమ్రోన్ స్వస్థత కొరకు.

## 21 మార్చి
**సోమవారం**

**పుట్టిన రోజు**

శ్రీమతి సెలినా హన్స్‌డక్ కిస్కు

శ్రీమతి ప్రొపిల్ల బాసుమతరి ప్రదీప్,

గోవిందరాజన్, శశికళ వెంకటేశన్, రాజేంద్రన్,

గణేష్

## జషీపూర్

### సుకిన్ లాల్ & జయరాణి

క్రీస్తును అంగీకరించిన 19 మంది. 10 గ్రామాలకు క్రొత్తగా సువార్త. దేవుడు, మన విశ్వాసులకు వరి పంటలో మంచి దిగుబడి ఇచ్చారు.

తగర్‌పద గ్రామ మైనా ముండాకు క్షేమ ఏ కాంతవాసం. 'హో' ప్రజా సమూహంలో సామాజిక ఉజ్జీవం వచ్చుటకు. కూడాఖటు గ్రామంలో చర్చి నిర్మాణ పనులు సజావుగా కొనసాగుటకు. కుమారీ బిల్, కాడాగురువా, ఘురుడి గ్రామాలలో చర్చిలను నిర్మించుటకు.

## కియోంఝర్

### ప్రత్యూష్ నాయక్ & లియోనా

ఒక గ్రామానికి కొత్తగా సువార్త. బంగర్-సుని గ్రామంలోని 2 సంవత్సరాల బాల ుునికి దురాత్మ బారి నుండి విడుదల. కాళ్ల బలహీనత నుండి సొంబరీగౌడ్, సొరాకు మెడ మరియు చెంపలో ఉన్న క్యాన్సర్ నుండి బంగర్ సునీ గ్రామ గౌరీలకు దైవ స్వస్థత.

మేష్‌రమన్ సంఘస్థులు తమంతట తాము తాత్కాలిక ఆరాధనా గృహాన్ని నిర్మించుకోగల ుగుటకు. పరిచర్య విస్తరణ కొరకు మానవ వనరుల అవసరత బహుగా ఉన్నది. బాలీసహి చర్చి కాంపౌండ్ గోడ నిర్మాణం పూర్తి అవుటకు. బాలీసహి ప్రాంత రాజు ముండాకు ఉన్న ఛాతి నొప్పి, చందూకు ఉన్న నరాల సమస్య తొలగి పోవుటకు.

## పల్లహర

### బాసుడియో మాల్టో & బసంతి

పథంగ్, తెనాలి, ఇగుల అనే 3 గ్రామాలకు కొత్తగా సువార్త. చుట్టుపక్కల గ్రామాల్లో నిర్వహించిన అవుట్ రీచ్ కార్యక్రమానికి దైవాశీస్సులు. మమలాపోషి సంఘ ఆరాధనకు క్రొత్తగా 8 కుటుంబాలు హాజరవుతున్నాయి. యవ్వన విశ్వాసులు, నాయకత్వ బాధ్యతలు తీసుకుంటూ, సంఘ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. లాక్ డౌన్ తర్వాత 6వ తరగతి, ఆపై తరగతులు చదువుతున్న హాస్టల్ పిల్లలు అందరూ హాస్టల్‌కు తిరిగి వచ్చారు.

విశ్వాసులు అందరూ క్రమం తప్పకుండా ఆరాధనకు హాజరవుటకు. సంఘాలన్నిటిలో స్వయంప్రతిపత్తి విధానం విజయవంతంగా ఆచరణలోకి వచ్చుటకు. యవ్వన విశ్వాసులు అందరికీ తగిన జీవిత భాగస్వాములు లభించుటకు. రాజు కొరకు, మానసిక రుగ్మత నుండి జోసోథా గ్రామ దంబురు అతని సహోదరి స్వస్థతల కొరకు. 12వ తరగతి బోర్డు పరీక్షలకు సిద్ధపడుతున్న జంగి ఆల్డా, మగ్దలీనీ ముండా, చంద్ర ముండా, జాన్ ముండా, డాని-యల్ సింకు అనే మన హాస్టల్ పిల్లల కొరకు.

**22 మార్చి**
మంగళవారం

## రాయ్ రంగ్పూర్

### శామ్యూల్ & హవీల

క్రీస్తు రక్షణ జ్ఞానంలోనికి వచ్చిన 5 గురు. 5 గ్రామాలకు క్రొత్తగా సువార్త. సువార్తతో కుర్లాపానీ, రుకుడాసహి, నర్గాసహి, కోయ్పూర్ గ్రామాలను చేరుకోవడానికి దేవుడు పలు మార్గాలను అనుగ్రహించారు. అంతు తెలియని వ్యాధి నుండి కుర్లపానీ గ్రామ రాజా ముండకు, మానసిక రుగ్మత నుండి ధోల్పూర్ గ్రామ సొర పోడ్స్కు, మూగవాడైనా దుల సర్దార్కు, బలహీన కాళ్లతో ఉన్న కోయ్పూర్ గ్రామ మన్నతి బగ్రాలకు దైవ స్వస్థతలు.

ఈ మధ్యనే కుమార్తెను కోల్పోయిన సత్జుడి గ్రామ అన్నాత్ బిరువా ఆదరణ కొరకు. మానసికరుగ్మత నుండి హేమంతీ హల్దా , కిడ్నీ సమస్య నుండి బుసన్ ముర్మూ , మూత్రాశయ సమస్య నుండి జుబాకంకల్ స్వస్థతల కొరకు. పలుమార్లు గర్భస్రావాలైన జగ హెమ్రోన్ సుఖ ప్రసవం కొరకు.

## రిమూలి

### శంకర్.పి. & జెలిన్

బడియ గ్రామంలో క్రీస్తును అంగీకరించిన 15 మంది. 5 గ్రామాలకు క్రొత్తగా సువార్త. కొంకణ్ గ్రామంలో నిర్వహించిన విశ్వాసుల కూడికకు దైవాశీస్సులు. అర్సాల, రాయ్కోల గ్రామాలలో క్రమం తప్పకుండా జరుగుతున్న ఆరాధన.

రఘు కుంతియా, దిలీప్ లహురి, రఘు కుంతియా, జగత్ బిరువా అనే సువార్తికులకు వారి కుటుంబాలకు, వాలంటీరు జగత్ బిరువాకు అతని కుటుంబం పరిచర్యను ప్రభావవంతంగా చేయుటకు, పరిశుద్ధాత్మ శక్తిని పొందుటకు. క్రీస్తు విశ్వాస్యత వలన కుటుంబం నుండి అవరోధాలను ఎదుర్కొంటున్న అర్సాల నూతన విశ్వాసియైన గురుబరి ముండా కొరకు.

# గుజరాత్

## ఫోక్డి - ఎల్టిఐ

### రూబెన్ రవి & విజయరాణి

ఆరావళి, సాత్పురా ప్రాంతాలలో సంఘ పెద్దలు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించుటలో దైవసహాయం. బోదేలి మిషన్ ఫీల్డ్లోని కుంతాపూర్ గ్రామంలో నిర్వహించిన కూడికకు దైవాశీస్సులు.

సంఘ పెద్దలందరూ ఆత్మీయాభివృద్ధితో, ఆయా ప్రాంతాలలో సాక్ష్యజీవితం జీవించగలగుటకు. మన మిషనరీ విజయ్ బాబు –అతని కుటుంబం పరిచర్య నిమిత్తం గుజరాతీ భాషను త్వరగా నేర్చుకునే జ్ఞానం పొందుటకు. సాత్పురా ప్రాంతంలో నిర్వహించబోతున్న సంఘ పెద్దలు శిక్షణా కార్యక్రమం కొరకు.

## 23 మార్చి
బుధవారం
ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**
సుకాంతో కుమార్ సింగ్,
శ్రీమతి నెంజవాగ్ తంగ్‌లాల్ జౌ

## పీపల్ వాడా బాలికల హాస్టల్

### హరిబాబు & పంకజం, సలోమి హన్స్‌డక్, ఏంజెల్ రాజ్, గాయత్రి

ఒక విద్యార్థికి కరోనా సోకినా, మిగతా విద్యార్థు లందరినీ దేవుడు ఆ వ్యాధి బారిన పడకుండా కాపాడారు. బైబిల్‌ను, ఇతర పాఠ్యపుస్తకాల ను అత్యాశక్తితో చదువుతున్న హాస్టల్ పిల్లలు.

కరోనా ప్రభావం వలన, ఇళ్ల వద్దే ఉన్న ఎల్కేజీ – 9వ తరగతి విద్యార్థులందరి కాపుదల కొరకు. పోషకాహారం లోపం వలన– ఎముకల బలహీనత, టిబి, అజీర్ణం, రక్తలేమి మొదలైన ఇబ్బందులతో బాధపడుతున్న హాస్టల్ పిల్లల కొరకు. ఇప్పుడు ఎంబిబిఎస్ చదువుతున్న మన మాజీ హాస్టల్ విద్యార్థిని సులోచన బోర్డు పరీక్షల కొరకు.

## చోరంబ

### రమేష్ .జి. &క్రిస్టియన్ రేచల్ బెన్

ఈ నెల అంతటిలో నిర్వహించిన కార్యక్రమా లన్నింటికీ దైవాశీస్సులు. మన పరిచర్యకు స్వచ్ఛందంగా సహాయం చేస్తున్న రాజుభా-య్, రావుజీభాయ్‌లు. జ్వరాల నుండి రాహేల్, రాజు, రేఖ, బుట్ వాహన్ గ్రామ బిందియాలకు, వెన్నెముక సమస్య నుండి రావుజీభాయ్‌కు దైవ స్వస్థతలు.

దురాత్మ బారి నుండి ధర్మేష్ విడుదల కొరకు. మన స్థానిక సువార్తికుని కుమార్తె ప్రీతికి తగిన జీవిత భాగస్వామి లభించుటకు. వందెర్దేవ్ గ్రామస్థుల రక్షణార్థం. వైశాలి, ఖమల గ్రామ షెఫాలి, అంజలి బిఖిబెన్, సమాచాలీ గ్రామ సురేష్, బీకాళీ బెల్ గ్రామ సునీల్, రేఖ రక్షణార్థం.

## దాద్రా నాగర్ హవేలీ రంధా హాస్టల్

### మార్కస్ మాల్టో & శార

మన హాస్టల్లోని 9-12 తరగతి పిల్లలు అందరూ కరోనా వ్యాక్సిన్ తీసుకొని తమ తమ పాఠశా లలకు హాజరు అవుతున్నారు. బొంత గ్రామ విశ్వాసులతో కలిసి మన విద్యార్థులందరూ పంటల పండుగను ఘనంగా జరుపుకున్నారు. సలీం భాయ్, నితిన్ భాయ్ కుటుంబాల వారు సువార్తకు స్పందిస్తున్నారు.

హాస్టల్ విద్యార్థుల శారీరక– ఆత్మీయ ఎదుగుదల కొరకు. క్రమంగా జరుగుతున్న బైబిల్ స్టడీల వలన పిల్లలందరూ లబ్ది పొందుటకు. 10–12 వ తరగతుల పిల్లలు చదువుపై శ్రద్ధ పెట్టుటకు.

## 24 మార్చి
గురువారం

**పుట్టిన రోజు**
శ్రీమతి నిరోల దిగల్

## మహారాష్ట్ర
చోపడా

### గోపీ కృష్ణన్ & మీన

వెల్ల, కన్యాపద గ్రామాలలో క్రీస్తును అంగీకరించిన 5 గురు. 4 గ్రామాలకు క్రొత్తగా సువార్త. దురాత్మల బారి నుండి కన్యాపద గ్రామ నరికాబాయి, బీవీకేడా గ్రామ లలితా బాయిలకు దైవ స్వస్థత. డెంగ్యూ వ్యాధి నుండి ప్రీతి, కన్యాపద గ్రామ ఖుషి, సైమన్‌లకు స్వస్థతలు.

తాల్నేర్, అమోల్‌గావ్‌లకు చెందిన జై భీమ్ ప్రజా సమూహాల వారు తమ విశ్వాసాన్ని బహిరంగపరచుటకు. విశ్వాసులందరి ఆత్మీయ ఎదుగుదల కొరకు. పద్యేరి, తడ నాగపాదలలో నిర్వహించనున్న కార్యక్రమాలకు, బీవెల్లలో నిర్వహించనున్న సంఘ పెద్దలు శిక్షణా కార్యక్రమానికి, కన్యపద, భత్తేడలలో నిర్వహించనున్న ఆత్మల రక్షణా కార్యక్రమాలకు దైవాశీస్సుల అవసరత. కన్యాపదలో మానసిక రుగ్మతతో బాధపడుతున్న గుడీ బాయి స్వస్థత కొరకు.

## దహాను

### యం.శంకర్ & ఆనంది

క్రీస్తును అంగీకరించిన 5 గురు. వేత్రి పాద, దదోదా పాద, దండీకర్, భోహేరే అనే 4 గ్రామాలకు కొత్తగా సువార్త. లాక్‌డౌన్ తర్వాత, అన్ని పరిచర్యా కార్యక్రమాలను తిరిగి కొనసాగించుటలో దైవ కృప. బారీపద మరియు ఇతర గ్రామాలలోని దండీకర్ ప్రజా సమూహాల వారనేకులు కొత్తగా ఆరాధనలకు హాజరవుతున్నారు.

మద్యపాన బానిసత్వం నుండి విజయ్‌భాయ్, సద్దాంభాయ్, లెహ్నాభాయ్, దేవ్ భాయ్, రమేష్ భాయ్, నాను భాయ్ అనే నూతన పరిచితుల విడుదల కొరకు. కుసుమ్ బెన్, కుందన్ బెన్, పారూబెన్‌ల ఆత్మీయ ఎదుగుదల కొరకు. జర్లీ గ్రామ విశ్వాసి సంజయ్ భాయ్, తన ఇరుగు పొరుగు వారి నుండి పొందుతున్న అవాంతరాల ను అధిగమించుటకు. బారీపద, అంబేసరీ విశ్వాసులు, తప్పుడు బోధనలకు తావ్వవ్వకుండా ఉండుటకు. కైనాద్‌లో వెనుతిరిగిన విశ్వాసుల పునరుజ్జీవం కొరకు. ఛాతినొప్పి నుండి కుందాబెన్‌కు, కుష్టు వ్యాధి నుండి కోస్‌బాద్ గ్రామ రంజనాబెన్ స్వస్థత కొరకు.

## 25 మార్చి
శుక్రవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి లింగ్‌నెహోయ్ జౌ

## గడ్‌చందూర్

### పాల్ ఆల్బర్ట్ & రాణి జెస్సీ లెట్, ఎలిషా డైమ్

22 గ్రామాలకు క్రొత్తగా సువార్త. వీరూర్‌భారీ ప్రాంతాల సామూహిక ఔట్రీచ్ పరిచర్య ఆశీర్వాదకరం అయ్యింది. కుచల్‌పూర్‌కు చెందిన రెండు కుటుంబాల వారు ఆరాధనకు వస్తున్నారు. రాజునగర్, ఉమ్రి, సోనాపూర్, వామన్‌నగర్‌లలో ప్రదర్శించిన ఫిల్మ్ కార్యక్రమాలు ఆశీర్వాదకరమయ్యాయి.
షీగావ్ గ్రామ బాపూరావ్ కుటుంబం, కచ్చాపూర్‌లోని 2 ఔత్సాహిక కుటుంబాల రక్షణార్థం. ఫిట్స్ నుండి కోలమ్ గూడాకి చెందిన రమ్ము ఆత్రమ్‌కు, పక్షవాతం నుండి ఇందిరానగర్‌కు చెందిన బినోద్ కాడేకు, మానసికరుగ్మత నుండి బబ్లీకు స్వస్థతలు కలుగుటకు.

## ఖాందేశ్ రీజియన్

### ఎం. విను & సుబీల

మన జీపు బృందం వారు, ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, 20 మారుమూల గ్రామాలకు సువార్తను తీసుకువెళ్లారు. తాము పొందిన ఖాందేశీ భీలీ కొత్త నిబంధనను, మన విశ్వాసులందరూ ఆసక్తితో చదువుతున్నారు. జైనగర్, ధంద్ర, పునర్వసన్, లంబ్దా, నింభోర, మోహిద గ్రామాలలో నిర్వహించిన ఔట్రీచ్ పరిచర్య ద్వారా అనేకమంది మొట్టమొదటిసారిగా సువార్తను విన్నారు. అక్కలకువా ఫీల్డ్‌లోని 4 గ్రామాలలో కొత్తగా ఆరాధనా బృందాలను ప్రారంభించాము. ఖండ్‌బర ఫీల్డ్‌లోని ధోంగ్ గ్రామంలో మొదలుపెట్టిన చర్చి నిర్మాణం లింటల్ స్థాయికి చేరింది.
నెర్ ఫీల్డ్‌లోని కాలాబీర్ గ్రామంలో చర్చి నిర్మించడానికి అవసరమైన అనుమతులను ఆ గ్రామ సర్పంచ్ ఇచ్చుటకు. చోట్టు గ్రామంలోని - బాబూలాల్, పొకుల్, కైలాష్, కాశీనాథ్, సుఖ్‌లాల్ అనే సువార్త అవరోధకుల మారుమనస్సు కొరకు. మన హాస్టల్ పిల్లలందరూ ఎటువంటి అవరోధాలు లేకుండా త్వరగా హాస్టల్‌కు తిరిగి వచ్చుటకు. గుజరాత్, నాసిక్, పూణేలకు జీవనోపాధి నిమిత్తం వలస వెళ్ళిన విశ్వాసులు అందరూ క్షేమంగా తిరిగి వచ్చుటకు. ధడ్‌గావ్ ఫీల్డ్‌లోని హజత్ గ్రామంలో, మోల్గి ఫీల్డ్‌లోని భర్కుండ్ గ్రామంలో ఎటువంటి అవరోధాలు లేకుండా చర్చిలను నిర్మించుటకు

## మరణశయ్యపై చర్చిలోనికి తీసుకురాగా, రెండు కాళ్ళతో నడుచుకుంటూ బయటకు వెళ్ళాడు

మధ్యప్రదేశ్ రాష్ట్ర ధూల్‌కోట మిషన్ ఫీల్డ్‌కు చెందిన జమానియా గ్రామ శోభారాం పక్షవాతంతో చాలా కాలంగా మంచంపై పడి ఉండేవాడు. అతను ట్యూబు ద్వారా కేవలం పాలు తాగేవాడు. స్వస్థత నిమిత్తం అతనిని నలుగురు మనుషులు సిక్లియా సంఘ ప్రత్యేక స్వస్థతా కూడికకు తీసుకుని రాగా, మన మిషనరీలు అతని కొరకు ప్రార్థించారు. దేవుని శక్తి శోభారాంను తాకగా, అతడు స్వస్థత పొంది, ఎవరి సహాయం లేకుండానే నడుచుకుంటూ ఇంటికి వెళ్ళాడు. దేవునికి స్తోత్రం.

## 26 మార్చి
శనివారం

**పుట్టిన రోజు**

జాకబ్ జ్ఞానపండితన్, శ్రీమతి మరియు సెల్వి ధర్మరాజ్, ఆల్బర్ట్ సంతోష్ రాజ్, చింగ్ ని సియాన్

### సితార

#### సంజీబ్ & స్వర్ణలత

క్రీస్తును అంగీకరించిన 21 మంది. 4 కుటుంబాల వారు కొత్తగా ఆరాధనకు హాజరవుతున్నారు. బ్రెయిన్ ట్యూమర్ నుండి ఘట్టా గ్రామ సోమీ బాయి కి, ముఖము మీది సెగ గడ్డలు నుండి ఉమర్ద గ్రామ గురూజీ భాయ్ కు, కాలి ఇన్ఫెక్షన్ నుండి భోరస్ గ్రామ దీపక్ లకు దైవిక స్వస్థత. దురాత్మ బారినుండి కోటరీ గ్రామ లీలాబాయి కి దైవిక విడుదల.

మన మిషనరీలను, సువార్తికులను బెదిరి స్తున్న సోమాభాయ్, హరిదాస్ రక్షణార్థం. దురాత్మల బారి నుండి దూబ గ్రామ నామ్‌దేవ్, కాళీబాయిల స్వస్థతల కొరకు. మానసిక రుగ్మతతో బాధపడుతున్న నర్సింగ్ డి, దేవ్ జాదవ్, సుఖ దేవ్, సీతల్, సవితబీ ఫిట్స్‌తో బాధపడుతున్న వసంత, బన్నా గ్రామంలో మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆశాభాయి, బుడకీ గ్రామంలో సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న అంజలీ స్వస్థతల కొరకు.

### సుర్గాణ

#### మయిల్ సామి & యేసుమణి

కేళీపద, దేవల్తారీ గ్రామాలలో యేసును అంగీకరించిన 15 మంది. శిగ్రామలీ అల్లీమల్, ఆవల్పాద గ్రామాలకు క్రొత్తగా సువార్త. కొట్టాల గ్రామంలో యువనస్థుల కూడిక ప్రారంభించుటలో దైవ కృప. హుంబాచాపద గ్రామానికి చెందిన రాహుల్, బందర్ పద గ్రామానికి చెందిన యోగేష్ వాగ్మరే, కొక్రి గ్రామానికి చెందిన యోగిత గోవింద్, సత్గామా బండ గ్రామానికి చెందిన గుంబడేలు కొత్తగా ఆరాధనకు హాజరవుతున్నారు.

బారీపద గ్రామంలో నిర్వహించనున్న విశ్వాసుల కూడిక, కేళీపద గ్రామంలో నిర్వహించనున్న స్త్రీల కూడికల కొరకు. దురాత్మ బారి నుండి తటేపద గ్రామ ఆర్తి విడుదల కొరకు. కోర్ఠి గ్రామ విశ్వాసుల మధ్య ఐక్యత నెలకొనాలని. బోరీగొట్ట చర్చి నిర్మాణం సజావుగా కొనసాగుటకు. శిగ్రామలీ అల్లీమల్, ఆవల్పాదలు సువార్తకై తెరవబడుటకు.

## 27 మార్చి
ఆదివారం

**పుట్టిన రోజు**
మూర్తి

## దిన్డొరి

### ఆలెక్స్ ప్రభు & ప్రియా గెడ్డి

దురాత్మ బారి నుండి పూరి గ్రామ కమలాబాయికి దైవిక విడుదల. విపరీత వాంతుల నుండి తరీ గ్రామ విషూకు స్వస్థత. దిన్డొరి ఫీల్డ్‌కు చెందిన మంజుల ప్రార్థనకు జవాబుగా ఆమె కుమారుడు ఇంటిని అమ్మడానికి చేసిన ప్రయత్నాన్ని దేవుడు ఆపివేశారు. మన విశ్వాసుల ప్రార్థనా ఫలితంగా దేవుడు సునీతను ఒక బిడ్డతో ఆశీర్వదించారు.

సోనాజామ్ గ్రామ సునీతకు తన విశ్వాసం వలన కుటుంబం నుండి ఎదురవుతున్న అవరోధాలను, ఆమె అధిగమించుటకు. మానసికరుగ్మత నుండి హీరాబాయి, పోబర్త, మీరాబాయిలకు, పక్షవాతం నుండి తరి గ్రామ పంకజ్‌కు కిడ్నీ సమస్య నుండి ఆర్యన్ స్వస్థతల కొరకు. సోనాలి -ప్రతీక్ కుటుంబంలో శాంతి నెలకొనుటకు. దిబలి- పొయ్డి, సరళ -వినాయక్, భారతి - దేవిదాస్‌లకు బిడ్డలు కలుగుటకు.

## ధరణి మెల్ఘాట్

### డానియల్ మార్వెల్ రాజ్ & జెబశీలి

క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. ఒక గ్రామానికి కొత్తగా సువార్త. దురాత్మ బారి నుండి సునీతకు విడుదల. పాము కాటు నుండి దకర్మల్ గ్రామ రాంలాల్‌కు దైవ కాపుదల. ఛాతీ నొప్పి నుండి షాంగై భర్తకు స్వస్థత. బబ్రాహ్ గ్రామంలో వెనుతిరిగిన ఉమేష్, రమేష్ కుటుంబాల కొరకు. కుతుంగా గ్రామంలో సువార్త విన్న సునీల్ రక్షణార్థం.

కుటుంబసభ్యుల నుండి వ్యతిరేక పరిస్థితుల్లో సురేఖ తన విశ్వాసంలో స్థిరంగా నిలిచియుండేటట్లు, మానసికరుగ్మతలతో ఇబ్బందిపడుతున్న హీరబాయి, పొబెర్త, మీరాబాయిల కొరకు, ధారికి చెందిన పంగజ్ మరియు ఆర్యన్ కిడ్నీ సంబంధిత సమస్యల నుండి స్వస్థత కొరకు, సోనాలి-ప్రతీక్ కుటుంబంలో సమాధానం కొరకు, దిపాలి-పోయిడి, సరళ-వినాయక్, భారతి-దేవిదాస్‌ల కుటుంబాలలో సంతానం కొరకు.

## కర్ణాటక
## ముందర్గి

### తంగలాల్ జా

పొరుగు వారు ఆక్రమించిన రవి స్థలాన్ని తిరిగి అతనికి అప్పగించారు. తీవ్ర జ్వరం నుండి జ్యోతికి స్వస్థత మన విశ్వాసి కుమారుడు ధనరాజ్ పోటీ పరీక్షలలో ఉత్తీర్ణుడయ్యాడు.

తమ విశ్వాసాన్ని బహిరంగపరచడానికి ఎదురవుతున్న అడ్డంకులను బసు, పవిత్ర అధిగమించుటకు. వ్యాపారం చేయడానికి మన విశ్వాసి దేవరాజు కు తగిన ఆర్థిక సహాయం లభించుటకు.

28 మార్చి
సోమవారం

**పుట్టిన రోజు**
జెర్మియా షిమ్రాహ్

## షిగ్గాన్

### సునీల్ కుమార్ &సంగీత

క్రీస్తును బహిరంగంగా అంగీకరించిన 5 గురు. దేవుడు, గిరిజాను ఒక బిడ్డతో ఆశీర్వదించారు.

ఆరాధనకు వస్తున్న ముత్తక్కను అడ్డుకుంటున్న ఆమె భర్త రక్షణార్థం. ఫిట్స్ నుండి దుర్గేశ్ స్వస్థత కొరకు. మద్యపాన బానిసత్వం నుండి సంతోష్, సాబుదర్‌ల విడుదల కొరకు

## నిదాగుండి

### నరేంద్ర కుమార్

మహాదేవికి సుఖప్రసవం. దురాత్మ బారి నుండి మహేష్‌కు విడుదల.

మన ఆరాధనకు కొత్తగా వస్తున్న బసవరాజు, భీము, రేణుక కుటుంబాల రక్షణార్థం. నరాల సమస్యతో బాధపడుతున్న ఔత్సాహిక విశ్వాసి ప్రకాష్ కొరకు. దురాత్మ బారి నుండి రేణుకమ్మ విడుదల కొరకు.

## ఖానాపూర్ (హలియాల్)

### వినయ్ రాజ్ శాంత

10 గ్రామాలకు క్రొత్తగా సువార్త. ఈ ఫీల్డ్‌లో మొదలైన ఆరాధనకు అనేక మంది హాజరవుతున్నారు.

నూతన పరిచితులైన బీమహేష్- ఉమ, గౌరవ్వ, భీమ్ సింగ్, నాగరాజ్, గోవింద్ -లక్ష్మీ, విష్ణు- రేఖ,శాంతమ్మ, మహాదేవి కుటుంబాల రక్షణార్థం. యాక్సిడెంట్లో గాయాలపాలైన సత్‌గురు స్వస్థత కొరకు

# దక్షిణ జోన్

## కోలార్

### జెబరాజ్ శామ్యూల్ & సౌందరి

ఈ ప్రాంతం అంతటిలో 190 మంది, క్రీస్తులోని విశ్వాసాన్ని బహిరంగపరిచారు. 15 సంఘాలను, స్థానిక స్వయం ప్రతిపత్తి విధానంలో నడిపించుటకు, అభివృద్ధి చేయుటకు దైవసహాయం. యాక్సిడెంట్‌ల నుండి మన మిషనరీలు, సువార్తికులకు దైవ కాపుదల.

ఎల్‌బర్గ, నిదగుండి, ముండ్‌గోడ్‌లలో చర్చిలు నిర్మించడానికి స్థలాల కొరకు, కోలివడ గ్రామంలో సువార్త వ్యతిరేకుల కొరకు, పరిచర్య విస్తరణ స్థానిక సువార్తికుల అవసరత కొరకు, .శ్రీనివాసపురలో చర్చి నిర్మాణ పనుల కొరకు

29 మార్చి
మంగళవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి ఆలిస్ రంజిత్ జేమ్స్

## కోలార్

### జాన్ మాల్టో

రెండు గ్రామాలకు క్రొత్తగా సువార్త. 5 సంవత్సరాల క్రితం ఇల్లు వదిలి వెళ్లిపోయిన మన విశ్వాసి కుమారుడు రవి దైవకృపతో తిరిగి ఇంటికి చేరాడు. చత్ర కోడిహళ్లి గ్రామంలో నిర్వహించిన రాత్రి కూడికలకు, సీపూర్‌లో నిర్వహించిన స్త్రీల కూడికలకు- దైవాశీస్సులు. కడుపులో కణుతుల నుండి కృష్ణప్ప, సత్యమ్మలకు దైవ స్వస్థత.

ఆరాధనలకు హాజరవుతున్న నూతన వ్యక్తుల మారుమనస్సు కొరకు, గంగట్ట చర్చిలో పనుల కొరకు, కాన్సర్ నుండి చౌడమ్మకు పూర్తి స్వస్థత కొరకు, గంగట్ట మరియు బిర్మార్‌లలో మన పరిచర్య విస్తరణ కొరకు

## బగ్లీ

### విల్సన్.డి & రక్షిత

8 గ్రామాలకు కొత్తగా సువార్త. ఎదురవుతున్న అవరోధాలు, విశ్వాసులను క్రీస్తులో స్థిరంగా నిలబెడుతున్నాయి. జీవనోపాధి నిమిత్తం గుజరాత్ వెళ్ళిన విశ్వాసులు క్రీస్తులో స్థిరంగా నిలబడుతున్నారు.

తక్కా తెగకు చెందిన- అను, శోభారం, రాధ, కిసన్, బుడియ, రాంపుర, శివానీ గ్రామస్తుల రక్షణార్థం. దురాత్మల బారి నుండి ప్రవీణ్, రాజు, బౌసింగ్ టీనా, సీమ, కేసరీ విడుదల కొరకు. కిడ్నీ సమస్య నుండి ధర్మథ్‌పుర గ్రామ రేఖాబెన్‌కు, పక్షవాతం నుండి ఖుర్దియా గ్రామ అనూషల స్వస్థతల కొరకు.

## మలూర్

### కిషాంత లిమ్మా & ప్రమీల

క్రీస్తును అంగీకరించిన 5 గురు. 3 గ్రామాలకు క్రొత్తగా సువార్త. అనేక సంవత్సరాల ప్రార్థనల అనంతరం, దేవుడు సురేష్‌కు రేషన్ కార్డును ఇప్పించారు. చర్మ సమస్య నుండి ఇంద్రకు దైవ స్వస్థత.

ఔత్సాహిక విశ్వాసులు అందరూ క్రీస్తును అంగీకరించుటకు. అవుట్‌రీచ్ కార్యక్రమాలన్నీ ఆశీర్వదించబడుటకు. ఆరాధనలకు క్రమంగా వస్తున్న నూతన ఔత్సాహికుల రక్షణార్థం.

## 30 మార్చి
**బుధవారం**
ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**
కొంకణి సంపత్‌భాయ్,
శ్రీమతి క్షేత్రిమయుం జీవర్, అబ్రహాం

## వేమగల్

### పాల్ సంపత్ & రాజమ్

నిర్వహించిన విశ్వాసుల కూడిక ద్వారా 15 మంది ఆశీర్వదించబడ్డారు. కనపడకుండా పోయిన బంగారు ఆభరణాలను, దేవుడు షకీనాకు తిరిగి దొరికించారు.

మునియమ్మ, ఆది, నారాయణమ్మ, గంగోత్రి, మునిలక్ష్మి, మురళిలు కోవిడ్ నుండి విడుదల కొరకు, శిల్ప, షకీనా కుటుంబాలు ప్రభువునందు తమ విశ్వాసాన్ని అంగీకరించునట్లు.

## శ్రీనివాసపుర

### హన్నా & సింగ్

2 గ్రామాలకు క్రొత్తగా సువార్త. అంజప్ప చిన్న నర్సరీ వ్యాపారాన్ని దేవుడు ఆశీర్వదించారు. పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయ ఉద్యోగాన్ని పొందిన శిల్ప.

సువార్త అవరోధకుల మారుమనస్సు కొరకు. విశ్వాసులు అందరూ భయాందోళనలు వీడి, ఆరాధనకు క్రమంగా హాజరవుటకు. క్యాన్సర్ నుండి యశోదమ్మ స్వస్థత కొరకు.

## తెలంగాణ
## ఆసిఫాబాద్

### రమేష్‌భాయ్ వసావా & సునీత

క్రీస్తును అంగీకరించిన ముగ్గురు. రెండు గ్రామాలకు క్రొత్తగా సువార్త. వెనుదిరిగిన నీల వేణి,శంకర్, మధుకర్ కుటుంబాల పునరుజ్జీవం. బాదల్ వాహి, మహాగావా, పీపద్ గావ్ గ్రామాలు సువార్తకు స్పందిస్తున్నాయి. కడుపులో కణితి నుండి ద్రుపత్ అబైకు, కాలి ఫ్రాక్చర్ నుండి రేష్మకు దైవ స్వస్థత.

మానసిక రుగ్మత నుండి నితేష్ , కంటి సమస్య నుండి రజాబాయి, టైఫాయిడ్ నుండి భీమ్‌బాయి, లివర్ సమస్య నుండి వసంత, సికిల్ సెల్ వ్యాధి నుండి లక్ష్మీల స్వస్థత కొరకు.

### సంఘంలో సంఘస్థులలో కలిసి దాక్కున్నాడు

మహారాష్ట్రలోని బగ్లీ మిషన్ ఫీల్డ్‌కు చెందిన తేమ్ ప్రణియ గ్రామ రాజు దొంగతనంగా సారాయి కాచేవాడు. ఒకరోజు పోలీసులు అతన్ని తరుముతూ ఉండగా, అతను మన ఆరాధనా కేంద్రానికి వచ్చి విశ్వాసులలో కలిసి దాక్కున్నాడు. దేవుడు ఆరాధనా వర్తమానం ద్వారా అతనితో హృదయాన్ని తాకగా, రాజు జీవజలమైన క్రీస్తు యేసును అంగీకరించి మద్యపాన తయారీ వ్యాపారాన్ని వదిలివేశాడు. ఇప్పుడు అతని గృహంలో, ఆరాధనకై 30మంది కూడుకుంటున్నారు. దేవునికి మహిమ కలుగును గాక!

## 31 మార్చి
గురువారం

**పుట్టిన రోజు**

శ్రీమతి అభ్రిత గోల్డా అసిర్, జాన్ ఎజుంగ్, శ్రీమతి తోటి గుర్రంవారి రమేష్, బసంత గురు

# ఆంధ్ర ప్రదేశ్
## రొడ్డం

### దేవదత్త లిమా & సోనియా రాణి

తురకపట్నం గ్రామంలో క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. 3 గ్రామాలకు క్రొత్తగా సువార్త. ఆరాధనకు క్రమంగా హాజరైన తర్వాత నరసింహ కుటుంబంలో శాంతి నెలకొన్నది. నాగార్జున, చంద్రప్ప కుటుంబాలు ఆరాధనకు హాజరవుతున్నాయి. పొంగు వ్యాధి నుండి మహిమకు, ఛాతీ నొప్పి నుండి స్వామన్ కు, యాక్సిడెంట్లో తగిలిన గాయాల నుండి అల్బేలమ్మ భర్తకు దైవ స్వస్థతలు.

మద్యపాన బానిసత్వం నుండి రామాంజి, శ్రీనివాస్‌ల విడుదల కొరకు. తమ విశ్వాసాన్ని బహిరంగపరచబోతున్న- నరేష్, శ్రీనివాస్, నరసమ్మ, ఈశ్వరప్ప, రామాంజీల ఆత్మీయ ఎదుగుదల కొరకు. కిడ్నీ సమస్య నుండి నాగభూషణం స్వస్థత కొరకు. ఇటీవలే భార్యను కోల్పోయిన శ్రీనివాస్ ఆదరణ కొరకు.

# తమిళనాడు జోన్

### ఆల్విన్ విజయ & రాణి

క్రీస్తును అంగీకరించిన 18 మంది. ఇండోర్ చర్చి సంఘ పెద్ద యాకోబు, ఔట్రీచ్ పరిచర్యలో చురుకుగా పాల్గొంటున్నాడు. యాక్సిడెంట్ నుండి ఇలవరసి జెబాస్టిన్‌కు దైవ కాపుదల. కొవిడ్ నుండి జాన్ మాధప్పన్‌కు స్వస్థత.

కారపట్టు వైయప్పన్ అనే కల్లైరాసి గ్రామస్థుడు లక్ష్మణ్, శివ, మునిరాజు, మునియమ్మలు మన ఆరాధనకు క్రమంగా హాజరవుతున్నారు, వారి రక్షణార్థం. కాలిపత్తిలో చిరు ప్రార్థనా బృందంగా ఏర్పడిన వారందరి ఆత్మీయ ఎదుగుదల కొరకు. ఇరుగుపొరుగు వారిచే ఆక్రమణకు గురైన గురు పారపల్లి గ్రామ, రాణీ స్థలం కొరకు. సత్య, వరతాజ్, మేకల, వేలూలను దేవుడు పిల్లలతో ఆశీర్వదించుటకు.

## మిషనరీ ఆల్బం 373

సహో. బాలాజీ గారు,క్రైస్తవ దంపతులైన శ్రీ గుణాలన్ - శ్రీమతి కౌసల్య గార్లకు 1975 ఆగస్టు 31న జన్మించారు. పసుమలై ఉన్నత పాఠ శాలలో చదువుతూ ఉన్నప్పుడు, బాలాజీ గారికి తన స్నేహితులతో కలిసి ఒక ప్రార్థనా కూడికకు హాజరయ్యే అవకాశం కలిగింది. ఆ కూడికలోనే ఆయన యేసుక్రీస్తును తన వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. ఆత్మీయ సహోదరులతో ఆయన చేసిన సహవాసం - క్రీస్తు జ్ఞానం, సామాజిక విజ్ఞానం, ఆశావహ దృక్పథాలలో ఎదగడానికి సహాయం చేసింది. 1993లో చెన్నైలో ఉద్యోగం లభించిన తర్వాత, ఒకసారి 'మిషన్ -దర్శనం' అనే సదస్సుకు హాజరు కావడం జరిగింది. అక్కడే ఆయన తనను తాను సంపూర్ణ పరిచర్యకు అప్పగించుకున్నారు. 2001లో ఎఫ్ఎంపిబి నందు వాలంటీరుగా చేరిన ఆయన, చంగల్పట్టు, కాంచీపురం జిల్లాలలో పరిచర్యను చేశారు. 2002లో ఉత్తరప్రదేశ్ - ఎన్.ఐ.ఎం నందు ఒక సంవత్సర మిషనరీ శిక్షణానంతరం ఎఫ్ఎంపిబిలో సంపూర్ణ కాలం మిషనరీగా కొనసాగారు. 2003లో జార్ఖండ్‌లోని లాల్‌మతియా మిషన్ ఫీల్డ్ పరిచర్యకై నియమించబడ్డారు.

సహోదరి ఝాన్సీ క్రైస్తవ దంపతులైన శ్రీ జార్జ్ రాయల్ - శ్రీమతి రూత్ వసంత గార్లకు 1976 మే 19న జన్మించారు. ఆమె దంపతులు ఆమెను ఆత్మీయ జీవితంలో చక్కగా పెంచి పెద్ద చేశారు. విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత దేవుడు తనను మిషనరీ పరిచర్య పిలుస్తున్నారని ఆమెకు అనిపిస్తూ ఉండేది. అదే సమయంలో ఆమెకు ప్రభుత్వ ఉద్యోగం- ఎఫ్ఎంపిబి ఇంటర్వ్యూ కై ఆహ్వానం ఒకేసారి అందాయి. పరిచర్యకై మొగ్గుచూపేలా దేవుడు ఆమెను నడిపించగా, ఆమె ఎఫ్ఎంపిబి నందు చేరారు. ఝాన్సీ గారు 2001- 2003 మధ్యకాలంలో, సిల్వాస్సలోని అహ్వా మిషన్ ఫీల్డ్ నందలి కుక్నా ప్రజా సమూహం మధ్య పరిచర్య చేశారు.

బాలాజీ - ఝాన్సీ గార్ల వివాహం 2004 ఆగస్టు 18న జరిగింది. వివాహానంతరం వారు లాల్‌మతియా మిషన్ ఫీల్డ్‌లోని సంతాల్ ప్రజల మధ్య పరిచర్యకై పంపబడ్డారు. ఆ తర్వాత వారు 2007లో సుందర్ పహారీ ఫీల్డ్‌లో పరిచర్య చేశారు. 2019లో కధువా మిషన్ ఫీల్డ్ నందు పరిచర్య చేసిన వీరు, ప్రస్తుతం జార్ఖండ్‌లోని ధంధామియా మిషన్ ఫీల్డ్‌లో పరిచర్య చేస్తున్నారు.



**సహో. బాలాజీ & ఝాన్సీ కుటుంబం**

దేవుడు ఈ దంపతులను 09.08.2005 న క్రిస్టి ఇవాంజలిన్ అనే కుమార్తెతో ఆశీర్వదించగా, ఆమె ఇప్పుడు 11వ తరగతి చదువుతున్నది. ఆ తర్వాత 22.10.2011 న జాబేజ్ జెబకుమార్‌తో ఆశీర్వదించగా, అతను ఇప్పుడు 5 వ తరగతి చదువుతున్నాడు.

ఈ మిషనరీ కుటుంబాన్ని మన ప్రార్థనలలో ఎత్తి పట్టుకుందాం.

# స్త్రీలు పరిచర్యకు కళ్ళు

(మహిళా దినోత్సవ శుభాకాంక్షలు)



ప్రతి సంవత్సరం మార్చి 8న మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటాము. మన మొట్టమొదటి ప్రధానమంత్రియైన జవహర్ లాల్ నెహ్రూ గారు, స్త్రీ సాధికారికతను గుర్తించి- "స్త్రీలు, దేశానికి కళ్ళ వంటి వారు" అని అన్నారు. ప్రపంచ జనాభాలో 50% జనాభా స్త్రీలదే!

చరిత్రను ఒకసారి గమనించినప్పుడు, స్త్రీలు పరిచర్యకు తమ తోడ్పాటును ఎంతగానో అందించారు.

## ఎఫ్ఎంపిబిలో స్త్రీల విభాగం

"ఇశ్రాయేలీయుల గ్రామములు నిర్జనములాయెను, దెబోరా అను నేను రాక మునుపు ఇశ్రాయేలులో నేను తల్లిగా నుండక మునుపు అవి నిర్జనములా-యెను", న్యాయా 5:7.

ఈ వచనం ప్రకారం, ఎఫ్ఎంపిబిలోని మహిళా సభ్యులందరూ దేశ ప్రజలకు రక్షణ అందించే తల్లులుగా మారాలి. మహిళా విభాగం ఆ ఉద్దేశాలు నెరవేరేలా పని చేస్తూ ఉన్నది.

- ప్రతి జిల్లాలో మొబిలైజేషన్ కూడికలను నిర్వహిస్తోంది.
- మహిళా నాయకులకు ప్రత్యేక శిక్షణను అందిస్తోంది.
- మహిళలు, మన మిషన్ ఫీల్డ్‌లను సందర్శించి, మిషనరీల తో కలిసి ప్రార్థించుటకు ప్రోత్సహిస్తోంది.
- ప్రతి నెలా "దెబోరాలే ఎళంబు (దెబోరా పైకి లెగువు)" అనే మాసపత్రిక ద్వారా మహిళా నాయకులకు ఆత్మీయ పోషణను అందిస్తోంది!
- కానుకల పెట్టెతో ధనాన్ని సేకరించి, మిషనరీ కార్యక్రమాలకు పంపడానికి ప్రేరణను ఇస్తోంది.
- మొబిలైజేషన్ సిబ్బంది ద్వారా మహిళా మిషనరీలుగా వెళ్లడానికి అనేకమందికి ప్రోత్సాహాన్ని అందిస్తూ, పరిచర్యాభివృద్ధిలో భుజాన్ని అందిస్తోంది.

క్రైస్తవ స్త్రీలందరూ- తమ హృదయాలను తమ ఇళ్లను మిషన్‌కై తెరచి, దెబోరా వలె పైకి లేచి, మనదేశంలో దైవ రాజ్యాన్ని నిర్మించునట్లు ప్రార్థన చేద్దాం.

– శ్రీమతి క్రిస్టి రాజన్

**Published by:** S. Sutharsan Thomas Jeyaraj on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org **Printed by:** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. Sutharsan Thomas Jeyaraj***